VISALAANDHRA Phone No 75301 ఉదయం Regd. No. H/ 47

విశాలాంధ్ర

705/89

సంపుటి 27 సంచిక 109 | విజయవాడ 21—8—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

ఢిల్లీలో ఆంధ్రకేసరి విగ్రహ స్థాపన

న్యూఢిల్లీ ఆగస్టు 20

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని నెలకొల్పడానికై రాజధానిలో స్థలాన్ని సంపాదించడానికి తన పలుకుబడిని వినియోగించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ బొడ్డు రాజగోపాలరావు, పిడూరి నాగేశ్వరరావు నేడు విజ్ఞప్తి చేశారు విగ్రహాన్ని నెలకొల్పడానికి అవసరమైన నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రజలనుండి వసూలు చేయవచ్చని తెలిపారు ఈ సూచనను ప్రభుత్వానికి పంపుతానని శ్రీరెడ్డి చెప్పారు

బలహీనవర్గాలపై అత్యాచారాల సంఘటనలను తొక్కిపట్టరాదు

కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 20

హరిజనులు, తదితర బలహీన వర్గాలపై అత్యాచార వార్తలను తొక్కిపెట్టేందుకు యత్నించరాదని జనతా పార్టీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న హెచ్చరించారు.

ఇక్కడ సమావేశమవుతున్న జనతా కార్యవర్గ సభ్యులకు పంపిన ఒక పత్రంలో ఆయన ఈ విషయం తెలిపారు.

కొన్ని వార్తలలో అతిశయోక్తి ఉండవచ్చు. కానీ షెడ్యూలు కులాల వారిని ముఖ్యంగా హరిజనులను బలహీన వర్గాలను పీడించి అణగద్రొక్కేందుకు కొన్ని వర్గాలకు ప్రోత్సాహం వచ్చిన పరిస్థితి ఉందని ఈ ఘటనలు వెల్లడి చేస్తున్నాయని తెలిపారు;

ఇలాంటి ఘటనల్లో కేవలం కొన్నింటిని వెల్లడి చేయగల శక్తి మాత్రమే మన పత్రికలకు ఉందన్న విషయం గుర్తించాలి. కనుక పత్రికలలో ప్రచురించిన ఘటనలు ఈ సమస్య తీవ్రతను కొంతగానే తెలియజేయవచ్చు. కనుక ఈ ఘటనలను కొట్టివేయడంలో అర్థంలేదు" అని పేర్కొన్నారు. శ్రీరామ్ పంపిన పత్రాన్ని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ హెగ్డే పత్రికల వారికి విడుదలచేశారు.

పేదల్లో సందేహాలు

ఈ సమస్యను గత ప్రభుత్వ పాలనా అవశేషంగా చూసినంత మాత్రాన మన లక్ష్యం నెరవేరబోదని శ్రీరామ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఈ విషయంలో కొంత చేసినప్పటికీ సమస్యను పరిష్కరించేంతగా చేయలేకపోయిందన్నారు. కనుక ఇలాంటి వైఖరి ప్రదర్శించే బాధ్యతలనుండి తప్పించుకున్నట్లుంటుంది లేదా పీడితులపట్ల శ్రద్ధలేదను కుంటారు అని హెచ్చరించారు

కనుక సరైన వ్యూహమేమంటే ప్రస్తుత పరిస్థితిలో ప్రధానాంశాలను గుర్తించి నిర్మాణాత్మక పరిష్కారం కనుగొనాలి ఇలాంటి ఘటనలు బలహీనవర్గాలలో సందేహాలు భయం రేకెత్తించవచ్చు కనుక సమస్యకు రాజకీయ ప్రాధాన్యత వచ్చింది. కనుక పార్టీ ప్రభుత్వ స్థాయిల్లో తక్షణ చర్య అవసరం అన్నారు

వర్గ వైషమ్యం

సమస్యను కేవలం శాంతి భద్రతల వైఖరితో చేపట్టకూడదు ఎందుకంటే అన్ని ఘటనలకూ తక్షణ కారణం స్థానికమైనదే అయినప్పటికీ కులద్వేషం, వర్గవైషమ్యం అన్నింటా కానవస్తోందన్నారు

కనుక కనీస వేతనాల అమలుకు నిర్దిష్టమయిన ఆర్థిక కార్యక్రమం అవసరం. దీన్ని కేవలం పరిపాలనా సంబంధమయిన చర్యగా కాక జనతా కార్యకర్తల సాయంతో వ్యవసాయ కార్మికులను నిర్మాణయుతంగా చేయడంద్వారా సాధించాలి మిగులు భూమిని సరిగా పంపకం చేయాలి. షెడ్యూలు కులాలు, తెగల వారికి ప్రాధాన్యం గల సాంప్రదాయక వృత్తులను పెద్దయెత్తున పునరుద్ధరించాలి అని సూచించారు.

చరణ్‌సింగ్ పథకం

6 25 ఎకరాలున్న రైతులందరికీ అన్ని పన్నుల నుండి మినహాయింపు నివ్వాలని హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ రూపొందించిన 'గ్రామీణాభివృద్ధి పథకం" సూచించింది. ఈ పథకాన్ని జనతా కార్యవర్గ సభ్యులు నిన్న బలపరిచారు.

"6 25 ఎకరాలున్న రైతు కుటుంబం తన భూమిపై వచ్చే ఆదాయంతో పేదరికాన్ని అధిగమించటం అసాధ్యమని చరణ్‌సింగ్ పేర్కొన్నారు.

ఇతర వృత్తులవారు ఏ విధమైన సౌకర్యం పొందుతున్నట్లుగానే రు 10 వేల వార్షిక ఆదాయంగల రైతాంగంపై ప్రత్యక్షపన్నులేమీ ఉండరాదని చరణ్‌సింగ్ తెలిపారు. ఈ ఆదాయ పరిమితి దాటిన వారికి ఆదాయపు పన్ను విధించాలని చెప్పారు.

వ్యవసాయోత్పత్తుల ధరలు - రుణ మార్కెట్‌నుండి కొనుగోలుచేసే అత్యవసర సరుకుల ధరల మధ్య సమతూకం ప్రతీ పదివేల జనాభాకూ వ్యవసాయ పరిశోధన, వ్యవసాయాభివృద్ధి కేంద్రాల ఏర్పాటును ఆయన సూచించారు.

రు. 8 కోట్ల ఉపాధి పథకం

ప్రస్తుత సంవత్సరం వ్యవసాయ రంగంలో ఉత్పాదక ఉపాధి క్రమాన్ని త్వరితం చేసేందుకు రు. 8 కోట్ల పథకాన్ని కేంద్రం తలపెట్టింది.

దేశంలో మొదట 20 జిల్లాల్లో దీన్ని ప్రవేశ పెడతారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ ఛైర్మన్‌గా హువా ఎన్నిక

పెకింగ్, ఆగస్టు 20

చైనా కమ్యూనిస్టుపార్టీ 11 వ మహాసభ నిన్న ఇక్కడ ముగిసిందని యుగోస్లావియా వార్తాసంస్థ టాంజుగ్ పెకింగ్ నుండి తెలిపింది

హువాకో ఫెంగ్‌ను పార్టీ ఛైర్మన్‌గా మహాసభ ఎన్నుకుంది

ఉపాధ్యక్షులు యెహ్ చిన్ ఇంగ్ మహాసభకు ప్రతిపాదించిన పార్టీ కార్యక్రమాల నివేదికను ఈ వారంలో బహిరంగ పరుస్తారని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి.

మావో చౌ-ఎన్ లై ల మరణానంతరం ప్రథమ మహాసభ ఇది మహాసభ గూర్చి అధికార ప్రకటన ఏదీ వెలువడలేదు.

1973 లో జరిగిన పదవ మహాసభ ఎన్నుకున్న పొలిట్ బ్యూరో సభ్యుల సంఖ్య 21 కాగా, 11 వ మహాసభ నాటికి ఆ సంఖ్య 13 కి తగ్గింది ఈ మధ్య కాలంలో మావో ధోర్య నాయకత్వానికి నలుగురి ముఠా తొలగింపు మరికొందరి ఏరివేత జరిగింది

కాబట్టి 11 వ మహాసభ ప్రధానకర్తవ్యాలలో ఒకటి నూతన పొలిట్ బ్యూరో ఎన్నిక అని టాంజుగ్ తెలిపింది.

మహాసభ అనంతరం హువాకో ఫెంగ్, మార్షల్ యెహ్ చిన్ ఇంగ్, ఉపప్రధాని హోషియో పింగ్‌లతో ఇక్కడ నాయకత్రయం ఏర్పడుతుందని పరిశీలకుల భావన.

కమ్యూనిస్టు పార్టీపై రాజకీయ దురుద్దేశంతో నిందారోపణలు

శ్రీ ఫెర్నాండెజ్ ప్రకటనపై శ్రీ భూపేష్‌గుప్తా శ్రీమతి పార్వతికృష్ణన్‌ల ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

గత ప్రభుత్వం ప్రాథమిక హక్కులను హరించినపుడు భారతకమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వంతో కుమ్మక్కు అయిందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ చేసిన ప్రకటన పూర్తిగా తప్పుడుదని, రాజకీయదురుద్దేశంతో కూడుకున్నదని పార్లమెంట్‌లో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా, లోక్‌సభలో కమ్యూనిస్టుపక్షం ఉప శ్రీమతి పార్వతీకృష్ణన్ నేడిక్కడ ఒక ప్రకటనలో ఖండించారు.

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రకటన ఆయన అజ్ఞానాన్ని సూచిస్తున్నదని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

బోనస్ ఆర్డినెన్సును, ఆ తరువాత పార్లమెంటులో ప్రతిపాదించబడినబిల్లును ఉభయ సభలలో కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ప్రతిఘటించింది. పార్లమెంట్ రికార్డులను పరిశీలిస్తే యీ విషయం స్పష్టమవుతుంది. పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ ఉభయసభలలో కమ్యూనిస్టుపక్ష నాయకులతోకూడిన ప్రతినిధి వర్గం అప్పటి ప్రధానమంత్రిని కలుసుకొని బోనస్ ఆర్డినెన్సుపట్ల పార్టీ నిరసనను తెలియజేసి ఆ ఆర్డినెన్సును ఉపసంహరించవలసిందిగా డిమాండ్ చేసింది. ఇటువంటివార్తలు పత్రికలలో ప్రచురించరాదనే నిషేధం అమలులో వున్నా దానిని ధిక్కరించి పార్టీ పత్రికలు ఈ వార్తను ప్రచురించాయని వారు తెలిపారు.

ఎ ఐ టి యు సి లో పనిచేస్తున్న మా పార్టీ కార్యకర్తలు చొరవ తీసుకొని దేశ వ్యాపితంగా ఆందోళనను నిర్వహించారు. తమిళనాడులో రాష్ట్రవ్యాపిత సమ్మె కార్యక్రమాన్ని. దేశ వ్యాపితంగా నిరాహార దీక్షల ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్నందుకు ఇతరులతో పాటుగా వేలాదిమందిమాపార్టీ కార్యకర్తలు అరెస్టు చేయబడ్డారని వారు తెలియచేశారు

కేంద్ర మంత్రిగా శ్రీ ఫెర్నాండెజ్ ఇటువంటి నిందాపూర్వక ప్రకటనలు చేయటం పూర్తిగా అనుచితం మాత్రమే కాగలదు అధికార స్థాయిని దుర్వినియోగ పరచటం. పత్రికలలో తప్పుడు ప్రకటనలు ప్రచారంలో పెట్టడం, ఒక ప్రతిపక్ష పార్టీపై నిందలు మోపడం ప్రజాతంత్ర న్యాయాల పునరుద్ధరణకు మార్గం కాదని ఆయన గుర్తించాలి అని వారా ప్రకటనలో స్పష్టీకరించారు.

వచ్చే వారంలో కులదీప్ నాయర్ నివేదిక ప్రచురణ

న్యూఢిల్లీ ఆగస్టు 20

సమాచార వార్తాసంస్థ భవితవ్యంపై కులదీప్ నాయర్ కమిటీ నివేదికను ప్రచురించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది బహుశా వచ్చే వారంలో జరగవచ్చు.

ప్రజా ప్రచార సాధనాలతో సంబంధం గల వ్యక్తులు ఈ సిఫారసులను పరిశీలించాలని ప్రభుత్వం భావిస్తోందని సమాచార మంత్రి శ్రీ అద్వానీ సమాచారికతో చెప్పారు

పార్లమెంటులో స్పష్టంచేసినట్లుగా కాలహరణం లేకుండా ఈ సిఫారసులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు. ఆగస్టు 20

బోర్డింగు గ్రాంటును రూ 50 నుండి 80 కి పెంచాలనీ హరిజనులు, గిరిజనులు ఇతర వెనుకబడినవర్గాల వారిపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా యీరోజు 'సాంఘిక' సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ఆకర్షణీయమైన ప్రదర్శన జరిపారు ఆంధ్రప్రదేశ్ సాంఘిక, సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థుల యూనియన్ ఆధ్వర్యాన యీ ప్రదర్శన నిర్వహించబడింది. ఈ ప్రదర్శనలో తగినంత సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు

ప్రదర్శకులు ప్లేకార్డులు చేతబూని, నినాదాలిస్తూ మలక్ పేట క్రాస్ రోడ్స్ నుండి ప్రారంభమయ్యారు హరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ మహేంద్రనాథ్‌కు విధానసౌధం వద్ద ఒక ప్రతినిధి వర్గం మెమొరాండాన్ని సమర్పించింది అన్ని హాస్టళ్ళ విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

శ్రీయుతులు రాంనర్సింహారావు, ఎల్. కృష్ణారెడ్డి దయానంద్, విద్యాసాగర్, మహ్మద్ షనీఉద్దీన్, ఛార్లెస్, రాజరత్నం దినకర్, సి. రాజరత్నం, జాషువా, సురేందర్ యాకూబ్, శ్రీమతి [illegible] లక్ష్మిలు ప్రదర్శనకు నాయకత్వం వహించారు

సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ విద్యార్థి సమస్యలను సానుభూతితో పరిశీలిస్తానని మంత్రి ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

మలక్ పేట నుండి ప్రారంభమయిన ప్రదర్శన సచివాలయం వద్దకు చేరుకున్న అనంతరం జరిగిన సభలో శ్రీ యుతులు దయానంద్, రాంనర్సింహారావు. విద్యాసాగర్, ఎల్. కృష్ణారెడ్డి ప్రసంగించారు.

మెమోరాండంలో పేర్కొనబడిన డిమాండ్లు ఈ క్రింది విధంగా వున్నాయి:

1. హైస్కూలు విద్యార్థులకు బోర్డింగు గ్రాంటును 50 రూపాయల నుండి 80 కి పెంచాలి.
2. హరిజనులు, గిరిజనులు, యితర వెనుకబడిన వర్గాల వారిపై అత్యాచారాలను ఆపుచేయాలి.
3. మరిన్ని హాస్టళ్ళను ప్రారంభించాలి.
4. ఎటువంటి నిర్బంధం లేకుండా విద్యార్థులను హాస్టళ్ళలో చేర్చు[illegible]
5. జిల్లా సాంఘిక సంక్షేమ [ఆఫీసర్]లు బదిలీ చేయాలి.
6. భవన సౌకర్యాలను మెరుగుపర్చాలి
7. బాత్‌రూంలు, మరుగుదొడ్ల సంఖ్యను పెంచాలి
8. సరూర్ నగర్ ప్రభుత్వ హాస్టల్‌ను [illegible] ఏర్పర్చుకోవాలి
9. హాస్టలు విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్ లివ్వాలి
10. వైద్యసౌకర్యాలను కల్పించాలి.
11. తగినంత సంఖ్యలో పాఠ్య పుస్తకాలను సరఫరా చేయాలి
12. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు వినోద యాత్రలను ఏర్పాటు చేయాలి

ఇండోనేషియాలో అతి పెద్ద భూకంపం

జకార్తా, ఆగస్టు 20

ఇంతకు మున్నెన్నడూ రికార్డు కానంతటి తీవ్రమైన భూకంపం నిన్న ఇండోనేషియాలోని అనేక ప్రాంతాల్లో సంభవించింది అయితే ప్రాణనష్టం ఏమీ వున్నట్లు వార్తలు లేవు.

బాలీ దీవిలోని డెన్‌పాసర్ పట్టణానికి ఆగ్నేయంగా 500 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో ఈ భూకంపం కేంద్ర స్థానం వున్నట్లు ప్రపంచ వ్యాపితంగా అనేక భూకంపన నమోదు కేంద్రాలు గుర్తించాయి.

భూకంపంవల్ల డెన్‌పాసర్‌లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది అయితే ప్రాణ నష్టాలేమీ వున్నట్లు నేటి ఉదయంవరకు సమాచారం అందలేదు

రెండునుండి మూడు నిమిషాల కాలం భూమి కంపించిందని బాలిదీవిలోని ఒక వ్యక్తి తెలిపారు.

హరిజన, గిరిజన హక్కుల పరిరక్షణ మహాసభకు 4 వేలమంది సమీకరణ

నల్గొండజిల్లా కమ్యూనిస్టుసమితి నిర్ణయం

నల్గొండ ఆగస్టు 20

హరిజన గిరిజన, తదితర బలహీన వర్గాలపై భూస్వాములు జరుపుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా వారి హక్కుల పరిరక్షణకై సెప్టెంబరు 4 వ తేదీన హైదరాబాదులో జరుగనున్న రాష్ట్ర స్థాయి మహాసభకు, ప్రదర్శనకు జిల్లానుండి 4 వేలమంది హరిజన గిరిజనులను వ్యవసాయ కార్మికులను, యితరులను సమీకరించాలని నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

ఈ నెల 13, 14 తేదీలలో జరిగిన సమితి సమావేశం పై మేరకు నిర్ణయించింది.

హరిజనులు, గిరిజనులు యితర బలహీన వర్గాల ప్రజలపైన, వ్యవసాయ కార్మికుల పైన భూస్వాములు జరుపుతున్న అత్యాచారాలను ఖండిస్తూ ఈ దాడుల ప్రతిఘటనకై జరుగుతున్న ఉద్యమంలో తాలూకా కమిటీలు ప్రజాసంఘాలు కదిలి ప్రజలను సమీకరించాలని సమావేశం తీర్మానించింది.

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు ననుసరించి హరిజనుల, ఇతర పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని తాలూకా సమితి కేంద్రాల్లో సెప్టెంబరు 7 నుండి 16 వరకు వారం రోజులపాటు ప్రదర్శనలు జరపాలని జిల్లాలోని పార్టీశాఖలన్నింటికి పిలుపు నిచ్చింది.

కడపజిల్లా నుండి ప్రత్యేక బస్

హైదరాబాద్ మహాసభకు కడపజిల్లానుండి 50 మందితో ప్రత్యేక బస్‌ను పంపాలని కడపజిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

కేంద్రమంత్రి గౌరవానికి తగని ఫెర్నాండెజ్ వ్యాఖ్యలు

ఒరిస్సా మాజీ గవర్నర్ విమర్శ

హైదరాబాదు ఆగస్టు 20

రాష్ట్ర ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుపైన కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేసిన వ్యాఖ్యలు ఒక కేంద్ర మంత్రి స్థాయిలో వున్న వ్యక్తి గౌరవానికి తగ్గట్టుగా లేవని ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ నేడొక ప్రకటనలో విమర్శించారు శ్రీ ఫెర్నాండెజ్ పత్రికాగోష్టిలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల మనోభావాలనే గాయపరిచేట్టు వున్నాయన్నారు

దేశ నాయకులు శ్రీ జయప్రకాష్‌నారాయణ్ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ వంటి వారు గౌరవప్రదమైన రీతిలో దేశ ప్రజల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ప్రవర్తిస్తుండగా, శ్రీ ఫెర్నాండెజ్ ప్రవర్తన అందుకు భిన్నంగా వుందని ఆయన విమర్శించారు. (వి. వి.)

కర్నాటక విద్యామంత్రి రాజీనామా

బెంగుళూరు, ఆగస్టు 20

కర్నాటక విద్యామంత్రి శ్రీ యం మల్లికార్జునస్వామి నేడు రాజీనామాచేశారు.

తనకు నేటి ఉదయం రాజీనామా పత్రం అందిందని గవర్నరు ఆమోదం కొరకు పంపానని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ మంత్రివర్గసమావేశానంతరం పత్రికల వారితో చెప్పారు.

శ్రీ మొరార్జీపై ఎన్నికల పిటిషన్ దాఖలుకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 20

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ మార్చి లోక్‌సభ ఎన్నికలో సూరత్ నుంచి ఎన్నిక కావడాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయడంలో జరిగిన ఒకరోజు జాప్యాన్ని మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శ్రీ జశ్వంత్ చౌహాన్ పెట్టుకున్న దరఖాస్తును సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ పి. ఎన్. భగవతి నేడు త్రోసిపుచ్చారు

వివాదాస్పద ఎన్నికల (ప్రధాని స్పీకర్) చట్టం 1977 ననుసరించి ప్రధాని స్పీకర్‌లకు సంబంధించిన ఎన్నికల పిటిషన్‌లను విచారించడానికి శ్రీ భగవతి నియుక్తులైనారు

కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీ చౌహాన్ మార్చి లోక్‌సభ ఎన్నికలలో శ్రీ మొరార్జీ దేశాయ్ చేతిలో 21 వేల పైచిలుకు ఓట్లతో ఓడిపోయారు.

చట్ట ప్రకారం ఒక వ్యక్తి ప్రధాని అయిన 45 రోజులలోగా ఇటువంటి పిటిషన్‌ను దాఖలు చేయాలి. శ్రీ జశ్వంత్ మెహతా ఒకరోజు ఆలస్యంగా దాఖలుచేసి అందుకు మినహాయింపు కోరారు తనకు అటువంటి అధికారంలేదని న్యాయమూర్తి తన 33 పేజీల తీర్పులో పేర్కొన్నారు.

హరిజన, గిరిజన, బలహీనవర్గాలపై
అమానుష అత్యాచారాల ఖండనకు

రాష్ట్ర మహాసభ

హైదరాబాద్, ఫతేమైదాన్, (ఇండోర్ స్టేడియంలో)
4 9-77 ఆదివారం ఉ॥ 10 గంటలకు

అధ్యక్షులు : శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ
(కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి)
ప్రారంభకులు: శ్రీ భూపేష్ గుప్తా (ఎం.పి.)
(భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కార్యదర్శి)
ఉపన్యాసకులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి
(భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కార్యదర్శి)
శ్రీ బి. యల్లమందా రెడ్డి
(అధ్యక్షులు అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి)
శ్రీ కాడియన్ (ఎం. పి.)
(ప్రధాన కార్యదర్శి అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం.

సాయంత్రం 4 గంటలకు ఇండోర్ స్టేడియం నుండి
ప్రదర్శన జరుగుతుంది.

ఇట్లు
భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రప్రదేశ్ సమితి
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం
ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం
ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్
ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య
ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సమాఖ్య
ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య

1956 పారిశ్రామిక విధానం స్థానే వచ్చే పార్లమెంటుసమావేశానికిజనతావిధానం

—కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20

వచ్చే పార్లమెంటు సమావేశంలో మరింత స్పష్టమైన, నిర్దిష్టమైన పారిశ్రామిక విధానం సమర్పించబడుతుంది

పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ "యువవాణి" కిచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడి విషయం తెలిపారు.

పారిశ్రామిక విధాన తీర్మానానికి నూతన మార్గదర్శక సూత్రాలు రూపొందిస్తున్నామన్నారు. చివరికి నూతన పారిశ్రామిక విధాన తీర్మానం కాగలదని చెప్పారు.

1956 నాటి ఆ తీర్మానం పరమ పవిత్రమైనదేం కాదని, మిశ్రమ ఆర్థిక విధానాన్ని అంగీకరిస్తే యిక ఆ తీర్మానం అవసరంలేదనీ తెలిపారు. చేయవలసినదల్లా ఏమంటే ఒక రంగంనుండి మరో రంగానికి ప్రాధాన్యతను మార్చడం, ప్రత్యేక అభివృద్ధికి కొన్ని పరిశ్రమలను అప్పజెప్పడం. పార్లమెంటు వాయిదా పడిన తర్వాత గత కొద్ది రోజులుగా మంత్రిత్వశాఖ అధికార్లతో అదేపని చేస్తున్నాను" అన్నారు

బహుళజాతి కంపెనీలపట్ల జనతావిధానం వచ్చేకొద్ది వారాల్లో రూపొందుతుంది. ప్రస్తుత విధానంలో అసంబద్ధమేదైనా ఉంటే అవి తొలగించబడతాయి.

దేశంలో బడా వాణిజ్య సంస్థలేవున్నాయి తప్ప "గుత్తసంస్థలు" అని చెప్పదగినవి కేమీ లేవు. గుత్త ఉత్పత్తి ఏదీ లేదు. అయితే మార్కెటింగ్‌లో గుత్త ఉండొచ్చు. పెద్ద వాణిజ్యసంస్థలను క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మధ్య, చిన్నతరహాపరిశ్రమలకు సాధ్యమయ్యే రంగాలలో పెద్ద వాణిజ్యసంస్థలకు లైసెన్సు లివ్వబోము.

విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు ఇటీవల టాటాలకుఅనుమతినిచ్చాము ఇదిటాటాలకులాభసాటిగానేఉంటుంది. కానీ నేడు బొంబాయిలో విద్యుత్ కొరతవల్ల 30 శాతం ఉత్పత్తి దెబ్బతింటోంది. మరొక రెవరికైనా విద్యుత్ కేంద్రం కావాలంటే వాటికీ అనుమతినిస్తాము అన్నారు.

భుట్టోకు ఇరువురు మాజీ మంత్రుల మద్దతు విరమణ

ఇస్లామాబాద్, ఆగస్టు 20

రానున్న ఎన్నికల్లో భుట్టోను బలపరచబోమని ఆయన గత ప్రభుత్వంలోని మరో ఇద్దరు మంత్రులు ప్రకటించారు.

వారు - నీరు, విద్యుచ్ఛక్తి మంత్రి అక్బర్ ఖాన్, గృహనిర్మాణాల మంత్రి మహమ్మద్ జహంగీర్‌ఖాన్ అని పాకిస్తాన్ ప్రెస్ పత్రిక తెలిపింది.

సుప్రసిద్ధ నటీమణి మాలినీదేవి మృతి

కలకత్తా, ఆగస్టు 20

గత 50 సంవత్సరాలుగా బెంగాలీ నాటక, సినిమా రంగాలలో పనిచేస్తున్న సుప్రసిద్ధ కళాకారిణి శ్రీమతి మాలినీదేవి స్థానిక ఆసుపత్రిలో నిన్న సాయంత్రం మరణించారు. ఆమె వయస్సు 63 సంవత్సరాలు, శ్రీ బి సి బిహార్ ఆమె భర్త, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

రాష్ట్ర హౌసింగ్ బోర్డుకు గ్రామీణ గృహ నిర్మాణ పథకాల అప్పగింత

గృహ నిర్మాణ శాఖ మంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ ఆగస్టు 20

గ్రామీణ గృహ నిర్మాణ పథకాలను కూడా రాష్ట్ర హౌసింగ్ బోర్డుకు యిటీవల అప్పజెప్పినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

నిజామాబాదు, ఆదిలాబాదు నల్గొండ, సత్తుపల్లి, ఖమ్మం, తిరుపతి, నెల్లూరు, మద్దిపాలెం, ఫతేనగర్‌లలో గృహ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు కాకినాడ, కర్నూలు, మహబూబ్ నగర్, మెదక్‌లలో కూడా గృహ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని చెప్పారు. 1978 మార్చి ఆఖరుకు గృహ నిర్మాణ పథకాలపై రు. 165 81 లక్షలు ఖర్చు పెట్టాలని హౌసింగ్‌బోర్డు ప్రతిపాదించింది కరీంనగర్‌లో రు. 16 లక్షలు, నెల్లూరులో రు. 20 లక్షల వ్యయంతో రెండు గృహ నిర్మాణ పథకాలు ప్రారంభించబడ్డాయనీ, వచ్చే మార్చికి యివి పూర్తి అవుతాయనీ చెప్పారు.

హైదరాబాదులో మొజంజాహీ రోడ్డులో 252 షాపుల నిర్మాణానికి హడ్కో ఒక పథకాన్ని మంజూరు చేసింది. ఈ పథకంలో 52 షాపుల నిర్మాణం ప్రారంభించబడింది.

సంగారెడ్డిలో తక్కువ ఆదాయాల గ్రూప్ వారి గృహ నిర్మాణ పథకాన్ని రు 5 90 లక్షల రుణం మంజూరుకై హడ్కోకు పంపటం జరిగిందని శ్రీ ధర్మారెడ్డి చెప్పారు. ఈ పథకం కింద నిర్మించే 53 యిళ్ళకు రు. 8 49 లక్షలు వ్యయం అవుతుంది. వరంగల్‌లో మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్ వారికి 60 యిళ్లు నిర్మించేందుకు రు 11 లక్షల రుణం యివ్వవలసిందిగా హడ్కోను కోరినట్లు చెప్పారు.

మౌలాలీలో రు. 81.70 లక్షల వ్యయంతో కూడిన సమగ్ర గృహ నిర్మాణ పథకం 20 నెలలనుండి హడ్కో వద్ద పెండింగులో వుండిపోయింది ఫతేపూర్‌లో రు. 89 99 లక్షలవ్యయంతో 884 గృహాల నిర్మాణానికి సంబంధించిన యిదే విధమైన పథకం హడ్కోవద్ద గత రెండు సంవత్సరాలుగా పెండింగులో వుంది

వరంగల్‌లో రు 4 83 లక్షల వ్యయంతో కూడిన 90 మిడిల్ ఇన్‌కం గ్రూప్ ఇళ్ళ నిర్మాణ పథకం, మద్దిపాలెంలో రు 93 60 లక్షల వ్యయంతో 751 యిళ్ళ నిర్మాణ పథకం హడ్కోకు పంపించటం జరిగింది

ADMISSIONS OPEN

Employed / Unemployed men and women. Here's the right opportunity to qualify yourselves and find excellent jobs.

We offer correspondence courses for degrees and diplomas in Engineering and Management, which are recognised by the Government of India and Indian Union States. Applications are invited.

ENGINEERING COURSES

A M I E (I), A M I E T E (I), A M Ae S I (I), A M I I CHEM E. (I) A M.I. MECH E.(I), I I METALS E (I), SURVEYOR (I), C E (U K). In Civil, Electrical, Mechanical, Chemical Metallurgical, Mining, Electronics & Tele-Communications, Marine Production, Naval Architect and Electronics & Radio Engineering (All the above courses are recognised by Govt. of India and Indian Union States as equivalent to B E/B. Tech. degree) A M I A E (Automobile), L T E /L C E /L.M E /L E E. or L.C.R E. A M.I M I. (motor industry) City and Guilds (Lond), Electrical, Radio & T. V., Agriculture, Refrigeration & Air-conditioning, Draughtsmanship (Civil & Mech). Govt. of India Radio Officers course and many other engg courses.

ADMISSION QUALIFICATIONS S.S C /H S C /P U C /Intermediate/B.Sc or Diploma with any subjects.

MANAGEMENT COURSES

1. I C.W.A. (I), Cost and Works Accountant 2 I C W A. (Lond) Cost and Works Accountant 3. Graduateship A.M I B M. Part A & B in Business Management 4 Govt. of India : Company Secretaries Examinations. 5. Diploma A I B M Business Management. 6 C A. Chartered Accountancy 7 Chartered Secretaries (Lond)

ADMISSION QUALIFICATIONS S S.C /H.S.C /P.U C./Intermediate/ Graduation or Diploma with any subjects.

Choose an institute with proven experience.

Your success depends on your Institute's ability. At our Institute, experienced professionals now offer a wide range of facilities to Indian & Foreign students. Our facilities include. Free books, experienced staff, individual attention, placement department to put you in the right job, quick success in exams, practical training and more. Choose an institute which is personally interested in your success, in your exams Our thorough training will also ensure your future prospects in your job.

For detailed prospectus and admission form, send Rs. Seven (for Engineering courses) and Rs Six (for Management courses) by Money Order only, to the Principal.

Institute of Correspondence Studies
141/2, West. C.I.T. Nagar, 3rd Street,
MADRAS-600 035, Phone : 443612

మన రాజకీయాలు

"అయోమయం" నుండి బయటపడని జనతాపార్టీ

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ జనతా పార్టీ ప్రభుత్వాలు ఏర్పడినవనంతరం ప్రస్తుతం రాజధానిలో జరుగుతున్న పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికు ప్రాధాన్యం వుంది. కార్యవర్గ సభ్యులు మాత్రమేకాక సభ్యులు కాని రాష్ట్ర యూనిట్ల బాధ్యులు, కేంద్ర మంత్రి మండలి సభ్యులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నారు. ఈ సమావేశంలో వివిధ రంగాలలో పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలను కూలంకషంగా చర్చించి పరిస్థితులు మెరుగునకేందుకు తీసుకోవలసిన విధాన పరమైన కార్యాచరణ, అందుకు సంబంధించిన దీనిని విషయంలో వ్యక్తమవుతున్న అస్పష్టత తొలగిపోయే నిర్దిష్ట చర్యలు అనుసరించేందుకు తగు నిర్ణయాలు రావడం జరుగుతుందని ఆశించడం సహజమే. దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైనా, స్వాతంత్ర్యానంతరం జాతీయోద్యమం పొందిన వివిధ మౌలిక విధానాలకు సంబంధించి జనతాపార్టీలో వివిధ స్థాయిల్లో ఏర్పడిన గందరగోళం ఇటీవల కొంతకాలంగా విస్తృత ప్రచారంలో కొచ్చింది. ఇది ఏదో జనతాపార్టీ అంటే గిట్టని రాజకీయ వర్గాల వారో, సంచలనాత్మక వార్తలపట్ల అపేక్షగల వ్యక్తులో కల్పించినది కాదు. వివిన్న రాజకీయ ఆర్థిక సిద్ధాంత పూర్వరంగాలనుండి వచ్చిన పార్టీలు, గ్రూపుల కలయికగా, ఏర్పడిన జనతా పార్టీలో యింకా ఏకీభావమంటూ రూపొందని భిన్న ధోరణుల సమాహార సామూహిక విధానాల అస్పష్టతకు ప్రతివ్యక్తీకరణ మాత్రమేనని పార్టీ నాయకులు, ప్రభుత్వ బాధ్యులు వివిధ సందర్భాల్లో జారీ చేసిన ప్రకటనలు, వెలిబుచ్చిన అభిప్రాయాలు స్పష్టం చేస్తున్నవి. జనతా పార్టీ ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన అంశాలకు సంబంధించి ఎవరికి తోచినట్లు వారి ఇస్తున్న వివరణలు భాష్యాలు గందరగోళం తొలగిపోవడానికిగాక మరింత విస్తరించడానికే దారితీస్తున్నాయి. మిగతా విషయాల సంగతి ఎలా వున్నా ఆర్థికరంగంలో జనతా పార్టీ ప్రభుత్వ విధాన ప్రకటనలు, వ్యక్తిగతంగా మంత్రులు యిస్తున్న ప్రసంగాలు సృష్టిస్తున్న అయోమయం యింతంతకాదు. అధికారంలోవున్న పార్టీలో కొనసాగుతున్న ఈ అవ్యవస్థ ప్రభావం పరిపాలనా రంగంపైనా, ప్రభుత్వ ఆచరణపైనా వుండదను కోవడం అవివేకం.

నిర్ణయాలలో జాప్యం

పారిశ్రామికరంగం, వ్యవసాయం పరిశ్రమల పరస్పర ప్రాధాన్యక్రమం, పోషకమైన విషయాలపై సాగుతున్న వ్యక్తకరమైన జనతా పార్టీ అంతర్గత చర్చ, వాదులు మధ్య వాద ప్రతివాదాలు చివరికి ఎలాముగిసినా ప్రస్తుతం జారీలో వున్న భిన్నధోరణుల అస్తవ్యస్తానికి మాత్రం దాఖలాగానే తీసుకోవచ్చు. ఎన్నికల ప్రణాళికలో నిర్దిష్టంగా, నిష్పష్టంగా చేసిన కొన్ని నిర్దిష్ట వాగ్దానాలు అమలుపరిచే క్రమంలోనే యిది ప్రకటితమైంది అయిల ఆర్థిక పరిస్థితిని ఒడుదుడుకులకు లోనుచేసే ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలవంటి మౌలిక విషయాలపై ఏకీభావంలేనపుడు నిర్బంధ పొదుపు పథకం క్రింద జమ అయిన మొత్తాలను తిరిగి చెల్లించే వాగ్దానంకానీ, లాభనష్టాలతో నిమిత్తంలేని వాయిదా పడిన వేతనాంశంగా బోనస్ అన్న ప్రాతిపదిక సూత్రం మేరకు పరిమితమయిన కాలావధికిగాక ఎప్పటికీ వర్తించే రీతిగా పునరుద్ధరించ గలమన్న హామీని కానీ అమలు జరపడంలో అనివార్యంగా కొన్ని యిబ్బందులు తప్పవు వాటిపై నిర్ణయాలు ప్రకటించడంలో జాప్యమూ తప్పదు. ఈరెంటిపై జనతా పార్టీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చర్యలు తీసుకోకపోవడానికి, సి. డి. యస్. మొత్తాల చెల్లింపుకు సంబంధించి తీసుకొంటున్న నిర్ణయాలు మారుతూ రావడానికి ప్రాథమికమైన ఈఏకీభావం లేకపోవడమేతప్ప మరో కారణం చెప్పడం సాధ్యంకాదు. బోనస్ పునరుద్ధరణ, దాని సర్వవ్యాపకంపై మంత్రి వర్గంలో రెండో అభిప్రాయమంటూ ఒకటి లేకపోతే ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం మేరకు ఈ విషయంలో యిప్పుడు ప్రకటించిన నిర్ణయానికి రావడంలో జాగు జరిగివుండేదేకాదు. ఇప్పుడు పునరుద్ధరించాలన్న నిర్ణయం జరిగితే దానర్థం ఆ నిర్ణయానికి రావడంలో జాప్యం జరగడానికి భిన్నాభిప్రాయాలు కాక ఏకీభావమే కారణం అని చెప్పడంకన్నా విడ్డూరం వుండదు. అయితేమంత్రిమండలిలో ఈవిషయమై ఎట్టి భేదాభిప్రాయం లేదనిఅంటిస్తూ మంత్రులుజార్జీఫెర్నాండెజ్ చేసిన ప్రకటనలు సరిగా ఈ ధోరణిలోనే వున్నాయి. అంతేకాక ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ తన జాతా రేడియోసందేశంలో పేర్కొన్నట్లు "సులభమైనది" కాని ఈ నిర్ణయానికి రావడంలో జరిగిన జాప్యం, అందుకు ఆటంకించిన కారణాలు, పై సహచరులు అమితోత్సాహంతో చేసిన "అందనందల"ను గుణ్యంగాలేవు పైగా బోనస్‌పైజాగా జరిగిన తాత్కాలిక నిర్ణయం స్వభావం, పరిమితులుకూడా ప్రధాని వ్యక్తంచేసిన భావాలనే బలపరుస్తున్నాయి.

ఇది ఏకీభావ చిహ్నమా?

ఇక సి డి యస్ మొత్తాల నగదు చెల్లింపు విషయం తీసుకొంటే దానిపై చివరకు చెల్లించాలని తీసుకొన్న నిర్ణయం తొలి నిర్ణయం కాదన్న వాస్తవాన్ని విస్మరించలేము. సి. డి యస్. మ రద్దు చేస్తూ ప్రకటించిన తొలి నిర్ణయంతోబాటే తిరిగి చెల్లింపులు నగదుగా కాక ప్రావిడెంటుఫండ్ ఖాతాకు జమచేయబడతాయని ప్రకటించబడింది. దానిపై కార్మికుల, ఉద్యోగుల సంఘాలు నిరసన వ్యక్తంచేయడం జరిగింది. అయినా పై నిర్ణయం మేరకు లోక్‌సభలో బిల్లును సైతం ప్రతిపాదించడం, ఆమోదించడం జరిగింది. ఆ సందర్భంగా ఆర్థికమంత్రి పటేల్ గారు నగదు రూపంలో సి డి యస్. మొత్తాలను తిరిగి చెల్లిస్తే పెచ్చరిల్లగల ద్రవ్యోల్బణ వత్తిళ్ళపై చేసినప్రసంగం తిరిగి ఫెర్నాండెజ్ ప్రభృతులు ఒక్కసారి తిరగేస్తే వారి ఆగ్రహావేశాలు ఎంత అసంబద్ధమైనవో గ్రహించగలరు. సి డి యస్. మొత్తాల, బోనస్ మొత్తాలనుండి తిరిగి గణనీయమైన మొత్తాలను అభివృద్ధి బాండ్ల రూపంలో పెట్టుబడిపెట్టి ద్రవ్యోల్బణ వత్తిళ్ళను అరికట్టడంలో కార్మికవర్గం సహకరించాలని ప్రధాని చేసిన "యుక్తి వాయనం పుచ్చుకొంట వాయనం" తరహా విజ్ఞప్తికి సిద్ధాంత ప్రాతిపదిక ఏమిటో ఫెర్నాండెజ్ వివరిస్తే సముచితం. కాని వరుసపై విరుచుకుపడే ప్రకటనల వల్ల ఫలితం ఏముంటుంది? సి డి ఎస్ మొత్తాలను నగదులో చెల్లించడంలో భిన్నాభిప్రాయమే లేకపోతే దానిని పి యఫ్ ఖాతాకు జమకట్టే బిల్లును లోక్‌సభలో ఎందుకుఆమోదింపచేసుకున్నట్లు? దానిపై ఏకాభిప్రాయమేవుంటే తిరిగి దానిని అర్థంతరంగా సవరించడమెందుకు? ఈ పూర్వాపరాల ప్రసక్తి లేకుండా జరిగిన నిర్ణయమై తెవరిబోయేది కాని వాస్తవం అసలుకాదుకదా!

పొంతనలేని ప్రకటనలు

ఈ అయోమయమే ధరల అదుపుకు ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలన్న దానిపైనా కొనసాగుతూ వుంది. పార్టీ కార్యవర్గ సమావేశంలో చర్చలను వివరిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె హెగ్డే ప్రజలు విరివిగా వాడే వస్తువుల ఉత్పత్తి, పంపిణీపై యతోదికంగా అజమాయిషీ వుండాలనే అభిప్రాయం ప్రబలంగా వ్యక్తమైనదని తెలిపారు. నిత్యావసర వస్తువులుగా పేర్కొనదగిన వాటి జాబితా విషయంలో సైతం ఆక్షేపణలకు ఆస్కారంలేదు. అయితే ఆహారధాన్యాలకు సంబంధించి సేకరణ లక్ష్యాలను కుదిస్తూ మండలాలను రద్దుచేస్తూ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు, పంపిణీ వ్యవస్థపై 'యతోదిక' అజమాయిషీ వుండాలన్న దానికీ పొంతన ఎలా కుదురుతుంది? టోకు వ్యాపారం స్వాధీనం చేసుకోకుండా మధ్యదళారీలను తొలగించకుండా "యతోదిక" అజమాయిషీ ఎలా సాధ్యం? ఇవి కేవలం సిద్ధాంత రంగానికి సంబంధించినవిష్కృ ప్రశ్నలు కావు ధరల పరిస్థితిని గమనిస్తున్న వారందరూ దైనందిన అనుభవంలో ఎదుర్కొంటున్న సమస్యలు.

అలాగే హరిజనులపై జరుగుతున్న అత్యాచారాల ఘటనలను తేలికగా త్రోసిపుచ్చే వైఖరి. ఈ విషయంలో హోం మంత్రి చరణ్‌సింగ్, రక్షణ మంత్రి జగజీవన్‌రాంలది ఏకాభిప్రాయమేనా? అసలు దీనికి సంబంధించి పత్రికల్లో వస్తున్న వార్తలే చాలా తక్కువ అని రాం గారు అంటే ఆ వచ్చినవి కూడా ప్రచారమేనని చరణ్ సింగ్ కొట్టిపారవేయడం యాదృచ్ఛికమేనా? పరే యిక మీసా రద్దు, అత్యవసర పరిస్థితి అధికరణాల తొలగింపు 42 వ రాజ్యాంగ సవరణ మొత్తంగా రద్దుచేయాలా, అందులో కొనసాగించదగిన, కొనసాగించవలసిన అంశాలేమైనా వున్నాయా అనేవిషయాలపైకూడా ఏకత్వం కన్నా భిన్నత్వమే యిక్కటి కొట్టొచ్చినట్లు కనపడుతోంది. జాగా జరుగుతున్న కార్యవర్గ సమావేశాలు ఈ అన్ని విషయాలలో అస్పష్టతను, అనందిగ్ధతను ఏ మేరకు తొలగించేదీ చూడవలసివుంది.

—సి. రా.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం మూడురోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది

వచ్చే సంవత్సరంలో జరిగే పార్టీ 11వ మహాసభకు సమర్పించే ముసాయిదా డాక్యుమెంట్లను కార్యవర్గం చర్చించనుంది.

సెప్టెంబరు మధ్య కాలంలో జరిగే పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఈ డాక్యుమెంట్లకు తుదిరూప మివ్వవలసి వుంది.

ధరల పెరుగుదల, హరిజనులపై అత్యాచారాలకు వ్యతిరేకంగా ఆందోళనా కార్యక్రమాన్ని కార్యవర్గం రూపొందించగలదని భావించబడుతోంది

ధరల అదుపుకు గట్టి చర్యలు

జనతా కార్యవర్గం చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు కొన్ని తీవ్రమైన చర్యలు తీసుకోవలసిందిగా యిక్కడ జరుగుతున్న జనతా పార్టీ కార్యవర్గ విస్తృత సమావేశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసు చెయ్యవచ్చునని భావించబడుతోంది. సమావేశం మూడు రోజులు జరుగుతుంది. రేపు కీలకమైన మూడవ రోజు సమావేశం ముగిసే ముందు సిఫారసు చెయ్యవచ్చు.

ఆర్థిక పానల్ కమిటీ నేటి రాత్రికి రూపొందించే తీర్మానంలో తీసుకోవలసిన చర్యల నిర్దిష్ట స్వరూప స్వభావం తెలుస్తుంది. ఆమోదానికి రేపు సమావేశం ముందుంచబడుతుంది

నేటి ఉదయం ఈ కమిటీ జరిపిన సాధారణ సమావేశంలో అత్యవసర వస్తువుల పట్టాన్ని సవరించాలన్నది తీసుకునే చర్యల్లో ఒకటి.

పానల్ కమిటీలో వున్న ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్లు నేటి ఉదయం నుండి చర్చలు ప్రారంభించారు.

జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణహెగ్డే పత్రికల వారితో మాట్లాడుతూ తగినచర్యలు తీసుకోవాలని, అవసరమయితే వాటి స్వరూపం తీవ్రంగా వుండాలని సమావేశం ఘుత్తరంగా భావిస్తుందన్నారు.

హైకోర్టు ఉత్తర్వు ప్రకారం విజయవాడలో ఆస్తిపన్ను వసూలు

రేటుపేయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వునను సరించి 1974 ఏప్రిల్ 1 వ తేదీకి పూర్వం అమలులోవున్న పాత పన్నులు, అప్పటి నుండి అమలులోకివచ్చిన హెచ్చించినపన్నులో సగభాగం మాత్రం వసూలు చేయాలని విజయవాడ రేటుపేయర్స్ అసోసియేషన్ [రి] మున్సిపల్ స్పెషలాఫీసరుకు విజ్ఞప్తిచేసింది

అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈనెల 14 వ తేదీన సంఘ అధ్యక్షుడు శ్రీ టి. వి. ఎస్ చలపతిరావు అధ్యక్షతన యిక్కడ జరిగింది సమావేశంనిర్ణయాలను తీర్మానాలను డాక్టర్ టి వి ఎస్. చలపతిరావు నేడు ఒక పత్రికాగోష్టిలోవివరించారు.

ఎంతో కాలంగా వాయిదా పడుతున్న అన్ని మున్సిపాలిటీలకు ముఖ్యంగా విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరిపించాల్సిందిగా సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది వచ్చేనెలలో ముగియనున్న మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలాన్ని పొడిగించవద్దని కూడా రేట్ పేయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది

మున్సిపాలిటీలలో అస్తవ్యస్త పన్నుల విధానానికి ప్రజల ఆమోదం పొందాలని యిందుకై వెంటనే ఎన్నికలు జరిపించాలని శ్రీ చలపతిరావు అన్నారు,

రాష్ట్రమంతటా మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుపై సర్‌ఛార్జి తొలగిస్తూ మొత్తం వార్షిక అద్దె విలువపై అన్ని పన్నులు కలిసి 25 శాతం మాత్రమే వుండాలని మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సును మంత్రివర్గం ఆమోదించిందని మున్సిపల్ శాఖమంత్రి శ్రీ వల్లూ సుబ్బారాయుడు గత నెల 13 న శాసనసభలో చెప్పారు. ఈ నిర్ణయం 1977ఏప్రిల్ 1నుండి అమలులోకి వస్తుందని కూడా చెప్పారు. ఈ ప్రకటన మంత్రివర్గ ఉపసంఘం ముందు వివిధ రేట్ పేయర్స్ సంఘాలు చెప్పిన అభిప్రాయాలకు అనుగుణంగా లేదని శ్రీ చలపతిరావు విచారం వ్యక్తం చేశారు. అద్దె విలువ ప్రాతిపదికపైకన్నా విధించే పద్ధతిని రద్దు చేసి పన్నుల విధానాన్ని క్రమబద్ధం చేయాలని ఆయన కోరారు.

విజయవాడ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపించే ముందు యిక్కడి మూడు సంవత్సరాలకన్నా ఎక్కువ కాలం నుండి పని చేస్తున్న అధికారు లందరినీ బదిలీ చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ప్రభుత్వం ఆమోదించిన నరసింహం కమిటీ సిఫార్సు చేసినట్లు పన్ను చెల్లించేవారు తమ పన్నులను చెల్లించడానికి మున్సిపల్ బిల్ కలెక్టర్లు, ఓపెన్ టాక్సు కలెక్షన్ అధికారుల పోస్టులను రద్దుచేయాలని అసోసియేషన్ కోరింది.

ఉచిత మున్సిపల్ డిస్పెన్సరీలను మూసివేయవద్దని, ప్రస్తుతం నిలిపివేసిన సంచార మునిసిపల్ డిస్పెన్సరీని తిరిగి ప్రారంభించాలని స్పెషలాఫీసరుకు విజ్ఞప్తి చేసింది.

స్పెషలాఫీసరు ప్రజాభిప్రాయాన్ని అలాగే రేట్‌పేయర్ల అభిప్రాయాలను విస్మరించి ప్రజల అవసరాలకుతగిన ప్రాధాన్యత యివ్వకుండా పెద్ద పెద్ద మొత్తాలను తమ యిష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తున్నారని శ్రీ చలపతిరావు అన్నారు. ఉదాహరణకు పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తగినరీతిగా మంచినీటి సౌకర్యాలు లేవనీ, వీటిని మెరుగు పరచడం లేదని అన్నారు.

మొత్తం 9 55 చదరపు మైళ్ళ పట్టణంలో 6 65 చదరపు మైళ్ళ ప్రాంతానికి మాత్రమే రక్షిత మంచినీరు సరఫరా అవుతోందన్నారు పెద్ద మొత్తాల వ్యయముయ్యే కొత్త పథకాలు చేపట్టేముందు రేటు పేయర్స్ సంఘాన్ని సంప్రదించాలని శ్రీ చలపతిరావు కోరారు.

అత్యవసర పరిస్థితి కాలంలో, అంతకు ముందు,తర్వాత స్పెషలాఫీసర్ల అధీనంలో మున్సిపాలిటీల నిర్వహణపై దర్యాప్తు జరిపేందుకు రేటు పేయర్ల ప్రతినిధులతో కూడిన ఉన్నతాధికార కమిటీని నియమిస్తామని ముఖ్యమంత్రి గత మార్చిలో ఇచ్చిన హామీని అమలు జరపాలని శ్రీ చలపతిరావు కోరారు.

ఇండొనేషియాలో పెద్ద భూకంపం

జకార్తా, ఆగస్టు 19

ఇండోనేషియాలో తక్కువగా జనాభా వుండే ప్రదేశంలో పెద్ద భూకంపం సంభవించింది.

నష్టాల వివరాలు వెంటనే తెలియరాలేదు.

శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడాలి

కేరళ అధికార పార్టీల సంధాన కమిటీ అభిప్రాయం

తిరువనంతపురం, ఆగస్టు 19

కేరళలోని శాంతి భద్రతల పరిస్థితి దేశంలోని యితర ప్రాంతాల కంటే ముఖ్యంగా బెంగాల్ బీహార్, గుజరాత్‌లకంటే మెరుగుగా వుందని రాష్ట్ర అధికార పార్టీల సంఘటన సంధాన కమిటీ అభిప్రాయపడింది.

రెండు రోజుల పాటు జరిగిన సంధాన కమిటీ సమావేశానంతరం శ్రీ పరమేశ్వరన్ నాయర్ పత్రికలవారితో మాట్లాడుతూ గత ఆరు వారాల కిందటి కంటే ప్రస్తుతం శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందన్నారు

శాంతిభద్రతల పరిస్థితితో సహా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని సమావేశం చర్చించింది,

రాష్ట్ర శాంతిసంఘ ప్రముఖ కార్యకర్త శ్రీ వెలిగళ్ళ వెంకటేశ్వరరావు (కుడివైపు) జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ (జి డి ఆర్.), సోవియట్ యూనియన్ పర్యటనకు వెళుతున్న సందర్భంగా విజయవాడలో జరిగిన వీడ్కోలు సభలో ప్రసంగిస్తున్న కేంద్ర మాజీ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి: ప్రక్కన సభాధ్యక్షుడు డా॥ సి. యస్. రాయుడు

క్రీడారంగం

మిస్టర్ ఆంధ్రప్రదేశ్‌గా శ్రీ గోపాలకృష్ణ

విజయవాడ, ఆగస్టు 19

మున్సిపల్ స్టేడియంలో యిటీవల జరిగిన రాష్ట్రస్థాయీ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో "మిస్టర్ ఆంధ్రప్రదేశ్" టైటిల్‌ను కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ యం యస్. గోపాలకృష్ణ సాధించారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి సుమారు 42 మంది పాల్గొన్నారు వైజాగ్ జిల్లానుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఫలితాలు ఈ దిగువ విధంగా వున్నాయి:

షార్టు గ్రూప్. శ్రీ వై. అప్పలరాజు [విశాఖజిల్లా] ప్రథమ స్థానాన్ని, శ్రీ జె బాబూరావు [కృష్ణా] ద్వితీయ స్థానాన్ని, శ్రీ యస్. యం. దాస్ [విశాఖ] తృతీయ స్థానాన్ని సంపాదించారు.

మిడిల్ గ్రూప్: శ్రీ యం. యస్. గోపాలకృష్ణశర్మ [కృష్ణా] ప్రథమస్థానాన్ని శ్రీ పి. రామారావు [శ్రీకాకుళం] ద్వితీయ స్థానాన్ని, శ్రీ కె. సత్యనారాయణరెడ్డి [తూర్పు గోదావరి] తృతీయ స్థానాన్ని సాధించారు.

టాల్ గ్రూప్: శ్రీ టి. రామారావు [కృష్ణా] ప్రథమ స్థానం, శ్రీ పి. రమేష్ కుమార్ [విశాఖ] ద్వితీయ స్థానం, శ్రీ కె. కమలాకర్ తృతీయ స్థానం సంపాదించారు.

బహుమతి ప్రదానోత్సవానికి ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ బొమ్మపాటి శేషగిరిరావు బహుమతులను ప్రదానం చేశారు.

కార్యదర్శి శ్రీ సి రామారావు నివేదికను సమర్పించారు. ప్రారంభంలో వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శ్రీ ఎం. సుబ్బారావు స్వాగతం పలికారు.

వచ్చేనెల మొరార్జీ మాస్కో పర్యటన

అక్టోబరులో అమెరికా సందర్శించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

సోవియట్ యూనియన్, అమెరికాలలో, ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ పర్యటించనున్నారు

ఈ సమయమై అధ్యక్షుడు బ్రెజ్నెవ్, అధ్యక్షుడు కార్టర్‌లు పంపిన ఆహ్వానాలను ఆయన అంగీకరించారు.

వాతావరణం దృష్ట్యా చూస్తే ప్రధాని పర్యటన అనువుగా కాలంలో జరగవచ్చు. కానీ ఇంతవరకూ ఖచ్చితమైన తేదీలు నిర్ణయించలేదని అధికారులు చెప్పారు.

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో గత ఏప్రిల్‌లో న్యూఢిల్లీ సందర్శించినపుడు మాస్కో పర్యటనకై శ్రీ మొరార్జీని ఆహ్వానించారు. తిరిగి జూన్ మధ్యలో ఈ ఆహ్వానం సంపాదు దానికి మొరార్జీ దేశాయ్ సమాధానమిస్తూ సోవియట్ పర్యటన తనకు ఆనంద దాయకమనీ, రెండు దేశాల నాయకత్వం సంబంధాలకు ఎంతో ప్రాముఖ్యత వుందనీ తెలిపారు

అలాగే బ్రెజ్నెవ్‌కూడా వీలుకుదిరితే భారత్ సందర్శించగలరని ఆయన ఆశాభావం ప్రకటించారు.

బ్రెజ్నెవ్ పర్యటన వచ్చే ఏడాది ప్రారంభంలోకావచ్చు అధ్యక్షుడు కార్టర్ నుండి కూడా మొరార్జీకి హృదయ పూర్వక ఆహ్వానం అందిందని అధికారులు చెప్పారు.

సోవియట్‌లో మొరార్జీ పర్యటన వచ్చే నెల జరగవచ్చు అమెరికాను అక్టోబరులో గానీ నవంబరు ప్రారంభంలోగానీ ఆయన సందర్శించవచ్చు. అమెరికా పార్లమెంటు సంయుక్త సమావేశానుద్దేశించి మొరార్జీ ప్రసంగించాలని కార్టర్ భావిస్తున్నారు ఒక విదేశీ నాయకుడికి యిలా ప్రసంగించే అవకాశం ఇవ్వడం అరుదు

ఆసమయ కాలంలో ప్రధాని అమెరికా వెళ్తే ముందు న్యూయార్క్‌లో ఆగాల్సి ఉంటుంది. అప్పుడు సమావేశంలో ఉంచే ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించవచ్చు

మాస్కోకు మధులిమాయే

జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే కూడా ఇన్సఫ్ సభ్యులుగా సోవియట్ భారతమైత్రీ సంఘ ఆహ్వానంపై మాస్కో సందర్శించనున్నారు. అక్కడ జరిగే మైత్రి మాసోత్సవాలలో ఆయన పాల్గొంటారు.

బెర్లిన్, ప్రాగ్, మాస్కోలకు జగ్‌జీవన్‌రామ్

రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సెప్టెంబరు మాసాంతంలో సోవియట్‌లో అధికార పర్యటన జరుపుతారు

ఉన్నతాధికార రక్షణ సంహోదార్లతో వెళ్తున్న శ్రీ రామ్ జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, జెకోస్లవేకియాలలో కూడా పర్యటిస్తారు.

గత మార్చిలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీ రామ్‌కు ఆహ్వానం అందింది

గత ఏప్రిల్‌లో సోవియట్ విదేశాంగ మంత్రి వచ్చినపుడు మొరార్జీ, జగ్‌జీవన్ రామ్‌లకు ఆహ్వానాలు అందజేశారు. వీరిద్దరి పర్యటనలు వేర్వేరుగా జరగవచ్చు.

డైనమైట్ కేసు ఉపసంహరణపై తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 19

శ్రీ జార్జి ఫెర్నాండెజ్, మరో 24 మందిపై బరోడా డైనమైట్ కేసు ఉపసంహరించటానికి అనుమతివ్వటాన్ని సవాల్ చేస్తూ పెట్టుకున్న పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఈ పిటిషను డాక్టర్ రాజేంద్రకుమార్ జైన్, శ్రీ దాలికిషన్‌గుప్తా అనే న్యాయవాదులు దాఖలు చేసుకున్నారు.

ప్రాసిక్యూషన్ కేసు ఉపసంహరణకు స్పష్టంగా లేని కారణాలపై అనుమతించడం జరిగిందని చట్టం అమలుకు అనుగుణంగా ఉపసంహరించలేదని, న్యాయవాదులు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ ఆదేశాలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యవహరించారుకాని, చట్టం అమలుకు అనుగుణంగా వ్యవహరించలేదని చెప్పారు.

కేసు ఉపసంహరణకు మార్చి 26 వ తేదీన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ మహమ్మద్ షమీమ్ అనుమతిస్తూ "ప్రజా ప్రయోజనాలు, మారిన పరిస్థితుల దృష్ట్యా కోరిన కేసు ఉపసంహరణకు అనుమతివ్వటం" అత్యవసరం అని పేర్కొన్నారు.

ద్రవ్యోల్బణ వత్తిడులను అరికట్టడంలో కార్మికవర్గ సహకారం;

రేడియో ప్రసంగంలో ప్రధాని శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

నిర్బంధ పొదుపు పథకం చెల్లింపులు, బోనస్ పునరుద్ధరణవల్ల వచ్చే అదనపు ఆదాయాలనుండి సాధ్యమైనంత ఎక్కువ మొత్తాన్ని జాతీయ అభివృద్ధి బాండ్లలో పెట్టుబడిగా పెట్టి ద్రవ్యోల్బణ వత్తిడులను అరికట్టడంలో సహాయపడవలసిందిగా ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు కార్మికవర్గానికి విజ్ఞప్తి చేశారు

ఆకాశవాణి, ఢిల్లీ దూరదర్శన్‌ల నుండి ప్రసంగిస్తూ కార్మికులు పై విధంగా చేయకపోతే అది ధరల పెరుగుదలకు దారితీస్తుందని, ఆర్థిక వ్యవస్థకు హానిచేకూర్చుతుందని లభించిన ఆర్థిక ప్రయోజనాలఫలితం దక్కబోదని ఆయన చెప్పారు.

జనతా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి అత్యవసర పరిస్థితి కాలంలో కార్మిక వర్గానికి జరిగినఅన్యాయాలను తొలగించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తూవుంది. కొంతకాలం క్రితం నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించింది ఈ సంవత్సరం ఈపథకం క్రిందరావలసినవాయిదాలను నగదురూపంలో చెల్లించేందుకు అంగీకరించిందని ఆయన చెప్పారు.

అత్యవసర పరిస్థితి విధింపుకు ముందు కార్మికులకుగల 8⅓ శాతం కనీస బోనస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిన్న మరో నిర్ణయం తీసుకుంది. కార్మికవర్గం పట్ల "విశ్వాస భావం" తోనే ఈ చర్య లన్నిటిని ప్రభుత్వం తీసుకుంది. కార్మికవర్గం కూడా ఇటువంటి విశ్వాసభావంతోనే వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమయింది.

కార్మికవర్గం, దేశప్రజల ప్రేమాభిమానాలపై నేను ఆధార పడవచ్చునన్న విశ్వాసం నాకుంది మీరు ఆర్థికంగా సౌభాగ్యవంతంగా వుండాలని నేను కోరుకుంటున్నాను. నా విజ్ఞప్తికి విశేషమయిన ఆదరణ వుండగలదని నేను భావిస్తున్నాను అని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి పాలనలో కార్మికుల, ట్రేడ్ యూనియన్ల హక్కులు హరించుకపోయాయి. మిగతా సమాజంతో పాటుగా మీరు మీకు వివిధ రూపాలలో నష్టం కలిగించే చర్యలకు గురికావలసి వచ్చింది. స్థానిక స్థాయిలో బలవంతంగా అనేక ఒప్పందాలను కుదుర్చుకోవలసి వచ్చింది అనేక ఆంక్షలు మీపై రుద్దబడ్డాయి జనతా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి జరిగిన పొరపాట్లను సవరించేందుకు మేము ప్రయత్నిస్తూ వున్నాము. ఇందుకు సంబంధించి నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించటం, ఈ పథకం రెండవ వాయిదాను నగదు రూపంలో చెల్లించటం మేము తీసుకున్న ప్రధాన నిర్ణయం.

ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవటంలో మేము కొంత జాప్యం చేసిన విషయం వాస్తవమే జాతీయ ఆర్థిక వ్యవస్థపై కలిగే వత్తిడులు లోతుగా, జాగ్రత్తతో పరిశీలన చేయడమనంటి బలమైన కారణాలున్నందుననే ఈ జాప్యం జరిగింది

గత ప్రభుత్వపు విధానాలవల్ల ఉత్పన్నమయిన ధరల పెరుగుదల సమస్యను అధిగమించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది గత ప్రభుత్వ హయాంలోనే గణనీయంగా పెరిగిన డబ్బు సరఫరాను అరికట్టవలసి వుంది లోటు ఆర్థిక విధానాన్ని కనీసస్థాయికి తగ్గించాల్సి వుంది. అందువల్ల నిర్బంధ పొదుపు పథకం ఉపసంహరణ, బోనస్ చెల్లింపువల్ల అయ్యే అదనపు డబ్బు సరఫరా వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితి క్రమంలో మనం అన్ని విధాలా సంయమనం పాటించాలి అని ఆయనన్నారు.

మేము చేసిన జాప్యంవల్ల మీరు తీవ్రంగా ఆందోళన చెందిన విషయం కూడా నాకు తెలుసు అయితే ఆందోళన చెందవలసిన సందర్భమేదీ రాలేదు జనతాప్రభుత్వం మీ ప్రయోజనాలను పరిరక్షించగలదని మీరు గుర్తించాలి. అత్యవసర పరిస్థితి కాలంలో మీరు గురైన ఇబ్బందులపట్ల మా సానుభూతి వుంది. మీతోపాటు మేము కూడా ఆ ఇబ్బందులకు గురయ్యాము.

మీ ప్రధాన కోర్కె అయిన 1976 సంవత్సర బోనస్‌పై నిన్న మేము నిర్ణయం తీసుకున్నాము. ఆ సంవత్సరానికి సంబంధించి బోనస్ వ్యవస్థను కొనసాగించటంతో పాటుగా చట్టం క్రింద అనుమతింపబడిన కొన్ని మినహాయింపులకు లోబడి లాభ, నష్టాలతో నిమిత్తం లేకుండా 8 1/3 శాతం కనీస బోనస్‌ను పునరుద్ధరించాము.

ఇది సులభమైన నిర్ణయం కాదనే విషయాన్ని నేను నొక్కి చెప్ప దలిచాను. కార్మికులపట్ల సౌహార్దభావం, వారి సంక్షేమంపట్ల గౌరవం లేకపోతే మేము ఈ నిర్ణయం తీసుకొని వుండజాలం. మీరు పొందే అదనపు వసతులను దేశ ఆర్థిక వ్యవస్థకు భంగకరంగా మీరు వినియోగించబోరన్న విశ్వాసం మాకుంది.

ఈ సందర్భంగానే మిమ్మల్ని మీరు విశ్వసించవలసిందిగా నేనువిజ్ఞప్తి చేస్తున్నాను. మన ఆర్థిక వ్యవస్థకు ఎటువంటి విఘాతం కలిగినా దానివల్ల అధిక ఇబ్బందులకు గురయ్యేది పేదలు, బలహీన వర్గాలవారే నన్న విషయాన్ని మనం గుర్తించాలి. మన గ్రామాలు, పట్టణాలలో నివసించే మెజారిటీ ప్రజలకంటే కార్మికులు మెరుగైన జీవనం గడుపుతున్నారు. దీనితో పాటుగా ధరల పెరుగుదల మీకు బోనస్‌వల్ల కలిగే ద్రవ్య పరమైన ప్రయోజనాలను పరిహరిస్తుందని ఆయనన్నారు.

అందువల్ల మీకు లభించే అదనపు ఆదాయాన్ని మీ ప్రయోజనాలకు, ప్రజల ప్రయోజనాలకు హాని చేకూర్చే ద్రవ్యోల్బణ వత్తిడులను కలిగించేవిధంగా ఉపయోగించ వద్దని నేను కోరుతున్నాను.

బోనసులో సాధ్యమయినంత ఎక్కువ మొత్తాన్ని జాతీయ అభివృద్ధి బాండ్లలో పెట్టుబడిగా పెట్టండని కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, ఇందుకు ప్రత్యేక వడ్డీ రేటు ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

ప్రజల తక్షణ సమస్యల పరిష్కారానికి ఐక్యకార్యాచరణ

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గిరిప్రసాద్ పిలుపు

నెల్లూరు, ఆగస్టు 20

ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారానికి ఐక్య కార్యాచరణ ఆవశ్యకమని, యిందుకు వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నీ కలిసిరావాలని ఈ నెల 15 వ తేదీన యిక్కడ జరిగిన నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశంలో ప్రసంగిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ పిలుపు యిచ్చారు.

ఇటీవల జరిగిన జాతీయ సమితి, రాష్ట్ర సమితి నిర్ణయాలను గురించి శ్రీ గిరిప్రసాద్ వివరించారు

సమావేశానికి జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వి వెంకయ్య అధ్యక్షత వహించారు.

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి రామకోటయ్య మాట్లాడుతూ నెల్లూరులో ఆయిల్ మిల్లుకార్మికుల,స్పిన్నింగ్ మిల్లు కార్మికుల పోరాటాలను గురించి వివరించారు.

రైతాంగం ముఖ్యంగా పొగాకు రైతుల సమస్య, విద్యుత్ రేట్ల సమస్యల పరిష్కారానికై పార్టీ నిర్వహించాల్సిన కర్తవ్యాన్ని గురించిజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ జి వి. పద్మనాభయ్య, జిల్లాలో హరిజన, గిరిజన తదితర బలహీన వర్గాలపై అగ్ర వర్ణాలవారు జరుపుతున్న దాడులను అరికట్టుటకు పార్టీ చేపట్టాల్సిన కర్తవ్యాన్ని గురించి కార్యవర్గ సభ్యుడు శ్రీ యం. చిదంబరం వివరించారు.

యువజన నాయకులు యువజన సంఘాలు నిర్వహించాల్సిన కార్యక్రమాలను తెలియ చేశారు

జిల్లా వామపక్ష ప్రజాతంత్ర ఐక్య ఉద్యమాలను నిర్మించవలసిన అవసరాన్ని గూర్చి ఈ సమావేశం గట్టి నిర్ణయం తీసుకుంది.

సుబ్రహ్మణ్యస్వామి ప్రకటనపై ఖండన

హైదరాబాద్ ఆగస్టు 19

ప్రభుత్వరంగ పరిశ్రమలు, జాతీయకరణ విషయాలపై జనతా ప్రభుత్వ విధానాలను కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ [illegible] జనతా పార్లమెంటు సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి చేసిన ప్రకటనను జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ కాశా జనార్ధనరావు, శాసనసభ్యులు శ్రీ జనార్ధన రెడ్డిలు తీవ్రంగా ఖండించారు.

ప్రస్తుత జనతా పార్టీ నాయకత్వాన్ని నామినేటెడ్ నాయకత్వమని శ్రీ స్వామి అనటాన్ని విమర్శించారు. సిద్ధాంత ప్రాతిపదికగా సోషలిజం ధ్యేయంగా వక్కాణిస్తూ జనతా సభ్యులు పార్లమెంటుకు ఎన్నికయ్యారని వారు తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామిప్రకటన విషయంలో జాగ్రత్త వహించవలసి వున్నదని, జనతా పార్టీ యిదివరకు ప్రకటించిన విధానాల నుండి వెనక్కు పోకుండా చూడాలని కోరారు. [వి. వి]

బోనస్ నిర్ణయంపై టాటా ఆందోళన

బొంబాయి, ఆగస్టు 19

8⅓ శాతం కనీస బోనస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందన్న భయాందోళనలను భారత యాజమానుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ నావల్ హెచ్ టాటా నేడిక్కడ వ్యక్తం చేశారు

1976 వ సంవత్సరానికి సంబంధించి తీసుకోబడిన తాత్కాలిక నిర్ణయంవల్ల అనేక ఇతర ఉద్యోగుల నుండి కూడా బోనస్ డిమాండ్లు వస్తాయని ఆయన అన్నారు

బోనస్ చట్టంతో పాటుగా బోనస్ సూత్రంపై యాజమాన్యం, కార్మికులు ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవటాన్ని అనుమతించాలని తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు

సవరించబడిన ముందున్న బోనస్ చట్టంలోని 34 3, వ నిబంధన అనేక వివాదాలకు దారితీసిందని డాక్టర్ బి కె మదన్ నాయకత్వానగల బోనస్ సమీక్ష కమిటీ ఈ క్లాజుని తొలగించాలని సిఫార్సు చేసిందన్నారు.

ఆర్థికంగా నష్టాలతో నడుస్తున్న యూనిట్లను బోనస్ చట్టం పరిధినుండి మినహాయించవలసిందిగానూ ద్వైపాక్షిక ఒప్పందాలకు వీలు కల్పించే నిబంధనను పునః పరిశీలించవలసిందిగానూ ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

8మంది శ్రామికుల సజీవ సమాధి

కోయంబత్తూరు, ఆగస్టు 19

ఇక్కడకు సమీపంలో నున్న కోవైపుదూర్ వద్ద ఒక గోడౌన్ నిర్మాణంలో భాగంగా నిర్మించుతున్న 12 మీటర్ల ఎత్తుగల గోడ కూలిపోవటంతో నేడు 7 గురు స్త్రీలతో సహా 8 మంది భవన నిర్మాణ కార్మికులు మరణించారు.

ఈ ప్రమాదంలో నలుగురు స్త్రీలతో సహా మరో 5 గురు కార్మికులు గాయపడ్డారు.

గాయపడిన వారిని కోయంబత్తూరు మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చేర్పించారు. వీరిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

యస్ సి. బి. వినియోగార్థం ఒక ప్రైవేట్ పార్టీ నిర్మిస్తున్న గోడౌన్ ఫ్లోరింగ్ పనిలో కార్మికులు నిమగ్నమై వుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

25 ఏళ్ళక్రితం-నేడు

విశాలాంధ్ర

గురువారం, ఆగస్టు 21, 1952

ఇండియా – కాశ్మీర్ ఒడంబడిక

శ్రీనగర్ ఆగస్టు 19

ఇండియా ప్రభుత్వంతో ఒడంబడిక కోసం కాశ్మీర్ ప్రభుత్వం యింతవరకు తీసుకొన్న చర్యలన్నింటినీ ఈ వేళ కాశ్మీర్ రాజ్యాంగసభ ఏకగ్రీవంగా ఆమోదించింది

* * *

సోషలిస్టు, ప్రజా పార్టీల విలీనీకరణకు ఆమోదం

మద్రాసు, ఆగస్టు 19

సోషలిస్టు – ప్రజా పార్టీలు కలిసి ఒకే పార్టీగా ఏర్పడాలనే సూచనను ఈవేళ మద్రాసులో సోషలిస్టు – ప్రజాపార్టీ ప్రతినిధుల సంయుక్త సమావేశం ఆమోదించింది. అయితే ఈ విలీనీకరణకు న శాసనసభలోని ఐక్యప్రజాతంత్ర సంఘటన ఎదురుగానూ ప్రతిబంధకంగా వుండ నిర్ణయించబడింది.

దేశాన్ని ముందుకు నడిపించగలశక్తి వామపక్ష ఐక్య సంఘటన మాత్రమే

అందుకై ఉత్సాహంతో కృషిచేయాలని మోత్కూరులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీ రాజశేఖరరెడ్డి పిలుపు

మోత్కూరు ఆగస్టు 19

దేశాన్ని పీడిస్తున్న దరిద్రం నిరుద్యోగం లాంటి మౌలిక సమస్యలను కాంగ్రెస్ గాని జనతాగాని రెండూ పరిష్కరించజాలవని ఆ రెంటికీ భిన్నమైన వామపక్ష ఐక్యసంఘటన ఒక్కటే ఆ సమస్యలను రూపుమాపి శాస్త్రీయ సోషలిజంవైపు దేశాన్ని నడిపించగల మూడవశక్తి అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖర రెడ్డి స్పష్టం చేశారు

నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా మోత్కూరులో యీనెల 10న జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ వామపక్ష ఐక్య సంఘటన నిర్మాణానికి, జనతా ప్రభుత్వం మితవాద, అభివృద్ధి నిరోధక విధానాలను ఓడించటానికి కమ్యూనిస్టు పార్టీ ఉధృత పోరాటాలు నడుపుతుందని అందులో పార్టీ కార్యకర్తలు దీక్షతో కృతోత్సాహంతో పాల్గొని ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున సమీకరించాల్సి వుందని పిలుపిచ్చారు

50 గ్రామాల నుండి 600 మంది కార్యకర్తలు పాల్గొన్న ఆ సమావేశానికి శ్రీ డి సత్తిరెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ రాజశేఖర ప్రసంగిస్తూ యీనాడు అధికారంలో వున్న జనతా పార్టీ మన దేశానికి భారీపరిశ్రమలు అవసరంలేదని, చిన్న చిన్న పరిశ్రమలు స్థాపిస్తామని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని పెద్ద పెద్ద కబుర్లు చెబుతూ మరోవైపు ప్రభుత్వ రంగాన్ని తగ్గించి, ప్రయివేటు రంగాన్ని విస్తృతపరచటానికి ప్రయత్నిస్తున్నదని దాంతో దరిద్రం నిరుద్యోగం తొలగిపోతుందని ప్రజలను తప్పుదారి పట్టించిందని అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెరగాలంటే భూ సంస్కరణలు చాలా అవసరం. కాని జనతా ప్రభుత్వం భూ సంస్కరణలమాటే ఎత్తటంలేదన్నారు. మరోవైపు ప్రజల మనోభావాలపై రెండు పార్టీల ద్రోహాన్ని ఉద్దేశ ప్రమాదకరమైన మహాప్రయత్నం సాగిస్తున్నారన్నారు

సమావేశ ప్రారంభంలో శ్రీ రాజశేఖర రెడ్డి అరుణపతాకాన్ని ఎగురవేశారు తర్వాత రాష్ట్రపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ కె. ప్రతాపరెడ్డి రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎన్. రామకృష్ణారెడ్డి జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి ప్రజాసంఘాల నిర్మాణం, ఇళ్ళస్థలములు, మిగులు భూములు తదితర విషయాలపై మాట్లాడారు

అనంతరం తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ డి యాదగిరి వందన సమర్పణ చేశారు.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్తప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము నపుంసకత్వము హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్కండేయ గుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-సి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

ఏ. పి. డబ్ల్యు. డి., హైదరాబాదు.

ఈ క్రింది పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. II ఏ పి డబ్లు డి నారాయణగూడ 3 4 550 వై యం సి ఏ సమీపంలో హైదరాబాద్ 500029 వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి నెంబరు 1 మరియు 2 పనులకు 14 9 77 వ తేది సాయంత్రం 3 గంటల వరకు, నెంబరు 3 పనికి 19 9 77 సాయంత్రం 3 గంటల వరకు టెండరు కోరుచున్నారు.

1 అకౌంటెంట్ జనరల్, ఏ. పి హైదరాబాద్‌వారి ఆఫీసుకు చెందిన సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం మొదటిదశ యస్ హెచ్. టైప్ II క్వార్టర్స్, 80 యస్ ఓ యస్ 4 అంతస్థులు లేవలు వీటి సంబంధ శానిటరీ వాటర్ సప్లై ఏర్పాటుతో సహా గ్రూపు I అంచనా రు 14 2 431

2 అకౌంటెంట్ జనరల్, ఏ పి హైదరాబాదు ఆఫీసుకు చెందిన సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం మొదటిదశ) ఎస్ హెచ్ టైప్ II క్వార్టర్స్, 48 యస్ ఓ ఎస్ 4 అంతస్తులు) లేవలు వీటి సంబంధ శానిటరీ ఎలక్ట్రికలు ఏర్పాటుతో సహా గ్రూపు III అంచనా రు 8 57 119

3 అకౌంటెంట్ జనరల్, ఏ పి హైదరాబాదు ఆఫీసు సిబ్బంది క్వార్టర నిర్మాణం మొదటిదశ, యస్. హెచ్ టైప్ II క్వార్టర్స్ 96 యస్ ఓ యస్ 4 అంతస్తులు లేవలు వీటి వరకు, ~~[illegible]~~ గ్రూపు V అంచనా రు 17 14 132/-

నెంబరు 1 మరియు 2 పనులకు సంబంధించి ప్రతి పనికి రు 40 + యస్ టి చొప్పున నెంబరు 3 పనికి రు 50 + యస్ టి చెల్లించి టి సి సి అందజేసి ముగింపు తేదీకి ముందు 2 రోజుల వరకు టెండరు ఫారాలు పొందవచ్చును నెంబరు 1 మరియు 3 పనులకు సంబంధించి రు 10 లక్షల విలువ గలిగిన ఒకే పని చేసినట్లు రుజువుపత్రాన్ని నెంబరు 2 పనికి సంబంధించి రు 2 లక్షల విలువచేసే ఒకే పని చేసినట్లు రుజువుపత్రాన్ని అందజేసే వాళ్ళ ఏ పి డబ్ల్యు డి కాంట్రాక్టర్ల అప్రోచ్ లిస్ట్ తరగతివారికే టెండరు ఫారంలు జారీ చేయబడతాయి

davp 635 679 /77

పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ వీడ్కోలు సభ

విజయవాడ ఆగస్టు 20

పశు సంవర్ధక శాఖ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన డాక్టర్ డి సంజీవరెడ్డి వీడ్కోలు సభ కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ పి యస్ రావు అధ్యక్షతన జరిగింది

పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వి. నారాయణరావు, డాక్టర్ కె వి సత్యనారాయణ, శ్రీ పి రాజేశ్వరరావు డాక్టర్ వి ఎస్ కృష్ణమూర్తి డాక్టర్ సి గాంధీదాస్ డాక్టర్ కె మాధవరావు డాక్టర్ వెంకట్రామయ్య, డాక్టర్ కమలాకరరావు శ్రీ పి శంకరరావు ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి సేవలను కొనియాడారు శ్రీ రెడ్డి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు డాక్టర్ పి శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

రు 7000/-లు విలువైన బహుమతులు గెలవండి ఎంట్రీ ఫీ లేదు

విహారయం కొరకు 58 గల నమూనా

7	22	19	10
17	12	13	16
14	15	18	11
20	9	8	21

మొదటి బహుమతి వాచెస్, కెమెరాలు, టేపు రికార్డర్ (కొద్ది పేమెంట్) జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్లలో ఒకటి లేదా లేటెస్ట్ బహుమతి, 3 బాండ్ ఆల్ వరల్డ్ జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ సొంతం చేసి, మొదటి బహుమతి ఇతరులతో టాలీ కానివారికి మిగిలిన టికెట్ కన్సోలేషన్ బహుమతి పేమెంట్ [illegible] యమ్ చివరిది కట్టుబడ్డమైనది ముగింపు తేదీ 5-9-77 సాదా కాగితంపై 16 ఖాళీ గదులు గీసి 10 నుండి 25 ఇరవైఐదు వరకు ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి అటూ ఇటూ 70 వచ్చేవిధంగా పూర్తిచేయాలి గెలుపొందినవారికి పోస్టేజి ప్యాకింగ్ కి చెల్లించుటకు తెలియజేయబడును ఒక కుటుంబం 1 ఎంట్రీనే పంపాలి మొదట చేరిన ఎంట్రీకి రు 101/ నగదు బహుమతి

IMPEX INDIA (VA-70)
Basti chinotian, Puar ganj, Naw Delhi-55

తేలప్రోలు గ్రామ పంచాయితీ
వేలం ప్రకటన

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తేలప్రోలు గ్రామ పంచాయితీ ఏరియాలో దిగువ పేర్కొన్న చెరువులను 1977-78 సంవత్సరమునకు పట్టుకొను హక్కును ది 31-8 1977 బుధవారం సాయంత్రం గం 2 00 లకు పంచాయితీ కార్యాలయం నందు క్యాపిటల్ హరాలకొరకు బహిరంగ వేలం వేయబడును

పాటదారులు పాలొనుటకు తగిన ధరావతు చెల్లించవలయును. మిగతా వివరములు కార్యాలయం పనివేళలయందు తెలుసుకొనవచ్చును

	పేరు	ధరావతు
		రు
1	ఊర చెరువు	500/-
2	మంచినీళ్ళ చెరువు	500/-
3	అద్విర్యా చెరువు	100/-
4	కోమటికుంట చెరువు	50/-
5	మల్లవాజా చెరువు	20/-

తేలప్రోలు
19-8-1977

(సం) లెక్కల కోటిలింగం
కార్యనిర్వహణోద్యోగి

బోనస్‌కు ప్రధాని వ్యతిరేకత వార్తపై ఫెర్నాండెజ్ ఖండన

న్యూఢిల్లీ ఆగస్టు 19

బోనస్ పునరుద్ధరణ విషయంపై ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఆర్థికమంత్రి శ్రీ హెచ్ యమ్ పటేల్ వ్యతిరేకించారని క్యాబినెట్‌లో దీనిపై దీర్ఘకాల పోరాటం జరిగిందని కొన్ని పేపర్లలో వచ్చిన వార్తను పరిశ్రమలమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు ఖండించారు.

ఈ వార్త పూర్తిగా తప్పు అని తెలుపుతున్నప్పుడు నేను క్యాబినెట్ రహస్యాన్నేమీ వెల్లడించడంలేదు అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

శ్రీమతి గాంధీ నిరంకుశ పాలనలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడానికి జనతా పార్టీ కట్టుబడి వుందన్నారు

పి. పి బి పూర్తి తోడ్పాటుతో బోనస్ తిరస్కరించటం శ్రీమతి గాంధీ చేసిన తప్పిదాలలో ఒకటి అన్నారు

సన్నకారు రైతులకు, భూమిలేని పేదలకు రుణ సౌకర్యాలు

శ్రీ ఐ జె నాయుడు సూచన

తిరుపతి ఆగస్టు 19

అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం కింద చిత్తూరుజిల్లాకు 1979 వరకు రు 6 కోట్లు లభించనున్నదని కేంద్ర వ్యవసాయశాఖ గ్రామీణ అభివృద్ధి విభాగం కార్యదర్శి శ్రీ ఐ జె నాయుడు చంద్రగిరిలో ఈనెల 14వ తేదీన పత్రికా విలేకరులతో మాటాడుతూ తెలిపారు

ఈ మొత్తాన్ని ఖర్చుచేయటంలో సన్నకారు రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడానికి, భూమి లేని పేదలకు పాడి పశువులు, కోళ్ళు అందుకు సంబంధించిన చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు రుణ సౌకర్యం కలుగ చేయటానికి ప్రాధాన్యత నివ్వాలని సూచించారు

శ్రీ నాయుడు చంద్రగిరి తాలూకా ప్రాంతంలో రామిరెడ్డిగారిపల్లెను సందర్శించారు కోళ్ళ పరిశ్రమ పాడి పరిశ్రమలపట్ల ఉత్సాహవంతులైన రైతులతో ఆయన చర్చలు జరిపారు

ఆయనవెంట జిల్లా కలెక్టరు శ్రీ డి రామకృష్ణయ్య వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ గోపాల కృష్ణమూర్తి వున్నారు.

బోయింగ్ చర్యలపై అమెరికాకు సహకారం

వాషింగ్టన్, ఆగస్టు 20

భారత్‌లోని బోయింగ్ విమానకంపెనీ కార్యకలాపాలపై సమాచారాన్ని మార్పిడి చేసుకునేందుకు భారతదేశం నిన్న అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంది

భారత్‌తో వ్యాపారం నిర్వహిస్తున్న బోయింగ్‌పై వస్తున్న చట్టవిరుద్ధ చర్యల ఆరోపణలపై సమాచారాన్ని కూడ భారతదేశం అమెరికాకు అందజేస్తుంది.

విద్యా సంస్కరణలపై ఉన్నతస్థాయి పరిశీలన

ఖమ్మంలో డా॥ చుందర్ అభిభాషణ

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం ఆగస్టు 20

విద్యా స్వభావాన్ని అధ్యయనం చేసి సవరణలను సూచించేందుకు గుజరాత్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నాయకత్వాన ఒక ఉన్నతాధికార కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించిందని కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ పి సి చుందర్ నిన్న యిక్కడ చెప్పారు

ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన జరిగిన రెండవ విద్యా మహాసభలో ప్రసంగిస్తూ ఈ ఉన్నతాధికార కమిటీలో అధ్యాపకుల తల్లిదండ్రుల ప్రతినిధులు కూడా వుంటారని శ్రీ చుందర్ చెప్పారు

కేవలం విద్యద్వారా మాత్రమే సామాజిక ఆర్థికరంగాలలో సంపూర్ణ విప్లవాన్ని తేగలమని విద్యామంత్రి అన్నారు

దేశంలో 23 కోట్ల మంది వయోజన నిరక్షరాస్యులున్నారని వీరికి విద్య కల్పించడానికి ప్రథమ ప్రాధాన్యత నివ్వాలని ఆరవ పంచవర్ష ప్రణాళికలో నిధులను కేటాయించిందిగా ప్రణాళికా సంఘాన్ని కోరానని ఆయన చెప్పారు

యునెస్కో సలహా సంప్రదింపులతో జెనీవాలో ఈ సంవత్సరం ఒక ప్రపంచ విద్యా మహాసభ జరగాల్సి వుందని ఆయన తెలిపారు

భవిష్యత్తులో విద్యా వ్యవస్థ జీవితంతో సంధానం చేయబడి వుంటుందని నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు వుత్పాదక వృత్తి విద్యలకు ప్రాధాన్యత యివ్వడం జరుగుతుందన్నారు.

వయోజనవిద్య సమస్యను పరిశీలించేందుకు ఒక జాతీయ బోర్డును నెలకొల్పాలని ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు.

కాలనాళిక వెలికితీత

ఢిల్లీలోని ఎర్రకోటలో పాతిపెట్టబడిన కాలనాళికను వర్షాకాలం అనంతరం వెలికితీసి అందులో పొందుపరచిన విషయాలను పరిశీలించడం జరుగుతుందని విద్యామంత్రి శ్రీ చుందర్ నిన్న ఖమ్మంలో చెప్పారు

స్వాతంత్ర్యోద్యమ చరిత్ర స్వాతంత్ర్యానంతరం జరిగిన ఘటనలను భవిష్యత్ తరాలవారికి అత్యవసర పరిస్థితి కాలంలో ఎర్రకోటలో పాతిపెట్టడం జరిగిందని యిందులో చరిత్రను వక్రీకరించడం జరిగిందన్న ఆరోపణలు వచ్చిన దృష్ట్యా అందులోని వస్తువులను వెలికితీసి జనతా ప్రభుత్వం పరిశీలించదలచిందని చెప్పారు

స్వార్థపరులు

లోకసభ ఎన్నికల అనంతరం సాధించుకొన్న "రెండవ స్వాతంత్ర్యాన్ని" విచ్ఛిన్నం చేసేందుకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీని బలపరచడం ద్వారా ప్రయత్నిస్తున్న కొన్ని స్వార్థపరశక్తుల గుత్తపరిశ్రమల పట్ల అప్రమత్తతతో వుండాలని శ్రీ చుందర్ హెచ్చరించారు. ఖమ్మంపట్నంలో జనతాపార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు

అంతరిక్ష శాఖ
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
టెండర్ నోటీసు

నెం సి ఇ డి/ఎ యస్ ఇ/71/77 78

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, అంతరిక్షశాఖ శ్రీహరికోట, నెల్లూరు ఆంధ్రప్రదేశ్, వారు దక్షిణ సరిహద్దులో సెక్యూరిటీ పోస్టు నిర్మాణానికి ఇటువంటి పనుల అనుభవంగల అంతరిక్ష శాఖ లేక సి పి డబ్ల్యు డి యం ఇ యస్ రాష్ట్ర పి డబ్ల్యు డి రైల్వేలు మొదలైన శాఖలలో తగిన తరగతిలో రిజిష్టర్ చేసుకున్న కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లను భారత రాష్ట్రపతి తరపున కోరుతున్నారు. టెండర్లను 2 9-77 మధ్యాహ్నం 2 30 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు టెండర్లు తెరవబడును అం.వి రు 1 80 000/ ఇ. యం డి. రు. 5 000/-

కాల పరిమితి : ఆరు నెలలు

సదరు టెండర్ డాక్యుమెంట్లను 1 9 77 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 10నుండి సాయంత్రం 4 గంటల వరకు రు 4/-లు, మరియు అమ్మకపన్ను చెల్లించిపొందవచ్చును అప్లికేషన్ టెండరుదార్లు టెండరుడాక్యుమెంట్ల కొరకు దరఖాస్తుతోబాటు పైన పేర్కొన్న స్వభావంగల పని నిర్వహించటానికి సాంకేతిక విజ్ఞాన సామర్థ్యాన్ని తెలియచేసే రుజువును కూడ సమకూర్చాలి.

davp 643(76)/77.

సెక్సు హాస్పటల్

దుర్బలులకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రదించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P)

మూత్రవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

టెలివిజన్ ఉచితం

మా పాప్యులారిటీ స్కీముద్వారా టెలివిజన్ అరవయిలు ట్రాన్సిస్టర్ వాచి మరియు ఆకర్షణీయమైన చీరలు ఉచితంగాను మరియు [illegible] ధరలకు పొందండి. వివరాలకు తెల్లకాగితంపై మీ పేరు పూర్తి చిరునామా హిందీ లేక ఇంగ్లీషులో పంపండి లావాదేవీలన్నీ సంస్థ పద్ధతులలోనే ఫెడరల్ చేయబడును ప్రమోటర్ల నిర్ణయమే చివరిది మరియు అన్నింటిరిరా కట్టుబడ్డమైనది.

ఉత్తరం వచ్చుటకు ఆఖరు 10 9-77 చివరి తేది.
మొదట చేరిన లెటరుకు రు 100/ బహుమతి

The Advertisement Manager
BRISTOL SALES
2699, Churiwalan, DELHI-110006.

Books from USSR! Latest Arrivals!

SCIENCE AND TECHNICAL BOOKS

1.	Fundamentals of Electrical Safety	V. Manoilov	7-80
2	Machine Tools	N Chernov	10-50
3	Electronic Structure of Metals	N. B, Brandt, S M Chudinov	8-75
4	Photometric Analysis	A K Babko, A. T Pilipenko	11-50
5.	Engineering – Thermodynamics	V. A. Kirillin, & Others	18-00
6.	Sharpening of Cutting Tools	S. Popov & Others	8-50
7.	Dust Collection and Gas Cleaning	G. Gordon, I. Peisakhov	8-75
8.	Erection and Operation of Metallurgical Plant	N Kasatkin	11-00
9.	Osteochondrosis of the Spine	G. S. Yumashev, M. E. Furman	15-00
10	This Fascinating Astronomy	V. Komarov	4-50
11	Accelarators of the Future	V. P Sarantsev	1-25
12.	Fnndamentals of Machine Design Vol I	P. Orlov	6-00
13.	,, ,, Vol II	,,	6-00
14.	Organic Chemistry	B Pavlov	17-00
15	Problems of Wave Optics	S E. Frish	1-50
16.	Fundamentals of Radio	N Izyumov	16-00
17.	Fundamentals of Radio	I Zherebtsov	12-00
18.	Radio Circuits and Signals	I Gonorovsky	13-20
19.	Physical Principles of Micro Electronics	G Yepifanov	7-50
20	Electronics	I Zherebtsov	7-50
21.	Measurements in Television Channels	M Krivosheev	6-40

Visalaandhra Publishing House
Chandram buildings
Vijayawada-520004.
Visalaandhra Book House
Vijayawada, Hyderabad, Visakhapatnam, Tirupati, Warangal, Anantapuram.

పిల్లలాగానే పైర్లు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైర్లకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.

మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17.17.17, విజయ్ 14.28.14, విజయ్ 24.24.0.

ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయబడుతున్నాయి. విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

పౌరహక్కుల కోసం హరిజనులు ఉద్యమించకతప్పదు!

లోక్‌సభలో శ్రీ గోవిందన్‌నాయర్ ప్రసంగం

హరిజనులపై కొనసాగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి సత్వరమే గట్టిచర్యలు తీసుకోక పోతేను రాజ్యాంగం మేరకు వారికి లభిస్తున్నహక్కులను అనుభవించక పోతేను అమెరికాలో మాదిరి ఇక్కడి హరిజనులు పౌరహక్కుల కోసం ఉద్యమించక తప్పదని లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ గోవిందన్ నాయర్ హెచ్చరించారు.

ఈనెల 6 వ తేదీన షెడ్యూల్ కులాల జాతుల కమిషనర్ నివేదికపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పైవిధంగా హెచ్చరించారు.

[ఈ ప్రసంగ భాగాలు కొంత వార్తగా యిదివరకిచ్చాం సం॥]

హరిజనులపై జరిగిన అత్యాచారాలపై ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ వగైరా రాష్ట్రాలలో హరిజనులకు వ్యతిరేకంగా కొనసాగుతున్న సాంఘికబహిష్కృతి, గృహదహనాలు, పొలాలు పీకివేయడాలు సజీవ దహనాలు కాల్చిచంపడాలు వగైరా [illegible] వగైరా అత్యాచారాలను ఆయన ఉటంకించారు.

శ్రీ గోవిందన్‌నాయర్ ఇంకా యిలా ప్రసంగించారు.

పోలీసుల సమ్మతితోనూ ఒక్కొక్కప్పుడు స్వయంగా పోలీసుల సహాయ సహకారాలతోను సాంఘికంగా దాష్టీకం చెలాయిస్తున్న వర్గాలు హరిజనులపై అత్యాచారాల యుద్ధం కొనసాగిస్తున్నారు.

హరిజనులను వారు హత్య చేస్తున్నారు, సజీవ దహనం చేస్తున్నారు. వారి ఆస్తులను దౌర్జన్యంగా లాగేసుకుంటున్నారు. వారికి పనులు కూడా చూపించడం లేదు.

మనం ఈ నివేదికపై చర్చ ప్రారంభించాక ప్రైస్ చేస్తున్న ఇంకా వార్తలెన్నో మన పత్రికల్లో వచ్చాయి. ఈనాడు హరిజనుల సమస్య గుణాత్మకమైన నూతనస్థాయికి చేరుకుంది.

హరిజనులు గిరిజనులు ఈ దేశ జనాభాలో దాదాపు నాలుగింట ఒకవంతు ఉన్నారన్న విషయాన్ని యీ సభకు గుర్తు చేస్తున్నాను. ఈశాన్య దిశనుండి మహారాష్ట్రమంతా ఒక్క ద్వీపాల దాకా గిరిజన జనాభా ఉంది. అయితే మొత్తం జనాభాలో నాలుగింట ఒకవంతు జనాభావల్ల మార్పు [illegible]?

ఈశాన్యం, నాగాలాండ్, మేఘాలయ మిజోరాంలకు చెందిన సభ్యుల ప్రసంగాలు వింటున్నాం. ఈ ప్రాంతాల గురించి చర్చించుకుంటున్నప్పుడు ఈ ప్రాంతాలతో మన సంబంధాలు మరింత అవ్యాన్నమైన విషయం మనకు తెలుసు. ఈ విషయమై మనం ఆత్మ విమర్శనా వైఖరితో వ్యవహరించాలి.

వేల మైళ్ళ దూరం నుంచి అనేక క్రిస్టియన్ మత సంస్థలు అవి మెథడిస్ట్ మత సంస్థలు కావచ్చు, కాథలిక్ సంస్థలు కావచ్చు, మరొకటి కావచ్చు - ఇక్కడికి వచ్చి గ్రామాలలో నివసిస్తూ గ్రామ నివాసులతో కలిసి మెలసి వుంటున్నారు. ఆ సంస్థలు వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారిని ఆధునిక జీవన మార్గంలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. జాతీయ ప్రవంతిలో చేర్చడానికి హరిజనులకు గిరిజనులకు విజ్ఞప్తులు చేయడం తప్ప ఇలాటి కార్యక్రమాలు చేపట్టాలని సర్కారు చేస్తున్న యోగ్యత మనకుందా? ఈ విషయం చూసి నిజానికి మనం సిగ్గుపడాలా లేదా? బెల్జి సంఘాల అందరకూ తెలిసిందే అంత దారుణమైన సంఘటన అక్కడ జరిగినప్పుడు వాస్తవాలు కనుగొనడానికి అక్కడికి వెళ్ళాలని మనలో ఒక్కరమైనా అనుకున్నామా? వాస్తవాలు కనుగొనడానికి పరిశీలకవర్గాన్ని పంపాల్సింది, పార్లమెంటరీ వేదిక మాత్రమే.

దేశంలో జరిగే అన్ని అత్యాచారాలూ పాలకపార్టీ మూలంగానే జరుగుతున్నాయని నేననను. అయితే దేశంలో జరిగే అత్యాచారాల విషయమై చరణ్ సింగ్ రాష్ట్రాల హోం మంత్రులూ సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వుంది. అయితే దీన్ని పాలనాపరమయిన సమస్యగా మాత్రమేపరిగణించరాదు.

ఇప్పుడు జరుగుతున్న దాని స్వరూపమేమిటి, సాంఘికంగా దాష్టీకం చెలాయించేవర్గం, సవర్ణ హిందువు, భూస్వాములు పోలీసుల సహకారంతో నాలుగింట ఒకవంతు జనాభాను అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారు. కాబట్టి ఇది తీవ్రమైన సాంఘిక సమస్య అనక తప్పదు.

హరిజనులకు, షెడ్యూల్డు కులాల వారికీ రాజ్యాంగం మేరకు లభించాల్సిన హక్కులను ఆచరణలో ఫ్యూడల్ వర్గాలు యివ్వకుండా నిరాకరిస్తున్నాయి. కాబట్టి యిది తీవ్రమయిన రాజకీయ సమస్య.

వారికి పనులు, ఉద్యోగాలు ఇవ్వడంలేదు కాబట్టి ఇది ఆర్థిక సమస్య కూడా, నాలుగింట ఒకవంతు జనాభా చెందిన భూమిని లాగేసుకున్నారు. వారిని హింసాకాండకు గురిచేశారు. కాబట్టి దీనిని జాతీయ సమస్యగా పరిగణించాలి.

జాతీయ సమస్య

1920 దశకంలో అప్పుడు ఇలాటి పరిస్థితి తలెత్తిన విషయం నాకు గుర్తొస్తున్నది. ఆ సమయంలో స్వాతంత్ర్యోద్యమం వెనుకబడిన వర్గాల ప్రజలను బాగా ప్రోత్సహించింది. అప్పుడు మన సమాజంలోని వెనుకబడిన వర్గాలు తమ హక్కులకోసం పోరాడం ప్రారంభించారు. సవర్ణ హిందువులు, సాంఘికంగా పలుకుబడిగల వారూ దానిని అణచి వేయడానికి ప్రయత్నించారు.

అప్పుడు కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో అస్పృశ్యతా సమస్య తలెత్తింది. దానిని జాతీయ సమస్యగా పరిగణించారు. నేనప్పటికింకా విద్యార్థినైనప్పటికీ దేవాలయ ప్రవేశం కోసం జరుగుతున్న పోరాటాన్ని బలపరచడానికి అకాలీలు అనంతర్యాంగా ముందుకొచ్చిన విషయం నాకిప్పటికీ బాగా గుర్తు.

హరిజనుల గౌరవ ప్రతిష్ఠలు పెంచడానికి గాంధీజీ జరిపిన చారిత్రాత్మక పర్యటనం విషయం మీకు తెలిసిందే. హరిజన అన్న పేరు కొత్తగా ప్రతిపాదించింది కూడా ఆయనే. వారిని ఉద్ధరించడానికి గాంధీజీ చేసిన సేవల గురించి మీకు తెలియచెప్పే ఉద్దేశం నాకు లేదు.

అయితే స్వాతంత్ర్యానంతరం జరిగిందేమిటంటే హరిజనులను మీరు పట్టించుకోకుండా వదిలేశారు.

ఇప్పుడు ఇక్కడకూడా మీరు హరిజనుల సమస్యలపై మాట్లాడుతున్నప్పుడు వాటిని కేవలం హరిజనుల సమస్యలుగానే పరిగణిస్తున్నాం. ఆ పరిస్థితి ఇప్పుడు మారాలి. కేవలం రాజ్యాంగంలో వున్న సౌకర్యాలను, హక్కులను వారికి అనుమతించండి, వారికి వ్యతిరేకంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపాలి.

నేను సందర్భంగా ఈ సభకు వినయంగా ఈ క్రింది సూచన చేస్తున్నాను.

అన్ని పార్టీల ప్రాతినిధ్యం గల పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ హరిజనులపై అత్యాచారాలు జరిగిన ప్రదేశాలకు వెళ్ళి హరిజనులలో విశ్వాసం, భయాలను తొలగించాలి. ప్రజల సహకారంతో ఆ ప్రాంతాల్లో మామూలు పరిస్థితిని నెలకొల్పాలి.

పౌరహక్కుల ఉద్యమం ప్రభవించక తప్పదు

మనం ఈ పని చేయలేకపోతేను పరిష్కార చర్యలు వెంటనే తీసుకోకపోతేను అమెరికాలో మాదిరి యిక్కడ కూడా పౌరహక్కుల ఉద్యమం రాక తప్పదు. అలాటి ఉద్యమం రావాలనుకుంటారా? లేక నివారించదలుచుకుంటారా? నివారించదలుచుకుంటే శిక్షణా చర్యలు తీసుకోవాలి. అలా అయితేనే పరిస్థితిలో మార్పును ప్రవేశపెట్టగలం.

అంతర్జాతీయ వేదికల వద్దకు వెళ్ళి దక్షిణాఫ్రికా, రొడీషియా లేక అమెరికా వ్యవహారాలు చూస్తే అక్కడి జాతివివక్షత పట్ల సహజంగా ఆగ్రహం కలుగుతుంది. మన గ్రామాలలో జరుగుతున్న ఘటనలవల్ల మనం సిగ్గుపడొద్దూ?

అందుచేత నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే - ఈ సమస్యను పార్లమెంటు తీవ్రంగా పరిగణించి ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీ ఆయా ప్రాంతాలకు వెళ్ళి వాస్తవాలను గుర్తించి ఈ సభకు పరిష్కార చర్యలను సూచించాలి.



పనికొచ్చే ముచ్చట

అనుకున్నంతా అయింది. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ గారికి అలక వచ్చింది. బోలెడు జబ్బుతో తీసుకుంటున్నా రక్తశుద్ధికోసం డయాలిసిస్ చేయించుకోవాల్సిన తేదీలు కెలెండర్లో ప్రతినెలా నాలుగైదు చుక్కపెట్టుకుని దూరన్నట్టు డాక్టర్లు చూపిస్తున్నా యెలాగో అలవాటుపడి కాసేపు వేదికమీద, కాసేపు వైద్యం గదిలోకి వెళుతూ జనతా పార్టీ ప్రభుత్వాన్ని గద్దెమీద కూర్చోపెట్టినందుకు కృతజ్ఞతగానైనా తన సలహా తీసుకోకుండానే పదవుల బాధ్యతలు పరిపాలన చేస్తున్నారంటే మరి కొంచెం కష్టంగావుంటుందా? వుంటుంది కాని పాపం అలాంటి అలక మర్యాద తక్కువైందని భావించే ఆశ ఇదుచుంటే అల్లాక్కే వుంటుందంటే వద్దను పోవచ్చునుగాని [illegible] ముసలిలాగా, సంకెళ్ళలో వున్న భారత్ మాతని విడిపించడం కోసమే, తనన్నుచేస్తున్న మహావీరుడని భావించే లోక్ నాయక్‌కు కూడా వుంటుందంటే వినడానికి యెబ్బెలా వుంటుంది. వేదాంతులే విడిగితే యింకా 'నాది' అనే భావం పోవలేదంటారేమో ఎంత రక్తశుద్ధి చేయించుకున్నా పోవనిది యీ 'కాంక్ష'!

జనతాపార్టీ అసెంబ్లీ ఎన్నికలప్పుడు అధికారికంగా అభ్యర్థుల్ని యెంపిక చేసుకోలేని రొంపిలో కూరుకుపోయి నామినేషన్లు వేసే సుముహూర్తం ఉరుములు పిడుగుల మీద వచ్చేస్తూంటే సరే వరదా వున్న వాళ్ళంతా మంగళ స్నానాల పట్టుకు మంచోండి అంటె నామినేషన్లువేసెయ్యండి ఉపసంహరించుకునే గడువులోపల యెవరు అసలు అభ్యర్థో తేలుస్తాం అప్పుడు చూసుకోవచ్చుని స్టాండింగ్ ఆర్డర్ ఒకటి జారీచేసి లిస్టు తయారు చేయడానికి ఒక కమిటీ ఒకసారి సూత్రం పట్టుకున్నందుకు ప్రతివాడికీ సీటు పెళ్ళికూతురు మెడ వంచుకుని తన కోసమే సిద్ధంగా వున్నట్టు భావన కలిగి అందరికి మొరాయించి మేత కూర్చుంటే అసెంబ్లీ అభ్యర్థుల అరారు సీకలపై కూర్చుంది. "ఏమీ యిది స్వామీ" అని జె పి గారిని లండన్‌లో పత్రికలవాళ్లు పట్టుకుని అడిగితే "భారత దేశంలో ప్రజాస్వామ్యం యింకా అపరిపక్వ దశలో వుందని తెలుస్తోందని" ఆ పీట్ల సిగపట్ల సంరంభాన్ని సినాయ్ పర్వతంమీదనుంచున్న మోసెస్‌లా బోధ పెట్టి చెప్పాడాయన. నిజమే మరి అనాడు తన మాట అంతా వింటున్నారు కాబట్టి సిద్ధుడైన రాజగురువులా చెప్పగలిగాడు.

కాని మళ్ళీ గేట్ వే ఆఫ్ ఇండియా దాటి బొంబాయిలో అడుగు పెట్టినదాది తనమాట వినడం లేదని కొంచెం కొంచెంగా తెలుసుకుని అందరికి తన సలహా పొందడం లేదని పత్రికల వాళ్ళ ప్రశ్నలకి సమాధానంగానైనా చెబితే పవర్‌లోకి పట్టాభిషిక్తులు కావడానికి చాలా సాయం చేసిన ముసలాయనకి కినుక వచ్చిందని పసుదాయిద్దామని పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌గారు హుటాహుటిన వెళ్ళారు. ప్రధానమంత్రిగారు కూడా తాను ఆ దారిన వెళ్ళేటప్పుడు రాజపురోహితుల్ని సందర్శించి వెడదామని కార్యక్రమం వేసుకున్నారు. స్థానికంగా వున్న ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌గారు అప్పుడే వెళ్ళి ఆమాట కాస్త మెత్తని ఆయన నాలుగోసారి ఆయన చెప్పిన కలవడం] గంటన్నరసేపు మాట్లాడారు.

ఇంత అయ్యాక లోక్‌నాయకులు మళ్ళీ తమ రాజగురుత్వం జ్ఞప్తికి వచ్చినట్టుంది. యింకో ప్రకటన యిచ్చారు. ప్రభుత్వంలోనివారు నన్ను సంప్రదించడంలేదని నాకు కష్టంగావున్నట్టు పత్రికలవాళ్ళు రాశారు. అసలు విషయం పత్రికలవాళ్లు అర్థమూను నన్ను ప్రభుత్వం కేంద్రంలోగాని రాష్ట్రంలోగాని మీ సలహామేరకు నడుచుకుంటుందా అని అడుగుతారు. దానికి నేను లేదని అంటాను. అంత మాత్రంచేత నాకు కష్టం కలిగించినట్టున్నారు. అయినా నా సలహా మేరకు ప్రభుత్వం నడవాలంటే నేనెవర్ని? అంటే జనతాపార్టీ సభ్యుడ్ని కూడా కాను. ఒక మామూలు "పౌరుణ్ణి" అంటూ మళ్ళీ చెప్పారు. పత్రికలవాళ్లు మొదట అడిగినపుడే యీ "సామాన్య పౌరుణ్ణి" మాటయెందుకు జె పి గారు అనలేదంటె కారణం సుబోధకమే గదా! ముందు నామాట వింటంలేదని అనాలి అపుడు అయ్యోపాపమని పోవడమేమిటనివాళ్లు పరిగెత్తుకురావాలి అపుడు "ఆర్డినరీ మనిషిని నేను" అంటూ తమ ఎక్స్‌ట్రార్డినరీ 'మనిషిత్వం' విలువకోవాలి! అదీ రాజకీయం.

కాని పాపం ఎప్పుడూ ఎవరూ తన మాట వినని సామాన్య ఓటరు యిచతలే ఉన్నారు. ధరలు పెరుగుతున్నాయన్నా అశాంతి ఎక్కువవుతోందన్నా ప్రభుత్వం అన్నమాటవినిపెట్టుకోవడం లేదన్నా ఏమన్నా తమ కష్టపడుతూ అన్న మాట అసలు వినేవాళ్ళే లేరు. 'నా మాట వినట లేదని' విలంగా యిరసు కవ పెట్టుకున్నా అక్కడ వాళ్ళకు పట్టదు. చెప్పి చెప్పి విసుగెత్తి ఆఖరికి మాటలతోగాక ఓటుతో తనపని నెరవేరేటట్టు చేసుకుంటాడు 'మామూలు మనిషి'. ఒక పత్రిక సంపాదకీయంలో రాసినట్టు సామాన్య పౌరుడు అసలు సంగతి తెల్సుకునేదాకానే ప్రభుత్వాలు నెగ్గుకు వస్తాయి. యిప్పుడు మళ్ళీ తన మాట వింటానికి వస్తున్న వాళ్ళకి జె పి గారు ఈ విషయం చెబితే మళ్ళీ 'పవిత్ర' పగ్గం ఆయన కొంతకాలం దాగుంటుంది.

తెరమరుగైనచరిత్రను మనముందుంచే నాణెసంపద

వరంగల్ కోట శిథిలాలు, శిల్ప కళా ఖండాలు, ముఖ్యంగా రామప్పగుడి దేవగిరి, గోల్కొండ కోటలు, అజంతా గుహలు ఎల్లోరా హాళీబీడు శిల్పాలు, శ్రవణ బెళగొళ మహోన్నత జైన విగ్రహం. ఇలా వివిధ ప్రాంతాలలో ప్రాచీన శిల్ప, చిత్ర కళాసంపదని, మహానిర్మాణాలను చూస్తూ వుంటే అనాటి శిల్ప చిత్రకళా ఖండాల సృష్టి వాస్తునైపుణ్యం. ప్రజలలోని అంతర్యాలు ఈ నాటికి చాలా భాగం అంతుపట్టని విశేషాలుగా, ఆశ్చర్యార్థకాలుగానే వుండిపోయాయి అంటారు కళాకారులు. ఇంజనీర్లు వాటిని తిలకించినపుడు ఎన్నో శతాబ్దాల వెనుకకి వెళ్ళి ఆ నాటి సమాజంలో నివసిస్తున్నామా అనిపించి ఏవో తెలియని భావాలు ముప్పిరిగొంటాయి.

ఎప్పుడైనా ప్రాచీన నాణేలు రాగి శాసనాలు శిలా శాసనాలు కనిపించినపుడు ఆ నాటి సాంఘిక రాజకీయ చరిత మన కళ్ళముందు [illegible]ంది, శిలా శిల్పాలు చిత్రకళా [illegible] చరిత్రలో అక్కడ అలానే వుండి మనకి దర్శనమిస్తాయి.

కాని ప్రాచీన నాణేలు శాసనాలు, అనాటి పనిముట్లు సేకరించడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నవని.

అలాటి ఆసక్తి, దీక్షతో తన ఆసక్తికి భిన్నమైన అటవీశాఖలో పనిచేస్తూ ఎన్నో సంవత్సరాల నాటి ప్రాచీన నాణేలను సేకరించి వాటిని భద్రపరిచి గత కాలాన్ని మన కళ్ళముందర సాక్షాత్కరింపచేస్తాడు శ్రీ పేరిచర్ల సూర్యనారాయణరాజు.

తాను సేకరించిన 8 ఆల్బమ్‌ల ప్రాచీన నాణే సంపదను తన ఖాళీ కాలంలో వివిధ కళాశాలల [illegible] బహుమతులు, సర్టిఫికెట్లు ఆల్బమ్‌లు ప్రదర్శించి వ్యాపకంగా వివిధ కళాశాలల పోటోలు ఆల్బమ్‌లు మనముందర పెడతాడు. వీటి సేకరణలో శ్రీ రాజు పడిన శ్రమ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

మొదటగా ప్రాచీన నాణే మొదటిఆల్బం తెరిచాము. ఒక్కసారిగా క్రీ॥ పూ 300 సంవత్సరంలోకి వెళ్ళినట్లవుతుంది, క్రీ॥ పూ॥ 300 సంవత్సరాల నాటి శాతవాహనులు, శాతవాహనుల సమకాలికులు మహారథికి చెందిన పలువాయికుర నాణేలు అనాటిరోమన్ నాణేలూ ఆల్బమ్‌లో దర్శనమిస్తాయి. అక్కడనుండి వరుసగా గాంధార, కుషాను, ఇక్ష్వాకు, సాలంకాయన, విష్ణుకుండిన కళింగ చోళ, కదంబ, తుగ్లక్, బహమని, మొఘల్, మరాటీ [శివాజీ], విజయనగరం, ట్రివ్యాండ్రమ్ మొనాయిరవారి నాణేలు, ఇండ్‌షాహి, బీదర్‌కి చెందిన నిజాం షాహి, ఆదిల్ షాహి గోల్కొండ కుతుబ్‌షాహి, అసఫ్‌జాహీల నాణేలు, బ్రిటిష్‌వారి రాక అనంతరపు భారతదేశ సంస్థానాల బహవల్‌పూర్, బరోడా, టోంక్, గుజరాత్ జునాగఢ్, గ్వాలియర్, జాన్‌పూర్, రాజస్థాన్, తిరువాన్‌కూర్, హైదరాబాదులకి చెందిన నాణేలు, భారతదేశాన్నాక్రమించిన పోర్చుగీసు, ఫ్రెంచి, డచ్చి, ఈస్ట్ ఇండియా కంపెనీ నాణేలు బ్రిటిష్ ప్రత్యక్ష పరిపాలనా కాలానికిచెందిన విక్టోరియానుండి ఆరవ జార్జి రాజు వరకు వివిధ నాణేలు. ఆజాద్ హింద్ నాణేలు, స్వతంత్ర భారతంలోని వివిధ నాణేలు 19, 20 శతాబ్దాలకి చెందిన ఆఫ్రికా, అమెరికా ఆసియా యితర ప్రాంతాలకుచెందిన గుర్తుపట్టిన 500 నాణేలు గుర్తుపట్టని 100 నాణేలు కనిపిస్తాయి.

శ్రీ పేరిచర్ల
సూర్యనారాయణరాజు

శ్రీ సూర్యనారాయణరాజు చేసేది ఫారెస్టు శాఖ ఉద్యోగమైనా ఇంత అపురూప ప్రాచీన ఆధునిక నాణే సంపదని ఎలా సేకరించగలిగారు! ఎన్నో వ్యయప్రయాసలకు లోనైనాడు. ఒక వ్యక్తిగా ఈ అపురూప నాణేల సేకరణ సాధ్యమా అన్న ఆశ్చర్యం కలుగక మానదు.

శ్రీ సూర్యనారాయణరాజు మొదటిసారిగా 1949 లో అయిన 16 వ యేట బ్రిటిష్ కాలానికి చెందిన పాత 48 అణాల నాణేలను చూడడం తటస్థించింది. ఆ నాణేలు అతనిని ప్రేరేపించాయి నాణేల సేకరణకు. అంతే క్రమంగా క్రీ॥ పూ॥ 300సంవత్సరాల ప్రాంతానికి కాలగర్భంలోకి ప్రయాణం కట్టాడు. ఏమాత్రం విరామం లేకుండా నాణేల సేకరణ చేశాడు. అతని ఆసక్తికి ఇంకా సన్నగిల్లలేదు. ఇంకా ఏవో నాణేల సేకరించాలనే తపనతో ఆసక్తితో వున్నాడు.

శ్రీ రాజు 1933 లో తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జన్మించారు. వీరి తాత, తండ్రులది విశాఖజిల్లా వేంపాడు, తుని. కాకినాడలో హైస్కూలు, కళాశాల విద్యను కొనసాగించాడు.

శ్రీ రెడ్డిశేషులు వృద్ధ చరిత్ర పరిశోధకులు శ్రీ రాళ్ళబండి సుబ్బారావుతో 20 సంవత్సరాల పరిచయంవుంది. ప్రసిద్ధచరిత్రకారుడు కీ॥ శే॥ మారేమండ రామారావుతో సహా ఇండియన్ హిస్టరీ కాంగ్రెసుకి వెళ్ళి అక్కడ తమ నాణాలను ప్రదర్శించి ప్రశంసలు పొందారు.

వరదా బ్రహ్మానందం

1960లో అలీగఢ్‌లో జరిగిన ఇండియన్ హిస్టరీ కాంగ్రెసుకి ఆంధ్ర ప్రతినిధిగా ఆంధ్రా హిస్టారికల్ రీసెర్చి సొసైటీ ప్రతినిధిగా వెళ్ళారు.

శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, పుట్టపర్తి శ్రీనివాసాచారి, కార్తికేయ శర్మ, రాయప్రోలు సుబ్రహ్మణ్యం శ్రీమతి రోణిలాటి ప్రసిద్ధ చారిత్రక పరిశోధకుల ప్రేమాభిమానాలకు పాత్రుడైనాడు. వీరి అపూర్వ కృషిని హిందు లాంటి పత్రికలు కూడా ఎంతో ప్రశంసించాయి.

విశాఖ జిల్లా పెద్ద ఉప్పలం అనే గ్రామం వద్ద బ్రహ్మలింగేశ్వరస్వామి కొండమీద వేల సంవత్సరాల క్రితపు కొత్త రాతియుగం నాటి రాతి పనిముట్లు కుండ పెంకులు, షట్టి నగలు, ఒకటి, రెండు శతాబ్దాల నాటి గాజులు, సేకరించి కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్ వారికి బహూకరించారు.

విశాఖజిల్లా రాకానిమెట్టలో దొరికిన క్రీ॥ పూ॥ ఒకటి రెండు శతాబ్దాలనాటి పెద్ద ఇటుకలు, పూసలు, కుండలు, కుండ పెంకులు రెక్కలు శిలల సత్త గల్లలు, రోమన్ సామ్రాజ్యానికి చెందిన అగస్టస్, మరి గురువు (టిబెరియస్)ల వెండి నాణేలూ, టెట్రాకమ్ పెన్నీ అనే నాణేన్ని, యలమంచిలి తాలూకా గుడివాడలో దొరికిన క్రీ॥ శ॥ 635 కి చెందిన సర్వసిద్ధి విష్ణువర్ధనుని 3 రాగిశాసనాలు, రాళ్ళబండి సుబ్బారావు చారిత్రక పరిశోధక సంస్థకి బహూకరించారు.

విచిత్రమైన శిలా శిల్పం

శ్రీ రాజు దగ్గరనుండి రెండు అంగుళాల పొడవు, అరంగుళం మందంగల చిత్రమైన శిలా ఖండం వుంది.

జేగురు, తెలుపు రంగులున్న శిల, ఆ శిల ఎన్నో వేలసంవత్సరాలనాటిదని నిర్ధారణ చేశారు.

విశాఖజిల్లా రాకాని మెట్టలో రోమన్ నాణేలు దొరకడంచూస్తే రోమనులవ్యాపారం కేవలం మోటుపల్లి, అమరావతి, ధాన్యకటకం ప్రాంతాలలోనే కాక, విశాఖజిల్లా సముద్రతీర ప్రాంతాలలో గూడా సాగినట్లు స్పష్టమౌతుంది.

వీరి నాణేలను 8 ఆల్బంలలో ఆధునికమైయిన క్రమ పద్ధతిలో భద్రపరిచారు. వరుసగా ఆల్బంలలోని నాణేలను చూస్తూవుంటే 2400 సంవత్సరాల గతంలోకి వెళ్ళి ప్రస్తుత కాలానికివచ్చి వివిధ దేశాలను సందర్శిస్తూన్నామా అనిపిస్తుంది.

వీరి నాణేల సేకరణకి ప్రభుత్వం సహకరిస్తే అమూల్యమైన చారిత్రక సంపదని సేకరించి భావితరాల వారికి మరింతగా చారిత్రక అవగాహన కావడానికి తోడ్పడగలరు. మన ప్రభుత్వం అలాటి సహకారం ఇలాటి వారికి అందచేస్తుందా?

ఏమైనా శ్రీ సూర్యనారాయణ ఒకవ్యక్తిగా నాణేల సేకరణకి చేసిన కృషి అనన్యమైంది అపురూపమైంది. ఇంత అపూర్వమైన సంపదని సేకరించిన శ్రీ రాజుకి చారిత్రక పరిశోధకులు నిజంగా ఋణపడి వున్నారంటే అతిశయోక్తి కాదు. ఆయన సేకరణ భావితరాల చారిత్రక పరిశోధకులకు పెన్నిధి అన్నది నిజం.



2 వ బొమ్మ

1 సాలంకాయనుల కాలం(క్రీ పూ 4-5 శతాబ్దాలు) నాటి నాణెం ముందువైపు
2 మహమ్మద్ బీన్ తుగ్లక్ 1193-1206 క్రీ. శ.
3 మాల్వా 1468-1500
4 ముస్లిం నాణేలు (కాలం తెలియదు)



రెండవ బొమ్మ నాణేల వెనక వైపు

1 వ బొమ్మ



(1) కుషాణుల నాణెం ముందువైపు
(2 విష్ణుకుండినుల నాణెం ముందువైపు
(3) ఇక్ష్వాకుల నాణెం ముందువైపు
(4) శాతవాహనుల నాణెం ముందువైపు



1 వ బొమ్మ నాణేముల వెనక వైపు

సైకిల్ భక్షకుడు

పారిస్ ఆగస్టు 20

సైకిళ్ళ ఎత్తుకు పోయేవాళ్ళ గురించి విన్నాంగాని సైకిళ్ళను కరకరా నమిలి మింగి తినేవాళ్ళ గురించి వినలేదు. కాని ప్రపంచంలో అలాంటి మనిషి ఒకరు వున్నారు. మొన్న పారిస్‌లో జరిగిన పోటీల్లో బయట పడింది. ఆ వ్యక్తిపేరు జాక్విస్ లొట్టి. కాని అందరూ అతన్ని 'సర్వభక్షకుడు' అని పిలుస్తారు. ఇతగాడు అందరి సమక్షంలో తన సైకిల్‌ను ఏ భాగానికి ఆ భాగం విప్పేసి భక్షించడం మొదలు పెట్టాడు. స్పూన్, ఫోర్కులా ఆయన చేతిలో రంపం, పట్టకారు, ఆకురాయి వున్నాయి. ముక్కలు ముక్కలు చేస్తూ సైకిల్ అంతా మింగడానికి రెండు వారాలు పట్టింది. తనకు అత్యంత ప్రీతిపాత్రమైన భాగాన్ని చివరికంటా దాచుకున్నాడు. అదేమిటో తెలుసా? సైకిల్ చైన్. చైను గ్రీసుతో తినడానికి ఎంత రుచిగా వుంటుందో తెలుసా? అన్నాట్ట. అయ్యా! అదీ సంగతి! అనక మీ సైకిల్ కనపడకపోతే ఎవరో మింగేశారనే నిర్ధారించుకోండి.

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

ఫ్యాక్టరీలో ఫౌండ్రీలోపడి నలిగే పది పద్నాల్గేడుల బాలల్లారా!

"లాటరీ టిక్కెట్ రూపాయికొనండి సార్! సార్! సార్!" దీనంగా అర్థించే ఆ కంఠం వయసు పన్నెండు.

"బూట్ పాలిష్ చేయించుకుంటారా సార్! సార్! సార్!" అతిదీనంగా అడిగే ఆ కంఠం వయసు పదమూడుకు మించదు.

"ఢిల్లీలో వరదలు జనతాలో కుమ్ములాటలు వార్తాపత్రిక కొనండి సార్! సార్! సార్!" అరిచేవాడే ఆ కంఠం వయసు మహా అయితే పద్నాలుగు.

ఇండియాలో ఏ నగరం, ఏ పట్నం చూసినా మామూలుగానే కనిపించే దృశ్యాలివి. హాయిగా స్కూళ్ళలో బెంచీలపై కూచుని శ్రద్ధగా చదువుకోవాల్సిన వయసులో పొట్ట కూటి కోసం వీధుల వెంట దీనంగా శరీర శ్రమను అమ్ముకుంటున్న కుర్రాళ్లు! సాయంత్రం కాగానే జాలీగా మైదానంలో ఏవో ఆటలు ఆడుకోవాల్సిన వయసులో జీవితంలో కుస్తీపడుతున్న కుర్రాళ్లు ఇంత చిన్న వయసులోనే జీవన భారం మోస్తున్న ఆ కుర్రాళ్ళను చూస్తే బాధకలుగుతుంది.

భారతదేశంలో పిల్లలతో పని చేయించడం ఏదో అక్కడా ఇక్కడా అరుదుగా జరుగుతున్నది కాదు. దేశం నలుమూలలా పల్లెటూళ్ళలో పట్టణాలలో ప్రాణం వున్న ప్రతిచోటా ఈ దారుణం జరిగిపోతూనే వుంది.

బాల్యంలోనే ఏదో ఒక పని చేయక తప్పని పరిస్థితిని ఎదుర్కొంటున్న బాలల సంఖ్య దేశంలో దాదాపు కోటి 10 లక్షల దాకా వుంది అంటే దీన్ని నిర్లక్ష్యంతంగా సామాజిక సమస్యగా ఆమకట్టొచ్చు. కొంత మందేమో పోషించే తల్లిదండ్రులు లేక అనాథలుగా పని చేయవలసివస్తోంది. మరి కొంతమందేమో తల్లిదండ్రులు సంపాయించే ఆదాయాలు చాలక, వేడివేళ్ళకు వడ్డీళ్ళతోడులాగా, సాయంత్రమయ్యేసరికి అంతో ఇంతో సంపాయించాల్సిన స్థితిలో వున్నారు. మరికొంతమందేమో సంఘ వ్యతిరేకశక్తుల చేతిలోపడి స్మగ్లింగ్ అడుక్కోవడం జేబులు కొట్టడం వగైరా పనులు చేయవలసివస్తున్నది.

మొత్తానికి బాల కార్మికులలో ఎక్కువమంది వున్న వాళ్ళ ఇళ్ళలో పనిచేస్తున్న వారే అని సర్వేలు తెలుపుతున్నాయి.

సాధారణంగా కసవూడ్చడం బిడ్డల తడడం, అంట్లు తోమటంలాంటి పనులు వీరి నిత్యకృత్యాలు. ఒక్క ఢిల్లీ పట్టణంలోనే ఇలా ఇళ్ళల్లో పనిచేస్తున్న బాల కార్మికుల సంఖ్య దాదాపు 20 వేలు అందులో 5వేల మంది బాలికలు. ఇవి సర్వేకు అందిన లెక్కలు, సర్వేకు అందని లెక్కలు కూడా కొన్ని వుంటాయి కదా.

దేశంలో నూటికి 40 మందికిపైగా దుర్భర దారిద్ర్యంతో మునిగి తేలుతున్నట్లు సర్కారీ లెక్కలే తెలుపుతున్నాయి. దుర్భర దారిద్ర్యంలో వున్న కుటుంబాలు తమపిల్లల్ని బడికి పంపడం ఎలా సాధ్యం? పేదకుటుంబాలు అటువంటి మధ్యతరగతిలోని కింది పొరల్లోని వారుకూడా తమ పిల్లల్ని సకాలంగా స్కూలుకుపంపే స్థితిలోలేక ఒక వేళ పంపినా ఏ రెండు మూడేళ్ళో, ఎంత పంపిన పంపడం తర్వాత వాళ్ళకి పుస్తకాలు కొనలేక జీతాలు కట్టలేక వారిని మానిపించి జీవనసమరంలో దింపడం. జీవనసమరం అంటే వారితో ఏవో ఒక పని చేయిస్తూ అంతో ఇంతో ఆదాయం తీయించడం.

దేశంలోని బాల కార్మికుల పరిస్థితిపై చాలా సంస్థలు వ్యక్తులు గతంలో సర్వేలు జరిపారు. ఆ సర్వేలలో తేలిన అంశాలేమిటంటే (1) మొత్తంమీద పిల్లలు పల్లెల్లో కానీ పట్నాల్లోకానీ శ్రమకు పనిచేస్తున్నారు. 2 పల్లెప్రాంతాల్లో అయితే విత్తనం, కలుపుతీయడం వగైరా పనులు చేసే పెద్దలకు పిల్లలు సహాయపడుతుంటారు. సమయం మాట ఎలావున్నా వీళ్ళు చేసేది మాత్రం తేలికపనే. పోతే పట్నాల్లో పాకింగ్ పెయింటింగ్ ఫౌండరీలు పెద్ద వారికి పనిముట్లు అందించడం, రంగులు పులమడం వగైరా పనులు చేస్తూ వుంటారు. పెద్ద పెద్ద నగరాల్లో లాటరీ టికెట్లు, వార్తా పత్రికలు అమ్మేది కుర్రవాళ్లే.

వార్తా పత్రికలంటే ఒక విషయం గుర్తు కొస్తున్నది,

ఆ మధ్య సుప్రసిద్ధ రచయిత "శివం" ఒక మంచి కథ రాశాడు. కథ పేరు "పది పైసలు దాపులు" అనుకుంటా [illegible] పది పద్నాలుగేళ్ళ కుర్రాడు పొద్దున్నే

(మిగతా 5వ పేజీలో)

భారత స్వేచ్ఛా సమరానికి నూతన పటిమ ప్రసాదించిన పార్టీ!

స్వాతంత్ర్యపోరాటంలో కమ్యూనిస్టుల క్రియాశీలపాత్ర

శ్రీ హిరేన్ ముఖర్జీ

భారతదేశ విముక్తి పోరాటంలో మహత్తర అక్టోబరు విప్లవంతో ఉత్తేజం పొంది, నూతన పోరాటమార్గాల అన్వేషణకై భారత విప్లవ వీరులు కొనసాగించిన కృషి ఫలితంగానే భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించింది.

కమ్యూనిస్టు ఉద్యమం - గ్రీక్ పురాణాల్లో వర్ణించినట్లు జియస్ శిరస్సు నుండి సంపూర్ణంగా తయారై అవతరించిన మినర్వా వలెగాక చారిత్రక క్రమంలో ఎవరి అభ్యంతరాలను ఖాతరుచెయ్యకుండా ఆవిర్భవించింది: పూర్తి సముచిత రీతిలో, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా, భారత స్వాతంత్ర్య పోరాటం నూతన, గుణాత్మక భావాన్ని సంతరించుకుని, దోపిడీ రహిత, సోషలిస్టు సమాజానికి భిన్నంకాని స్వాతంత్ర్యాన్ని సముపార్జించాలని వక్కాణించింది.

చిన్న చిన్న రాజ్యాంగ సంస్కరణల ద్వారా, స్వాతంత్ర్యం కోసం భారతదేశం వ్యక్తంచేస్తున్నఆకాంక్షను జోకొట్టేందుకుగాను మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ నివేదిక (1918 లో భీతాహం వ్యక్తం చేస్తూ యిలా తెలిపింది:

"భారతదేశంలో రష్యాలో జరిగిన విప్లవాన్ని నిరంకుశ ప్రభుత్వంపై విజయంగా పరిగణిస్తున్నారు......భారత రాజకీయ వాంఛకు అది ప్రోత్సాహం కలగచేసింది.

"యుద్ధానంతరం యూరప్, మధ్యాసియాలోని వివిధ రంగాలనుండి తిరిగి వస్తున్న సైనికులద్వారా, ఎక్కడో దూర ప్రదేశంలో రష్యాలో జరిగిన ఘటనలను గ్రామాలలోని ప్రజలు వింటున్నారు. ఉత్తరభారత దేశంలోని, ప్రత్యేకించి పంజాబులోని అనేక గ్రామాలనుండి భారత సైన్యంలో అత్యధికభాగం రిక్రూట్ చెయ్యబడి, యుద్ధంలోను, టర్కిస్థాన్, ట్రాన్స్ కకేషియా, మధ్యాసియాలలో జరిగిన సైనిక కార్యకలాపాలలో భాగస్వామ్యం వహించారు. అందుచేత ఆ ప్రాంతాలలో యిది వాస్తవం."

మహాత్మా గాంధీ అద్భుతంగా నాయకత్వం వహించి నడిపిన [1919 22] భారత స్వాతంత్ర్య పోరాటం సంతరించుకున్న తొలి సామూహిక స్వరూపం. అమృతసర్‌లో [1919 ఏప్రిల్ 6 13 తేదీలలో] జరిగిన జలియన్ వాలాబాగ్ హత్యాకాండను బహిర్గతం చేస్తూ పంజాబులో జరిగిన ఘటనలు ప్రధానంగా దానివల్లనే జరిగాయి. ఒక నూతన వెల్లువగా మన పోరాటం మారిపోవడంతో ఆ పోరాటం మహాత్మాగాంధీ భావించిన అహింసాయుత శాసనోల్లంఘన, పరిధులకు పరిమితమై వుండదని అప్పటి ప్రభుత్వం భయపడింది: "బోల్షివిక్ పీడ" పట్ల సామ్రాజ్యవాదుల ఆత్రుతభయాన్ని వరపగా లాహోర్, పెషావరు కుట్ర కేసు విచారణ, ఇరవయ్యేళ్ళ కాలానికి ముందే. క్రియాశీలమైన దేశభక్తులను, రాజకీయరంగంలోకి కమ్యూనిస్టుపార్టీ ప్రవేశించడానికి ముందే, కమ్యూనిస్టు కుట్రదారులంటూ వేటాడడం తెలియజేస్తుంది.

భారతదేశంలో మారిపోయిన గాలులు వీస్తున్నాయి: ప్రగతిశీల, జాతీయవాది, లజపత్‌రాయ్, కలకత్తాలో గాంధీ శాసనోల్లంఘన తీర్మానాన్ని ఆమోదించిన ప్రత్యేక కాంగ్రెసు సమావేశానికి [సెప్టెంబరు 1920] వెళ్ళి అక్కడినుండి నేరుగా బొంబాయిలో జరుగుతున్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కు [1920 అక్టోబరులో స్థాపించబడింది] హాజరై, తన ఉపన్యాసంలో యిలా తెలియజేశారు:

"సామ్రాజ్యవాదం, సైనికవాదం రెండూ పెట్టుబడిదారీ విధానంయొక్క కవల పిల్లలు: అవి మూడు రూపాలుగావున్నా ఒకేఒకటిగావున్నా ఆ మూడురూపాలూ కలిగివుంటుంది"

మన స్వాతంత్ర్యోద్యమం విస్తృతం. తీవ్రతరం అవుతుందంటే దాని అర్థం సహజసిద్ధంగానే కమ్యూనిజం అవతరణ, జాతీయ విముక్తికోసం జరిగే పోరాటంతో సంపూర్ణంగా ముడివడి వుంటుంది.

ఆ విధంగా, 1921 డిసెంబరులో అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ప్రత్యక్షంగా లేవనెత్తిన వివాదం భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం" కావాలనే కమ్యూనిస్టు డిమాండు ఎదురవడం హస్రత్ మోహానీ వంటి ప్రగతిశీలుర సహకారం సంపాదించడం జరిగింది. తర్వాత జరిగిన కాంగ్రెసు సమావేశానికి [గయ, డిసెంబరు 1922] విశ్వాసం కలిగిన యితర సోషలిస్టులతోబాటు అప్పటికి ప్రాథమిక దశలో వున్న కమ్యూనిస్టుపార్టీ తరపున సింగార వేలు, శ్రీ డాంగే వెళ్ళి సంపూర్ణ స్వాతంత్ర్య వాంఛను పునరుద్ఘాటించి, భూస్వామ్య విధానరద్దుకు భారీపరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందికి తీసుకురావాలని సర్కార్ల కమిటీలు వగైరా ఏర్పాటు చెయ్యాలని, రాజ్యాంగ నిర్ణాయక సభను సమావేశ పరచాలని విజ్ఞప్తి చేశారు. అప్పటికి ఒక సంఘటిత పార్టీగా ఏర్పడక పోయినా తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ జాతీయోద్యమంలో వారిని 'జంజర్ గ్రూప్'గా పేరు పెట్టారు.

అప్పటికే వారిలో రెండు భావాలు వుండేవి: అప్పుడు కాంగ్రెసు నాయకత్వం క్రిందవున్న స్వాతంత్ర్యోద్యమంలో అవసరం వచ్చినప్పుడు భాగస్వామ్యం వహించడం, అదే సమయంలో, స్వతంత్ర, కార్మిక, రైతు సంఘాలను, తమ స్వంత పార్టీని నిర్మించుకోవడం ముఖ్యమనిభావించే వారు: 1925 లో స్వంత పార్టీని స్థాపించారు.

అదే సమయంలో, విదేశాలలో వున్న భారత కమ్యూనిస్టులు వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ, యం. యస్. రాయ్, అబని ముఖర్జీ వంటివారు తాష్కెంటులో 1920) వలస వచ్చిన వారితో పార్టీని స్థాపించి స్వదేశంలోని విప్లవ జాతీయవాదులతో సంబంధాలు పెట్టుకునేవారు వారిలో కొందరు గోపెన్ చక్రవర్తి, మంసూర్ హుదా, అమీర్ హైదర్‌ఖాన్ వంటివారు విప్లవ అనుభవాలను తెలుసుకోడానికి రహస్యంగా విదేశాలకు వెళ్లారు.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాల్గవ మహాసభకు 1922 ఐదుగురు భారతీయులకు ఎం ఎన్. రాయ్ యస్. ఎ. డాంగే, నళినీగుప్తా, సుభాస్‌చంద్రబోస్, చిత్తరంజన్ దాస్‌లకు వీరిలో మొదటి ముగ్గురు ప్రముఖ కమ్యూనిస్టులు; పంపబడిన ఆహ్వానాలను, బ్రిటిష్ ఇండియా పోలీసులు మధ్యలో స్వాధీనం చేసుకుని, వాటిని ఎన్నడూ డెలివరీ చెయ్యనేలేదు నేతాజీగా ప్రసిద్ధిచెందిన బోస్, దేశబంధు చిత్తరంజన్‌దాస్‌కుమారుడు ఆహ్వానితుల బృందంలో వుండడం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన అంశం. కాంగ్రెస్ అధ్యక్షుడుగా గయ 1922) లో దేశబంధు దాస్ చేసిన ప్రసంగంలో "98 శాతం మందికి స్వరాజ్యం కావాలని" చెప్పారు, వాస్తవం ఏమిటంటే సి ఆర్. దాస్. మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాస్ చంద్రబోస్ వంటి అఖిల భారత నాయకులందర్నీ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వార్షిక సమావేశాలకు అధ్యక్షత వహించిన విషయాన్ని యీ సందర్భంగా గుర్తు చేసుకోవలసి వుంది.

సూత్రబద్ధ పద్ధతిలో సంపూర్ణ స్వాతంత్ర్యం జాతీయోద్యమ లక్ష్యంగా వుండాలని కమ్యూనిస్టుపార్టీ ఎల్లప్పుడూ ఒత్తిడి చేస్తూనే వుంది. 1927 లో, మద్రాసు కాంగ్రెస్‌లో, కమ్యూనిస్టు పట్టుదలగా కొద్దిరోజులపాటు సోవియట్ సందర్శించి, బ్రస్సెల్స్‌లో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక లీగ్ సమావేశంలో పాల్గొని అప్పుడే తిరిగివచ్చిన జవహర్‌లాల్ నెహ్రూ సహాయంతో, ఆ సమస్యపై అది ప్రధాన తీర్మానంగాస్థానంసంపాదించుకుంది కలకత్తా [1928] లాహోర్ 1929) కాంగ్రెస్ సభల్లో ఆ ప్రయత్నాన్ని కొనసాగించడం అక్కడ దానిపై ఒక స్పష్టమైన వైఖరి తీసుకోడం జరిగింది. కలకత్తాలో కమ్యూనిస్టుల 50 వేల మందితో బ్రహ్మాండమైన ప్రదర్శన జరపడంతో, అది కాంగ్రెస్ సభపై పెద్ద ప్రభావం కలగచేసింది అయితే ప్రదర్శన కాంగ్రెస్ సభ పెండాల్‌వద్దకు రాగానే వారిని పెండాల్‌లోకి ప్రవేశించనీయకుండా నిషేధించారు: అయితే, ప్రదర్శకుల అభిప్రాయాలను చెప్పడానికి మాత్రం పెండాల్‌లోకి అనుమతిచ్చారు.

లాహోర్ కాంగ్రెస్‌కు ముందు కమ్యూనిస్టు కుట్ర కేసు ఖైదీలు ముజఫర్ అహ్మద్, డాంగే, అధికారి, ధరణీ గోస్వామి, రాధారమణ్ మిత్రా, తదితర అగ్ర కమ్యూనిస్టులు వున్న మీరట్ జైలుకు గాంధీజీ ప్రత్యేకంగా వెళ్ళి కాంగ్రెస్ "పూర్ణస్వరాజ్" లక్ష్యాన్ని ఆమోదిస్తుందనీ, పోరాటం ప్రారంభించినతర్వాత, 1922 లో లాగ హఠాత్తుగా పోరాటాన్ని విరమించదనీ హామీ యివ్వడానికై వచ్చారు.

మీరట్ కుట్ర కేసు తదితర కుట్రలద్వారా కమ్యూనిస్టులను అణచివేయడానికి మాత్రమే గాక వారిని జాతీయ వ్యతిరేక శక్తులుగా ప్రత్యక్షంగా చిత్రించి వారికి, జాతీయోద్యమానికి మధ్య చీలిక తీసుకురావాలని బ్రిటిష్ ప్రభుత్వం పథకం వేసింది. అయితే కొన్ని మచ్చలు మినహా ఆ కుట్ర విజయవంతం కాలేదు.

ఆ విధంగా 1930-32 పోరాటాల్లో బాహాటంగా నాయకులు లేని కమ్యూనిస్టు పార్టీ వ్యక్తమయిన ఒంటెత్తు వైఖరి కారణంగా కొంత నష్టం జరిగిపోయింది

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తన ఆరవ మహాసభలో (1928) తీవ్రమైన రాజీలేని వర్గ పంథాను ఆమోదించిన సందర్భాన్ని ఈ సమయంలో అవగాహన చేసుకోవాలి భారత్‌లో స్వయంగా కాంగ్రెస్ బూర్జువా నాయకత్వంలో గడించిన అనుభవాలు సంతోషదాయకంగా లేవు జమ్షెడ్‌పూర్‌లోని కార్మికుల ప్రయోజనాల కన్నా టాటాల లాభాలు ఎక్కువైపోయాయనన్న ఆందోళన కేంద్ర అసెంబ్లీలో మోతీలాల్ నెహ్రూకు స్వరాజ్య పార్టీకి పట్టుకుంది. కౌలుదారీ శాసనానికి అభివృద్ధినిరోధక సవరణలు చేయడంలో బెంగాల్‌లోని స్వరాజ్యపార్టీవాదులు సహాయపడి మొత్తం రైతాంగాన్ని పేదలను చేయనున్నారు, ఇక ధరల విషయంలో కాంగ్రెస్. హిందూ ధనికుల పక్షం వహించింది. దీనికి తోడుగా రాజీలేని పోరాటం జరిపే ప్రారంభదశల్లో ఒంటెద్దు పోకడపట్ల మొగ్గు తరచుగా అనివార్య మౌతుంది.

1927 తరువాత సంవత్సరాల్లో కార్మిక, రైతు పోరాటాలు ఉధృతమయ్యాయి సంఘబలం పెరిగింది. "విప్లవం వర్ధిల్లాలి" అనే నినాదం (ఇది దాదాపు జాతి అంగీకృత నినాదమై పోయింది) భారతదేశ పల్లెల్లోనూ, పట్టణాలలోనూ మారుమ్రోగింది. ఆసియాలో అప్పటి ట్రేడ్‌యూనియన్లన్నిటికైనాగొప్పదైన బొంబాయి గిర్నికామ్‌గార్ యూనియన్ ప్రముఖ పాత్ర వహించింది. విదేశీ వస్తు బహిష్కరణకు, అనాది వేతనాల గుర్తింపు, శ్రామిక ప్రజల వర్గ డిమాండ్లను జాతి స్వాతంత్ర్య పోరాటంతో సమగ్ర పరచడం తమ నిరంతర ప్రయత్నాల వల్లనే జరిగిందని కమ్యూనిస్టులు సగర్వంగా చెప్పుకోగలరు. స్వతంత్ర కార్మిక రైతు సంస్థకు సమిష్టి అనుబంధం వుండాలనే వీరి కోర్కెపై లక్నోలో [1936] కాంగ్రెసు అధ్యక్షులు జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా బలపరచిన ప్రతిపాదనను అభివృద్ధి నిరోధక ప్రతిపక్షం వమ్ము చేసిన తీరు ఎవరికైనా గుర్తు వుంటుంది.

1934 - 1942 కాలంలో భారత కమ్యూనిస్టుపార్టీ తీవ్ర నిషేధానికి గురి అయినప్పటికీ దాని పని నిలిచిపోలేదు. అండమాను మొదలుకొని డియోలి, నాసిక్ లోని ఏ జైళ్ళలో నైతే క్రియాశీల దేశ భక్తులు కుక్కబడ్డారో అవి కమ్యూనిస్టులను భర్తీచేసుకునే కేంద్రాలుగానూ, యింకా చెప్పాలంటే అవి వారి విశ్వవిద్యాలయాలుగా వెలిశాయి ఉరికంబాన్ని ఎక్కిన చిరస్మరణీయుడైన భగత్‌సింగ్ ఆయన చిరకాల మిత్రుడు అజయ్‌ఘోష్ తరువాత భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు) లెనిన్ మహాశయుడు రచించిన "రాజ్యాంగ యంత్రమూ, విప్లవము" అనే పుస్తకం చదవడం నూతన శకానికి చిహ్నంగా నిలిచింది.

మహాయోధుడు సూర్యసేన్ నాయకత్వాన చిటగాంగ్ ఆయుధాగారంపై దాడిచేసిన యోధుల నుండే అంబికా చక్రవర్తి, అనంత సింగ్, గణేష్ ఘోష్ యింకా ఎందరో కమ్యూనిస్టులు అవతరించారు. నిరాయుధులైన పెషావర్ ప్రదర్శకులపై 1930 లో కాల్పులు జరపడానికి నిరాకరించినందున కోర్టు మార్షల్ చేయబడిన గర్వాలీ రైఫిల్ మెన్‌ల నుండే కమ్యూనిస్టు చంద్రసింగ్ ఉద్భవించాడు మిడ్నాపూర్, పెషావర్, షోలాపూర్, యింకా జాతీయ పోరాటం చురుకుగా జరిగిన కేంద్రాలన్నీ, కమ్యూనిస్టు కార్యకలాపాలతో ప్రతిధ్వనించే కేంద్రాలయ్యాయి.

1934 . 35 లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఏర్పాటు అయినపుడు అందులో ఎందరో ప్రముఖ కమ్యూనిస్టులు చేర్చుకోబడ్డారు.

వీరే మన పోరాటానికి నూతన గుణాత్మక స్వభావం కల్గించేందుకు ప్రత్యేకంగా 1936 నుండి "ఐక్యసంఘటన" ఎత్తుగడల అమలుకు ప్రయత్నించారు.

వీరు తరువాత హరిపూర్ మహాసభ (1938) సందర్భంగానూ, త్రిపుర మహాసభలోనూ [1939] కాంగ్రెసు సోషలిస్టు పార్టీ నాయకత్వంనుండి నెట్టి వేయబడ్డారు. ఈ సభల్లో కమ్యూనిస్టులు, సుభాష్‌చంద్ర బోస్ సమరశీల పోరాట వైఖరికి తోడ్పాటు నిచ్చారు అంతకల్లనే మహాత్మా గాంధి స్వయంగా ఈయనను కాంగ్రెసు నుండి పంపడానికి కుట్ర పన్నారు. కాంగ్రెస్‌లో కమ్యూనిస్టులు 1945-46 వరకూ వుండి ఆ తరువాత విడిపోయారు. నిర్దిష్ట సమస్యలపై సూత్రబద్ధ ప్రాతిపదికగా ఐక్యతా పోరాటాలకు ప్రాధాన్యత యిస్తూ పూర్తిగా స్వతంత్ర అస్తిత్వాన్ని కలిగి వుండాలని వారు నిర్ణయించుకున్నారు.

1936 లో లక్నో కాంగ్రెస్ వేదికపై అఖిలిండియా కిసాన్‌సభ ఏర్పాటుకు స్వామి సహజానంద్, ఇందూలాల్ యాజ్ఞిక్‌లతో బంకిం ముఖర్జీ లాంటి కమ్యూనిస్టులు చేతులు కలిపారు. పంజాబులో కీర్తికిసాన్, ఉద్యమాన్ని నడిపిన కమ్యూనిస్టుపార్టీ మూలపురుషులు, ప్రముఖ గదర్ 'బాబా' లాంటి గురుముఖ్‌సింగ్, సోహన్ సింగ్ భాక్నాలకు సేవలను సంఘటిత పరచడానికి యిది ఉద్దేశించబడింది భారతవిముక్తి సేనకు అదనంగా చేర్చబడిన సుసంఘటితమైన ఈ దళం కమ్యూనిస్టు కానుకగా చెప్పవచ్చు. ఇది ఎన్నో ఒడిదుడుకులకు గురైంది, అయినప్పటికీ మనలాంటి దేశంలో ప్రజాపురోగమనానికి యిది ప్రధాన ఆయుధంగావుంది. స్వాతంత్ర్య పూర్వపు పోరాటంలో గణనీయమయిన పాత్ర నిర్వహించింది.

సుభాష్ చంద్రబోసుకు సహాయంచేస్తూనే 1940 లో కమ్యూనిస్టులు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించారు, గాంధీ పూర్తిగా అసమర్థ పంథమయిన వ్యక్తిగత సత్యాగ్రహంతో దానిని ప్రక్కదారి పట్టించకపోతే అది దేశాన్ని కదలించి వేసివుండేది. 1942 ఆగస్టు పోరాటంలో వారు పాల్గొనలేదు.

అందుకు కారణాలు యిక్కడ పేర్కొనడం సాధ్యంకాదు, అటువంటి చర్చవలన ప్రపంచయుద్ధంలో డొంక తిరుగుడుగనైనా ఫాసిజం విజయంపొందే ప్రమాదానికి మేము కారకులము కాదలచుకో లేదని మాత్రం యిక్కడ చెప్పదలచుకున్నాం, యుద్ధ వ్యతిరేక ప్రచారానికి భారత్ తోడ్పాటు ఏమాత్రంగావున్నా దానివలన జరిగే ఫాసిస్టు విజయం కాంగ్రెస్‌స్వయంగా ఎంతో విలువైనదిగాభావించిన సోవియట్ చైనాల స్వాతంత్ర్యాన్ని కాకుండా భారత్‌తో సహా ఎక్కడైనా గల స్వాతంత్ర్యావకాశాలను, ఆశలను మొత్తంగా ఆర్పివేసి వుండేది.

మేము తీసుకున్న నిర్ణయం సూత్రబద్ధమైనది. అటువంటి పరిస్థితి సమయంలో కాంగ్రెస్ - లీగ్ ఐక్యతకు శక్తివంచన లేకుండాకృషిచేస్తూ జాతి రక్షణకు "జాతీయ ప్రభుత్వం" కావాలని పోరాటం జరిపాము. కాంగ్రెస్ - లీగ్ ఐక్యత లేకుండా భారత్ సమగ్రత, స్వాతంత్ర్యాలు సాధించడం అసాధ్యం భారత్ ఏ స్వాతంత్ర్యం కొరకైతే సిద్ధమైందో అటువంటి స్వాతంత్ర్య, ప్రాణం పోయించబడిన తరువాత తిరస్కరించ విలువలేనిదిగా వుంటుంది, ఈ సూత్రబద్ధ వైఖరి వల్లనే ప్రజలకు మా రాజకీయ ప్రత్యర్థులకు కూడా మాపైగల విశ్వాసాన్ని, గౌరవాన్ని మేము కోల్పోలేదు ఈ వాస్తవాల దృష్ట్యానే 1942 కు "భారత జాతీయ సేన" ఖైదీల విడుదల డిమాండ్‌పై 1945.46 లలో ఉవ్వెత్తున లేచిన వెల్లువలో భారత కమ్యూనిస్టు పార్టీ హృదయపూర్వకంగా తన శక్తులను రంగంలోకి దించిన ఘటన దేశానికి తెలుసు. తరువాత బొంబాయిలో ఆర్ ఐ ఎన్. తిరుగుబాటు, సామ్రాజ్యవాదులు ఆధారపడివున్న సాయుధ దళాలలో పెద్దఎత్తున అసంతృప్తి ప్రబలి కాంగ్రెస్, లీగ్, కమ్యూనిస్టు పార్టీల జెండాలతో బొంబాయిలోను, దేశంలోని యితర చోట్ల బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి అప్పుడు కమ్యూనిస్టు పార్టీ పిలుపుపై [జులై 1946] కార్మికవర్గం ఉవ్వెత్తున లేచింది. దానికి అఖిలభారత తంతి తపాలా శాఖ కార్మికుల పోరాటం అగ్రభాగాన నిలిచింది. కాని ఈ వెల్లువ కృత్రిమంగా మత కల్లోలాలు సృష్టించడంవల్ల విషాదాంతంగా ముగిసింది. దీనివల్ల అధికారం బదలాయింపుకు ముఖ్యంగా దేశవిభజన అధికారాన్ని సామ్రాజ్యవాదులు పొందగలిగారు అయితే అది వేరే కథ. కమ్యూనిస్టు విప్లవ కారులయిన లాల్ మోహన్ లాంటివారు నౌఖాలీలో విశృంఖల మత కల్లోలాల మంటలను చల్లార్చడానికి తమ ప్రాణాలర్పించారు, కాని చరిత్ర అనే "క్రూరదేవత" మా పొరపాట్లకు మానుండి మూల్యం వసూలు చేస్తున్నది అటువంటి పొరపాట్ల నుండి యింకా మేము పూర్తిగా విముక్తి పొందలేదు,

సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ తనపటుగల పాత్రను సగర్వంగా గుర్తు చేసుకొంటుంది అవి ప్రఖ్యాతంత లక్ష్యాలు గల రైతు పోరాటాలు కూడా. యిది స్వాతంత్ర్యానికి పూర్వం తిరువాన్కూర్ పాలకునికి వ్యతిరేకంగా పున్నప్ర, వాయలార్‌లోనూ 1947 తరువాత నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణాలోనూ జరిగాయి ఇవి స్పష్టమయిన ఉదాహరణలు, అయితే నిష్ప్రయోజనమైనవి మాత్రంకావు. వేరుగా ఉన్న పరిస్థితిలో, మా విప్లవ కర్తవ్యాలలో ఒక లక్షణం, కాని పూర్తిగా మారిన పరిస్థితులలో మాత్రం కాదు, యిప్పటికీ దాని ప్రభావంవుంది. అయితే మన కార్యం కన్నా సాధించిన విజయం మాత్రం కొద్దిదేనని సవినయంగా అంగీకరించాల్సివుంది కాని కొన్ని మార్గాలలో ఒక సామాజిక పరిస్థితిలో మేము చేయగలిగింది, చరిత్రలో అతిక్లిష్టమైనదీ, కష్టతరమైనదని మాత్రం, ఎవరైనా సగర్వంగా గుర్తించుకొని తీరాలి.

చేయాల్సింది ఎంతోవుంది. వర్తమాన కాలం, స్వమతతో మెలగాల్సిన విచిత్ర సమస్యలు ఆస్కారాలు అధికంగావుంది. అయినప్పటికీ స్వాతంత్ర్య పోరాటం దృశ్యం మనకు అనుభూతి కల్గించాలి. మన రాజకీయ పటంలో, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేకంగా కార్మికుల్నీ, రైతులను దృఢంగానూ సగర్వంగానూ నిలిపింది.

"చరిత్రలో సాహస"మనేది [జవహర్‌లాల్ మమ్మల్ని గురించి చెప్పింది] మేము సదా అనుభవిస్తున్నాం. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచ వ్యాపిత పోరాటంలో భాగంగా మేము మా జాతీయ పోరాటాన్ని ప్రవేశపెట్టాం; ఎల్లప్పుడూ కమ్యూనిస్టేతర దేశ భక్తుల సానుకూల పాత్రను అర్థం చేసుకున్నాం, వారితో చేతులు కలపడానికి ఉచితమైన అన్ని సందర్భాల్లో సిద్ధపడ్డాం జాతి స్వాతంత్ర్య, సమాజ నిర్మాణ కర్తవ్యాలతో మానవసంబంధ దృక్పథాన్ని అనుసంధించడానికి మేము ప్రయత్నించాం. పని చేశాం.

భారత స్వాతంత్ర్యం కొరకు అసువులు బాసిన కమ్యూనిస్టు మృతవీరుల చరిత్రను చిత్తశుద్ధితో ప్రజలందరూ గుర్తిస్తారు దేశ స్వాతంత్ర్యం పురోగమనాలలో అనుభవించాల్సిన కష్టాలకన్నా ఎక్కువగానే మేము అనుభవించాం, భగత్‌సింగ్, భరద్వాజ్, బంకిం ముఖర్జీ, జీవానందం, ముజఫర్, అహ్మద్. గోపాలన్, కార్యానందశర్మ, అజయ్‌ఘోష్, భవానీసేన్‌లను ఆదర్శంగా పెట్టుకొని మా మహత్తర చారిత్రక కర్తవ్యసాధనలో ఎదురయ్యే అడ్డంకులన్నిటినీ అధిగమించి ముందుకుపోగలం

కట్నాలతో కలుషితంకాని గిరిజన వివాహాలు

అన్నీ వున్నాయి కానీ అల్లుని నోట్లో శని అన్నట్లు బూర్జువా స్వేచ్ఛ వాదానికి పని కొచ్చేదేకానీ ఆచరణకు పనికిరాదు. అన్ని రంగాల్లోనూ మనకు రాతలుస్వేచ్ఛలున్నాయి కానీ ఏ ఒక్క స్వేచ్ఛనూ ఆచరణలో అక్షరాలా వినియోగించుకోలేము.

ఉదాహరణకు వివాహరంగాన్నే తీసుకుందాం. అబ్బాయికి కానీ అమ్మాయికి కానీ నచ్చిన వాళ్ళని ప్రేమించి పెళ్ళి చేసుకునే స్వేచ్ఛ వున్నది కానీ ఆచరణలో ఆ స్వేచ్ఛ వినియోగించుకోనేవారు అరుదుగా మాత్రమే వున్నారు,

మన వైవాహిక స్వేచ్ఛ కట్నాల పరిధిని దాటిపోవడంలేదు. మన పెళ్ళిళ్ళకు కట్నమే ప్రధాన గీటురాయిగా వుంటున్నది కానీ వేరే అంశాలు అస్సలు పనిచేయడంలేదు. అఖరుకు అబ్బాయేమో కట్నాన్నే, అమ్మాయేమో ఆస్తిని లేక ఉద్యోగాన్ని పెళ్ళిచేసుకుంటున్నరు తప్ప నేటి పెళ్ళిళ్ళలో నిజమైన ప్రేమకు, స్వేచ్ఛకు పెద్దగా తావుండడంలేదు.

వివిధ దేశాలలోని గిరిజనుల వివాహపద్ధతులు చూస్తే నాగరికజీవులమనుకునే మనకు ఈర్ష్య కలుగుతుంది.

నేటి మన పెళ్ళిళ్ళతో పోలిస్తే వాళ్ళ పెళ్ళిళ్ళలోనే స్వేచ్ఛవుందన్న విషయం స్పష్టంగా తెలుస్తుంది. గిరిజనుల, ఆదిమ తెగల ఆర్థిక వ్యవస్థలో "డబ్బు మహమ్మారి" ఇంకా ప్రవేశించలేదు. కాబట్టివాళ్ళకా స్వేచ్ఛ వుంటోంది

మీ రెప్పుడయినా ప్రొబేషనరీ పెళ్ళిళ్ళ మాట విన్నారా? నే చెప్తా వినండి. బ్రెజిల్‌లోని తమయూర ఇండియన్ అనే గిరిజనుల్లో ఈరకం వివాహ పద్ధతి అమలులో వుంది

అమ్మాయి అబ్బాయి సంవత్సరం పాటు కలిసి జీవిస్తారు. ఈ సంవత్సర కాలంలో అమ్మాయి గర్భం దాల్చకుంటే కానీ, తామిద్దరం కలిసి దాంపత్య జీవనం గడపలేమనుకుంటేకానీ స్వేచ్ఛగా విడిపోయి మరో జంటను వెతుక్కుంటారు. లేక సంసారం సాఫీగా సాగితే జీవితాంతం ఆలు మగలుగా జీవిస్తారు.

లావోస్‌లోని కా-కా చెంగ్ అనే గిరిజనుల్లో కూడా ఇదే మోస్తరు వివాహ పద్ధతి అమలులో వుంది. అబ్బాయి, అమ్మాయి మూడు రాత్రులు ఒకే పక్కపై పడుకుంటారు. ఈ మూడు రోజుల్లో ఒకరి నొకరు సాధ్యమైనంతమేరకు అర్థం చేసుకుని నాలుగో రోజున పెళ్ళిచేసుకోవాలా? వద్దా? అన్న విషయమై స్వేచ్ఛగా నిర్ణయించుకుంటారు.

పిల్లల నిర్ణయంలో పెద్దల ప్రమేయమే ఉండదు

"ప్రేమించడమే పిల్లలవంతు - దీవించడమే పెద్దలవంతు" అన్న సూక్తి మనకు సినిమాలకు మాత్రమే పరిమితమైపోయింది కాని అది ఇంకా జీవితాచరణలోకి అడుగు పెట్టలేదు

నికోబార్ దీవుల్లో జంట ఇష్టమొచ్చినన్నాళ్ళు కలసి జీవిస్తారు. ఇష్టంలేకపోతే మరుక్షణమే విడాకులు పుచ్చుకుంటారు.

విడాకులు పుచ్చుకున్న స్త్రీని "మొగుణ్ణి విడిచిన ముండగా" చూడక పోవడం అటుంచి ఒక స్త్రీ జీవితంలో ఎన్నిసారు విడాకులు పుచ్చుకుంటే సమాజంలో ఆమె గౌరవం అంతగా పెరుగుతుందట. మన సినిమాల్లో ఇప్పటికీ కాలుజారిన స్త్రీ నోట ఈ 'పవిత్ర' సమాజానికి నేతిక పనికిరానవి 'నాలుగు డైలాగులు పల్కించి ఆమెతో ఏ సయనైడో' ఎండ్రినో మింగిస్తున్నారు.

రాజస్థాన్‌లోని గోడియా లాహోర్ అనే గిరిజనుల్లో ఒక చిత్రమైన పద్ధతి అమలులో వుంది.

వీరిలో అమ్మాయి తనకు నచ్చితే మరో అబ్బాయిని కూడా చేసుకోవచ్చు. అస్సాంలోని గారోస్ అనే గిరిజనులలో కూడా అమ్మాయిలకు పెళ్ళిళ్ళల్లో బోలెడు స్వేచ్ఛ వుంటుంది. యువతి తనకు నచ్చిన యువకునికి ప్రేమలేఖ రాసి పంపుతుంది.

పరిణయం కోసం ప్రణయం

లావోస్‌లోని కా-కాచింగ్ తెగకు చెందిన అమ్మాయిలు మహా సిగ్గరులట వీళ్ళకు కూడా కావలసినంత ప్రణయస్వేచ్ఛ వుంది

తమకు నచ్చిన యువతుల ఇళ్లకు యువకులు నిరభ్యంతరంగా వెళ్ళొచ్చు. ఇలా ఇంటికి వెళ్ళిన యువకుడు రాత్రంతా ఆ యువతితో గడుపుతాడు ఒకరి కొకరు నచ్చితే మరుసటిరోజే బాజా భజంత్రీల మోత వినిపిస్తుంది. నచ్చకపోతే మళ్ళీ మొదలవుతుంది ప్రణయాన్వేషణ. పరిణయం అయ్యేదాకా ఈ ప్రణయాన్వేషణ స్వేచ్ఛగా కొనసాగుతుంది. వాళ్ళ ప్రణయం పరిణయానికొక మార్గం. అంతకుమించి యితర ఉద్దేశాలేమీ వుండవట,

మధ్యప్రదేశ్ సుర్గూజా జిల్లాలోని గిరిజనులలో మరో చిత్రమయిన పద్ధతి ఆచరణలో వుంది. గంగా దశరా పండుగ రోజున ప్రతి ఒకరూ కొత్త జంటను వెతుక్కునే అవకాశం కల్పిస్తారు. ఆ రోజున పాటల పోటీ జరుగుతుంది. ఈ పోటీలో యువకుడు గనుక యువతిని ఓడిస్తే ఆమెను పెళ్ళి చేసుకుని ఒక సంవత్సరంపాటు అంటే మళ్ళీ ఆ పండగ వచ్చేదాకా హాయిగా గడపొచ్చు.

వీరుకూడా లైంగిక సంబంధాలకు "అతి ప్రాముఖ్యత" యివ్వరు. శాస్త్ర పరిశీలిస్తే లైంగిక సంబంధాలకు "అతి ప్రాముఖ్యం" యిచ్చి జీవితాలను దుఃఖభాజనం చేసుకుంటున్నది నాగరిక జీవులేకానీ గిరిజనులు, ఆదిమ తెగలవారు కాదనిపిస్తోంది.

అలాగే కొరవ, ఉరాన్, గోండు అనే ఆదివాసుల్లో కూడా పెళ్ళయిన స్త్రీ స్వేచ్ఛగా భర్తను వదలి మరో యువకుని పెళ్ళిచేసుకోవచ్చు: ఇలా మళ్ళీ మళ్ళీ పెళ్ళి చేసుకునే ఆచారాన్ని "దుకూ" అంటారు వాళ్లు.

కొన్ని ప్రాంతాల్లో యువతులను ఎత్తుక పోయి పెళ్ళిచేసుకోవడం సమాజం ఆమోద ముద్ర పొందిన ఆచారంగా వుంటున్నది. ఉదాహరణకు బ్రెజిల్‌లోని ఒక ప్రాంతానికి చెందిన గిరిజనులు మరో ప్రాంతంపై దాడి చేసి యువతులను ఎత్తుకొచ్చి పెళ్ళి చేసుకొనే ఆచారం అమలులో వుంది.

హిమాలయ ప్రాంతాల్లోని పాంగి, లాహూల్ అనే గిరిజనుల్లో ఒక యువకుడు మరో యువతిని ప్రేమిస్తే తన స్నేహితుల సహాయంతో దాడిచేసి యువతినిఎత్తుకొచ్చుకొని పెళ్ళి చేసుకుంటాడు.

ఒరిస్సాలోని బోండా అనే ఆదివాసుల్లో లేచిపోవటంతో పెళ్ళి ప్రారంభమవుతుంది. అబ్బాయి, అమ్మాయి ప్రేమించుకుంటారు. ఒక శుభోదయాన అబ్బాయి పెళ్ళి అమ్మాయిని తనవెంట రమ్మంటాడు. అమ్మాయి సంతోషంగా వెంబడించి అతని ఇల్లు చేరుకుంటుంది. తర్వాత అబ్బాయి అమ్మాయికి ఎంగిలన్నం స్వయంగా తన చేత్తో తినిపిస్తాడు దానితో పెళ్ళి తంతు ముగిసినట్లే.

అస్సాంలోని నాగా సేమా,గిరిజనుల్లోనూ మరికొన్ని ఇతర గిరిజనుల్లోనూ నైట్ క్లబ్బులు ఏర్పాటుచేసి స్వేచ్ఛా పరిణయానికి అవకాశం కల్పించే ఆచారం వుంది. నైట్ క్లబ్బుల్లో యువతీ యువకులు కలిసి స్వేచ్ఛగా ఆడుతూ, పాడుతూ గడుపుతారు ఒకరినొకరు సన్నిహితంగాఅర్థంచేసుకునితర్వాతపెళ్లిళ్లు చేసుకుంటారు. పిల్లల నిర్ణయాలపై పెద్దల ప్రభావం అణుమాత్రం కూడా వుండదు.

భారతదేశంలోని అనేక గిరిజనుల్లో మారేల సింగ్ఫోస్ అనే గిరిజనుల్లో బహు భార్యాత్వం వుంది, ముఖ్యంగా వితంతువులని రెండో పెళ్ళాంగా, మూడో పెళ్లాంగా స్వీకరించే ఆచారం వుంది. అరుణాచలప్రదేశ్‌లోని వాంకో అనే గిరిజనుల్లోనూ, కర్నాటకలోని బంజారీ తెగలోనూ బహు భార్యాత్వం విస్తారంగా అమలులో వుంది. వీరు ప్రతి పెళ్లానికీ విడివిడిగా చిన్న కుటీరం నిర్మించి ఇస్తారు

నీలగిరి కొండల్లోని తోడాలు సాధారణంగా ఎంతమంది అన్న తమ్ములున్నా అందరికీ ఒకే ఉమ్మడి భార్య వుండడం ఆచారం.

"సొంత వైద్యం" కొంతమానుడు

మార్కెట్‌లో మందులు పుష్కలంగా లభించడంవల్ల నైతేనేమి, డాక్టర్‌వద్ద కెళ్ళాలంటే బిల్లులతో కొల్లగొడతారన్న భయం వల్లనైతేనేమి మొత్తానికి ఈ నాడు ఇండియాలోనే కాదు అన్నిదేశాల్లోనూ "సొంతవైద్యం" భారీ స్థాయిలో పెరుగుతోంది,

కొంతమంది కవలద్ద ప్రతిరోగికీ ఏవో మందులు టకటకా ప్రిస్క్రైబ్ చేస్తుంటారు. వీళ్ళవాలకంచూస్తే ప్రస్తుతం వైద్య వృత్తి మానేసిన డాక్టర్లా అనిపిస్తుంది,

నిజానికి ఏ మందులో ఏ పదార్థాలున్నాయి: మనిషి శరీర ధర్మాలేమిటి: మందుకూ, శరీరానికీ గల పరస్పర సంబంధం ఏమిటి: ఇటువంటి అన్ని మందులూ వాటి తాలూకు వగైరా విషయాలు ఆలోచించకుండా మరొకరికి మందులు నిర్ణయించడం కానీ తనకు తానుగా నిర్ణయం చేసుకోవడం కానీ మహా ప్రమాదం

సోవియట్ యూనియన్ కు చెందిన ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త ఒకసారి సొంత వైద్యం విషయం ప్రస్తావిస్తూ ఈ క్రింది ఘటన చెప్పాడు.

"ఆ మధ్య ఒక స్త్రీ పుండుతో బాధ పడుతోంది. మోకాటి చిప్ప క్రింద ఎముకపై కొట్టి అది మహా బాధ పెడుతోంది. అది చూసిపక్కింటావిడ పెన్సిలిన్ ఆయింట్‌మెంట్ రాయకపోయారా దెబ్బకు పోతుంది పుండు" అంది. ఆవిడ పక్కింటావిడ సూచనను తూచా పాటించింది. ఇంకేముంది ఆవిడ అక్కడికక్కడే స్పృహ తప్పిపోయి పాపం బాల్చీ తన్నేసింది. తర్వాత ఆసుపత్రికి తీసుకెడితే, ఈవిడకు పెన్సిలిన్ పడదు అందుకే చనిపోయింది అన్నారు. మరి ఆవిడఅలాసొంత వైద్యానికి పాల్పడకుండా ఏ వైద్యుడి దగ్గరకో వెళ్ళివుంటే ఏ డాక్టరూ ఆవిడకు పెన్సిలిన్ ప్రిస్క్రైబ్ చేసి వుండడు."

ప్రతి మనిషి శరీర తత్వమూ ఒకే రకంగా వుండదు. నాకు నయం చేసిన మందు నీకిస్తే నిన్ను దెబ్బకు మంచంపాలు చేయొచ్చు.

విశేషానుభవంగల ఒక డాక్టర్ "జబ్బుకు కాదు రోగికి చికిత్స చేయండయ్యా బాబూ" అనే వాడట. శాస్త్ర అనుభవంగల డాక్టర్లు ఈ సూత్రాన్ని పాటిస్తున్నారు కానికొత్తగా రంగంలోకి వచ్చిన వారు మాత్రం యీ సూత్రంలోని ప్రాముఖ్యాన్ని గమనించడం లేదన్న అవ్యవస్థ ఒకటుంది, ఒక చిన్న ఉదాహరణ.

ఎలినియం అనే మందు మానసిక ప్రశాంతతకు దివ్యంగా పనిచేస్తుంది,

[మానసిక ప్రశాంతత కోసం తీసుకునే మందును ట్రాంక్విలైజర్ అంటారు.]

వైద్యవిజ్ఞానం

ఆ మధ్య ఒక యువకుడు తరచూగా ఎలినియం పుచ్చుకునేవాడు, అది అతనికి దివ్యంగా పనిచేసేది, ఇలా వుండగాకొన్నాళ్ళకు అతని భార్య ఓ రోజు సాయంత్రం ఆఫీసునుంచి అలసిపోయి వస్తూ వచ్చి "మనసేంబాగ లేదండీ" అని ఫిర్యాదుచేసిందట, ఆ యువకుడు అమాంతం డాక్టరు అయిపోయి "పుచ్చుకో" ఎలినియం "అన్నాడట, ఆవిడ సరేనని పుచ్చుకుంది. ఫలితం ఏమిటయ్యా అంటే - ఆవిడను ఆసుపత్రిలో చేర్చడానికి ప్రొద్దున్నే అంబులెన్స్ పిలవవలసివచ్చిందట.

పోలీసులు - యాంటి బయటిక్స్

ఇరవయ్యో శతాబ్దంలో యాంటి బయటిక్స్ (పెనిసిలిన్, టెట్రా సైక్లిన్ వగైరాలు) విరివిగా వ్యాప్తిలో వున్నాయి, యాంటీబయటిక్స్ అంటే రోగ కారకాలైన సూక్ష్మక్రిములనుచంపేమందులు, ఇదివరకు ఈసూక్ష్మ క్రిములన్నీ, అన్ని వేళలా మనిషికి శత్రువులే అనుకునేవాళ్ళు, అయితే ఇప్పుడా భావన మారింది, చాలా రకాల సూక్ష్మక్రిములు చాలా ఉపయోగకరమని, కొన్నైతే మనిషి మనుగడకు అత్యవసరమని ఇటీవలి పరిశోధనలవల్ల తేలింది, ముఖ్యంగా జీర్ణప్రక్రియలో పాల్గొనే అవయవాలు సవ్యంగా పనిచేయడానికి కొన్ని రకాల క్రిములు చాలా అవసరం. అయితే వచ్చిన చిక్కేమిటంటే పెనిసిలిన్, టెట్రాసైక్లిన్ లాటి యాంటీ బయటిక్స్ మన శరీరానికి అవసరమైన క్రిములనుకూడా నిర్దాక్షిణ్యంగా విచక్షణా రహితంగా చంపి వేస్తాయి. పోలీసు వాళ్లు కనబడ్డ వాళ్ళందర్నీ పిల్లా పాప అన్న విచక్షణ లేకుండా లాఠీలతో బాదినట్లు ఈ మందులు కూడా శరీరంలోకి ప్రవేశించింది లగాయతు ఎదురయిన ప్రతి సూక్ష్మ జీవినీటపటపా చంపేస్తాయి.

మన వైద్య శాస్త్ర విజ్ఞానానికి మంచిచేసే శక్తి వుంది, చెడ్డచేసే శక్తివుంది అదంతా దాన్ని మనం వినియోగించుకునే బుద్ధిపై ఆధారపడి వుంటుంది.

ముఖ్యంగా కొత్తగా మార్కెట్లోకి వచ్చిన మందుల వాడకంపట్ల కొత్తగా రంగంలో అడుగిడిన డాక్టర్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించకపోతే ప్రమాదమే.

కొన్ని మందులు భస్మాసురునిలాటివి. వాటిని కనిపెట్టిన మానవజాతిపైకే తిరుగుబాటు చేస్తుంటాయి.

చాలా ఏళ్ళ క్రితం ఒక పశ్చిమ జర్మనీ సంస్థ "థాలిడమైడ్ అనే ట్రాంక్విలైజర్‌ను మార్కెట్‌లో పెట్టింది. దాదాపు 4½ లక్షల మంది గర్భిణీ స్త్రీలు ఆ టిక్కిలను తిన్నారు ఫలితంగా అందులో 8 వేల మందికి అవిటి శిశువులు జన్మించారట. ప్రపంచంలోని అన్ని ప్రముఖవార్తా పత్రికలు ఆ అవిటి శిశువుల ఫోటోలు వేశాయి ఆ సందర్భంగా.

చేతులుకాల్చుకుని ఆకులు పట్టుకుంటేలాభం లేదు అన్న విషయం మనందరకూ తెలిసినా ఎప్పుడో ఒక సందర్భంలో మన మంతా "సొంత వైద్యం" చేసుకున్న వాళ్ళమే. అందులో సందేహంలేదు.

ఈనాడు కాస్త ఇంగ్లీషు చదువుకున్న ప్రతివాడికీ డ్రగ్స్ గురించి అంతో ఇంతో తెలుసు డాక్టరు దగ్గరకు వెళ్లాలంటే కొందరికేమో బద్ధకం, కొందరికేమో బిల్లులతో చంపుతారేమో అనిభయం.

పైగా ఈనాడు మార్కెట్‌లో అన్ని రకాల మందులు కలిసి దాదాపు 4 లక్షల రకాలున్నాయట. మనం సొంత వైద్యానికి ప్రాబల్యానికి ప్రధాన కారణాలు ఇవే కావచ్చు. ఏది ఏమైనా సొంత వైద్యం మానుకోవడమే ఇంటికీ, ఒంటికీ మంచిది.

ఫ్యాక్టరీల్లో బాలలు

(4 వ పేజీ తరువాయి)

వార్తా పత్రికలు అమ్ముతుంటారు. వాడు అంతకు ముందు రెండు రోజులనుండి అన్నం తిని వుండడు.

"వర్తమానాలు ఆకలి చావులు" అని గట్టిగా కేకలువేస్తూ పేపర్లు అమ్ముతుంటాడు. ఒంట్లో నిస్సాణంగా వున్నందువల్ల, గట్టిగా కేకలేసి అమ్మడంవల్ల కాసేపటికి వాడు స్పృహ తప్పి రోడ్డుమీద పడిపోతాడు.

'పేలు' అనడానికి బదులుగా పని తొందర్లో 'ఆకలి చావులు' అంటూ పడిపోతాడు అంతే అందులో అదనంగా తనచావునుకూడా చేర్చాలన్నమాట అక్కరలేదు, మొత్తానికి ఆకలి చాలావాడిగుంది ఇప్పుడు వార్తాపత్రికల్లో కరవు చదువుతుంటేనే 'పదితల్లి విడుదు కురిసినహిమ సమూహము' అనిపిస్తుంది.

పనికిరాని చట్టాలు

పిల్లలతో పని చేయించడాన్ని నిరోధించడానికి చట్టాలు లేవా అంటే లేకేంవున్నాయి కానీ అవి ఆచరణలో పనికిరాకుండా పోతున్నాయి వీడికేమో పని చేయకపోతే జరుగుబాటు వుండదు. అందుకని చచ్చీ చెడీ దొంగ సర్టిఫికెట్ పుట్టించుకుని ఫ్యాక్టరీల దగ్గర కెడతాడు వాళ్ళు ఆ సర్టిఫికెట్లను ఆసరా చేసుకుని పిల్లల శ్రమను దోపిడీ చేయడం ప్రారంభిస్తారు.

మన రాజ్యాంగంలోని 24 వ ఆర్టికల్ ప్రకారం పధ్నాలుగేళ్ళు నిండని వాడు ఫ్యాక్టరీలో కానీ, గనుల్లో కానీ పనిచేయడం నిషిద్ధం.

పోతే బాల కార్మికుల పరిస్థితికి సంబంధించి ఒకటి రెండు సూచనలు వినవస్తున్నాయి.

భారతదేశంలోని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పిల్లలు పనిచేయకపోతే ఎలాగూ జరుగుబాటు కాదు, కొబట్టి ఫలానా పనులలో మాత్రమే పిల్లలను పెట్టుకోవాలి వాళ్ళు చేయదగిన పనులేవో వర్గీకరించాలి.

పిల్లలతో కష్టమైన పనులను, సంఘ వ్యతిరేక పనులను చేయించేవారికి కఠినంగా శిక్షించడానికి కొత్తగా చట్టాలు రూపొందించాలి.

పని చేసే పిల్లల్లో ఎక్కువ మంది స్కూళ్ళ నుంచి మధ్యలో మానుకున్నవాళ్ళే కొబట్టి మన ప్రాథమిక, మాధ్యమిక విద్యా విధానాలను పునర్వ్యవస్థీకరించాలి.

మన విద్యావ్యవస్థలో "అధ్యయనంలోనే ఆదాయం తెచ్చేపద్ధతి" రూపొందించి పిల్లలు స్కూళ్ళ నుంచి మానుకోవడాన్ని బాగా తగ్గించాలి.

ఇవి గుడ్డిలో మెల్లలాటి సూచనలు మాత్రమే. ఈ సూచనలు బట్టి పైవిధం సూచించినవారు పిల్లలతో పనిచేయించడానికి అనుకూలం అనుకోవాలు ఏదిఏమైనాపిల్లలతో పనిచేయించడం అంటే వికసించనున్న మొగ్గలను తుంచివేసినట్లే

పరిచయం

ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు గోపీచంద్

ఆంధ్రప్రదేశ్ ప్రముఖ క్రీడాకారులలో శ్రీ గోపీచంద్ ఒకరు, వాలీబాల్ ఆటలో తన నైపుణ్యంతో ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించే ఈయన 'బుల్లెట్' అనే పేరుతో సుపరిచితులు.

శ్రీ గోపీచంద్ జన్మస్థలం రేపల్లె తాలూకాలోని గూడవల్లి గ్రామం 1939 నవంబరు పదహారవ తారీఖున జన్మించారు తండ్రి గోగినేని సూర్యప్రకాశరావు. తల్లి వెంకటరత్నమ్మ, పాఠశాలలో చదివే రోజుల్లో బాడ్మింటన్ ఆడేవారు.

ఆటలపట్ల తల్లిదండ్రులు అయిష్టత చూపారు, అంతేకాక ఆటలు పిల్లలను పాడు చేస్తాయనే ఉద్దేశం వారికుండేది. కాని గోపీచంద్‌లోని ఆసక్తి సన్నగిల్లలేదు 1954 లో ఒకసారి ప్రముఖ ఆటగాడు శ్రీ బచ్చిరామయ్య ఆటను గూడవల్లిలో చూసి గోపీచంద్ ఉత్తేజితుడైనాడు. ఆరోజు నుండి వాలీబాల్ ఆడడం మొదలుపెట్టారు ఆంధ్ర ఉపాధ్యాయ కళాశాలలోను, తెనాలి వి. యస్. ఆర్. కళాశాలలోను ఈయన విద్య నభ్యసించారు. 1959 లో ఆంధ్ర విశ్వవిద్యాలయంజట్టులో ఆడారు, అదే సంవత్సరం ఆంధ్ర జూనియర్ జట్టుకు నాయకత్వం వహించారు 1951 నుండి పెద్దల జట్టులో జాతీయ స్థాయిలో ఆంధ్ర జట్టుకు ఆడారు.

1964.65 లో పాటియాలాలో శిక్షకుని డిప్లమో పొందారు. 1966 లో ఆంధ్ర జట్టుకు నాయకత్వం వహించారు 1968 లో జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆడారు,

శిక్షకునిగా ఈయన అనేక ప్రాంతాలలో పని చేశారు 1966 మే నుండి 1967 మే వరకు ఊటీలో జిల్లా శిక్షకునిగా పని చేశారు 1968 నుండి 1970 వరకు కేరళ రాష్ట్రంలో యస్ ఐ యస్, విభాగపు శిక్షకునిగా నియమించబడ్డారు ఆయనశిక్షణలో కేరళ మహిళల జట్టు జాతీయ స్థాయిలో రెండుసార్లు ద్వితీయస్థానం, కేరళ పోలీసు జట్టు జాతీయ పోలీసు క్రీడోత్సవాల్లో ద్వితీయస్థానం పొందాయి విశేషమేమంటే 1970 లో 'అర్జున' అవార్డు పొందిన "ఏలమ్మ" ఈయన వద్ద శిక్షణ పొందినది.

1970 ఏప్రిల్‌లో తిరిగి ఆంధ్రకువచ్చారు. ఇప్పటికూడా ఈయన శిక్షణలో ఉత్తమ ఫలితాలు సాధించారు ఈయన శిక్షణలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వాలీబాల్ జట్టు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం, ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు విశాఖ పట్టణంలో జరిగిన జాతీయ పోటీలలో ప్రథమ స్థానం పొందినది. తెనాలి జె. యమ్. జె మహిళా కళాశాల జట్టు అంతర్ కళాశాలల పోటీలో అనేక పర్యాయాలు ప్రథమ స్థానం సంపాదించుటకు ఈయన శిక్షణే కారణం.



శిక్షకునిగా ఈయన క్రమ శిక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. శ్రీ శివాజీరాజు, శ్రీ ప్రభాకరరాజు, శ్రీ నారాయణరాజు శ్రీ బాబూరావు, శ్రీ ఎ. వి. ప్రసాద్ మున్నగు వారు ఈయనశిష్యులలో ప్రముఖులు కేరళ తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో రమారమి రెండు వేల మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు.

శ్రీ గోపీచంద్‌ను 1977 జనవరి 7 న అప్పటి గవర్నర్ శ్రీ, భండారి ఘనంగా సన్మానించారు అంతేకాక ఈయన గుంటూరు పోలీసు సూపరింటెండెంటు శ్రీ రాయని, కలెక్టర్ శ్రీ మోహనకందా మున్నగువారి సత్కారం పొందారు.

వారి ఉన్నత స్థితికి [illegible] రామయ్య శ్రీ [illegible] కారణమని [illegible] చెప్తారు.

—[illegible]

"జీవితమే ఒకనాటకం" లో జానకి, సత్యనారాయణ, ప్రభ, చంద్రమోహన్

చిత్రసమీక్ష

జీవితమే ఒక నాటకం

చేసింది చెప్పాలి. చెప్పింది చేయాలి. అలా కాకుండా వాటిని నటించడం. ఆశకు మించి దురాశపడడం చివరకు జీవితమే ఒక నాటకమవటం, అది అదృష్టం పేరిట సుఖాంతమో, దురదృష్టం పేరుతో దుఃఖాంతమవటమో యీ సమాజంలో మామూలైంది.

అందులో ఓ భాగంగానే ఆచారాలను అంటిపెట్టుకొని పరిస్థితులకు బానిసలై పతనమయ్యే వాళ్ళకు, ఆచారాలను నటిస్తూ మోసాలకు మోసాలు చేసే వాళ్ళకు, వాళ్ళ అలవాట్లు, అలవాట్లలో పొరపాట్లు, 'గ్రహపాట్లు' మధ్య నలిగిపోయే కుటుంబాలకు ప్రతిబింబంగా రూపొందించ గలిగిన బరువైన సెంటిమెంటల్ చిత్రం ఎస్. వి. ఎస్. ఫిలింస్ "జీవితమే ఒక నాటకం"—

నియమనిష్ఠ వంశాచారాలుగా, నీతి, నిజాయితీ, పరువు ప్రతిష్ఠ తిండి ప్రాణాలుగా, దురాశ, దురలవాట్లు అంటరానివిగా పౌరోహిత్యం సాగిస్తూ, పరిస్థితులకు బానిసై దురాశకు లొంగిపోయి ఆ నియమ నిష్ఠలమీద ఆ నీతి నిజాయితీలమీదనే అదృష్ట భ్రమణాలు చేసి, చివరకు తన మరో ప్రాణంగా భావించే భార్య



'వస్తాడే మా బావ' గిరిబాబు

చచ్చిపోయిందని కూడా పరులను వంచించే దాకా పడిపోయి, పతనమైపోయి తనను, తన కుటుంబాన్ని తానే వంచించుకున్న దుర్బలుడు విశ్వనాథశాస్త్రి.

అలాంటి భర్తే ప్రత్యక్ష దైవంగా ఆయన ఆచారాలే తన అలవాట్లుగా, సంతృప్తి పడుతూ, చివరకు ఆయన పొరపాటులే గ్రహపాట్లుగా లోలోపలే కుమిలిపోయి ఆయన అడిగే ఆఖరి వాగ్దానాన్ని నిజం చేసి నలుగురిలో ఆయన మాట నిలబెట్టి కూలిపోయిన "పరమ సాధ్వి" గాయత్రి

ఆ దంపతుల పరువుగా, ఐశ్వర్యం పెరగనే గాక, దాని తాలూకు నియమాలన్నింటినీ నిష్ఠగా పాటిస్తూ, మనసైన ఓ మగువ మాట అతో రెక్కగొట్టినా, కవించినా, కలలు మాత్రమే కంటూ, చివరకు పడిపోతున్న తన తండ్రి పేరుని తానే నిలబెట్టిన "తండ్రిని మించిన తనయుడు" గణపతి.

అణకువ అభిమానం ఆభరణాలుగా గల ఆ అన్న చెల్లెలు రుక్మిణి, ఆధునిక నాగరికత పుటిపడే అల్లరి సుందరి, గణపతికి మనసిచ్చిన అనురాగ వల్లరి సంధ్య, పుట్టటం బ్రాహ్మణవంశంలో నే పుట్టినా, ఆ ఆచారాలను నటించటంచేత కాదని, వాటికి తిలోదకాలిచ్చి తోచినట్లు నడుస్తూ వచ్చిన రుక్మిణి పాలిటి కృష్ణుడిగా నిలిచిన కృష్ణశాస్త్రి - మంచిగా కనిపిస్తూ మధువును, మగువనువాడుగా అనుభవిస్తూ రుక్మిణిని వంచించబూనిన నయవంచకుడు జీవన్,

పౌరోహిత్యాన్ని వృత్తిగా నెగాక గుమస్తాల్లాంటి శిష్యబృందంతో ఫోన్లమీద, ట్రాన్సిస్టర్ మీదనే మంత్ర పఠనాల సాగిస్తూ వ్యాపారంచేసే వయసు మళ్ళినా, ఇద్దిక్కిన మ్యానేజరు శాస్త్రి - వయసుమళ్ళి వుండి వయసున్న వాడితో పోయిన అతని భార్య రమణి.

ఈ పాత్రల చుట్టూ కథను నడిపి జీవితమే, ఒక నాటకం'గా కథనం నడిపిన దాసరి నారాయణరావు మాటలు - మాట మాటకి, మంత్ర, తంత్రాలకు పాత్రలతో వివరణలిప్పిస్తూ డ్రామా నడిపిన తీరుకు బరువైన సెంటిమెంటు తోడై ప్రేక్షకుల బుర్రల్లో వేడిపుట్టిస్తుంది.

దాదాపుగా ఆరంభంలోనే "రెక్కా రెక్కా కలుపుకుంటే - పక్కా పక్కా ఒరుసుకుంటే" అంటూ శ్లోకలక్ష్మి, మోహన్‌బాబు పోటీపడి రెక్కలు కలిపి, పక్కలు కుదిపి అదో మత్తులో ముంచెత్తటంతో ప్రారంభమై, ఆచారాల పరువు బరువుగా, నిబ్బరంగా సాగి వాటి తాలూకు చిలిపి అంటకలలు కరిగి, పరువు దౌర్భాగ్యమై పెరిగి, ఆచారాల నటన దురాశకు మరిగి, బజారుపాలై అదృష్ట చావు నిజమై జీవితమే ఒక నాటకంగా ముగియటంలో దర్శకుడిలో గూడుకట్టుకున్న భావాలు పొంగిపొర్లి ప్రేక్షకుల్ని సెంటిమెంటుతో ముంచెత్తుతాయ్.

అక్కడక్కడా న్యూటరు శాస్త్రి (అయిన) దెబ్బు బ్రాహ్మడి చిట్కాలతో అల్లు రామలింగయ్య నవ్వించినా, వయసు ఆకలి తీర్చే కమ్మనికలగా, చంద్రమోహన్ పరవిన దీప అందాల పొంగులు అల్లరి చేసినా మోహన్ బాబు. ఈశ్వరరావు కవ్వించి, చలాకీగా కదిలినా. విశ్వనాథశాస్త్రి పాత్రలో సత్యనారాయణ, గాయత్రి పాత్రలో జానకి పాత్రల స్వభావాలు మూర్తీభవించినట్లు నటించి ఈ నాటకమే ఒక జీవితంగా చిత్రానికి ప్రాణమై నిలిచారు. క్లిష్టమైన యీ పాత్రలో చంద్రమోహన్ కూడా జయప్రదమైనట్లె.

చక్కని 'డ్రామా'గా చిత్రానికి జీవం పోసిన మణికెమెరా - రమేష్ నాయుడు సంగీతం ధ్వనుల భావాలతో ముడిపడి సాగాయి

శ్రీ ఎం. చంద్రకుమార్ నిర్మించిన యీ చిత్రాన్ని ఆంధ్రలో తారకరామావారు విడుదల చేశారు.

—వీరా.

"నేరం ఎవరిది ?"

సమాజంలో దొంగలివి, దొరలవి వేర్వేరు తరగతులవారున్నారు. అయితే యీ దొరలు దొంగలెలా అయ్యారు...? దొంగలు అలా ఎందుకయ్యారు? అలాగే ఎందుకు మిగిలిపోయారు?

న్యాయం, ధర్మం మూర్తీభవించిన న్యాయవాదిగాను. ఆదర్శ గృహిణిగాను కనిపెంచిన బిడ్డకోసం తపించే తల్లిగాను శ్రీమతి భానుమతీ రామకృష్ణ అత్యద్భుతంగా నటించి, చాలా కాలానికి తెలుగు ప్రేక్షకులకు విందైన విందు సమకూరుస్తున్న చిత్రం ఇది

'జేబు దొంగ'గా అందాల యువ నటుడు జయశంకర్. అతని వలపుల సుందరిగా నిత్య యవ్వని వెన్నిరాడై నిర్మల. మరో అందమైన జేబుదొంగగా కన్నడ సుందరి ముఖ్య భూమికల్లో శ్రీకాంత్, ఎం. ఆర్. ఆర్. వాసు మనోరమ, ప్రభృతులు వివిధ భూమికలు పోషించిన వినోదమయ చిత్రం "నేరం ఎవరిది?"

ప్రతి పాట వరాల మూటగా, ప్రతి దృశ్యం అపూర్వమైన కళాత్మక కావ్యంగా ప్రతి సీను విశిష్టంగా, అన్ని వయస్సుల, అన్ని తరగతుల ప్రేక్షకుల ఆనందానికి అందమైన ప్రదర్శనలా రూపొందిన సులక్షణా మూవీస్ వారి సులక్షణ చిత్రం "నేరం ఎవరిది...?" అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదలవుతుంది.

'నేరం ఎవరిది?' వెన్నిరాడై నిర్మల, భానుమతి

కావలిలో "పగడాల పడవ"

క్షీరాక్షేత్ర కంబైన్స్ బ్యానర్‌పై అరోరా కలర్‌లో శ్రీ యస్. ఆర్. కృష్ణారెడ్డి శ్రీ యర్. వి. కృష్ణారెడ్డి మరియు యస్. బాబా రెడ్డి సంయుక్తంగా నిర్మించుచున్న "పగడాల పడవ" చిత్రం యొక్క మొదటి షెడ్యూల్ మే 20 నుంచి జూన్ నెలాఖరు వరకు కేశేంద్రకొర్రు. అమలాపురం, యానం మొదలగు ప్రాంతములలో షూటింగు పూర్తి చేసుకొని, మూడు వంతుల చిత్రము పూర్తి చేశారు యీ షూటింగ్‌లో శ్రీ దాశరథి వ్రాసిన రెండు పాటలు ముఖ్యాల పైలో- పగడాల పడవ, "చుక్కాని జాబిలి చేరాడు" చిత్రీకరించారు

ఈ చిత్రంయొక్క తదుపరి షెడ్యూలు ఆగష్టు రెండవ వారం నుంచి కావలిలో ప్రారంభించి ఆగస్టు నెలాఖరువరకు షూటింగు జరిపి, చిత్రం పూర్తి చేయుచున్నారు. యీ షెడ్యూలులో మూడవ పాట "జరుగు జరుగు మన్న నేజరుగలేనన్న" పాటను కావలిలో హీరో కళ్యాణ్, హీరోయిన్ పల్లవి మరియు దాదాపు రెండు రెండు వందలమంది జాతర పాటగా చిత్రీకరణ చేయుచున్నారు. యీ షెడ్యూల్‌తో చిత్రము పూర్తి చేయుదురు.

ఈ చిత్రములో కల్యాణ్ పల్లవిలు నాయకా, నాయికలుగా నటించుచున్నారు. వీరితో పాటు విజయలలిత హరినాథ్ మరొక జంటగా శ్రీ యర్రంనేని చంద్రమౌళి, శ్రీ కరవది రంగారావు. వెంకటేశ్వర్లు, సుకుమార్, రతన్ కుమార్, రాధయ్య మొదలగువారు నటించుచున్నారు.

కథ, మాటలు : జయశ్రీ రామారావు.

'పగడాల పడవ'లో కల్యాణ్, పల్లవి

సంగీతం : మంటసాల విజయకుమార్ కెమెరా : శ్రీ బి. కన్నన్, (ఫిలిం ఇన్‌స్టిట్యూట్), ఎడిటింగ్ : శ్రీ బి. లెనిన్ (ఫిలిం ఇన్‌స్టిట్యూట్), నృత్యములు : శ్రీ రణధీర్, స్టిల్స్ : శ్రీ విష్ణు జతిన్, (పెన్ రిలేషన్, శ్రీ దేవానంద్. నిర్వహణ : శ్రీ యస్. సూర్యనారాయణరెడ్డి ప్రొడక్షన్ : పి. లక్ష్మీరెడ్డి సమర్పణ : యస్. బాబా రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : యం. వి. బాబు నిర్మాతలు శ్రీ యస్. ఆర్. కృష్ణారెడ్డి, శ్రీ యర్ వి. కృష్ణారెడ్డి.

'అనుగ్రహం'

నిర్మాత శ్రీ కె వెంకట్రామరెడ్డి రవిరాజ్ ఇంటర్నేషనల్ పతాకం క్రింద ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన 'అనసూయ' చిత్రానికి— 'అనుగ్రహం' అని పేరును మార్పు చేయటం జరిగింది.

విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో 53 రోజులలో తెలుగు, హిందీ భాషలలో ఏకధాటిగా షూటింగు జరిపి చిత్రనిర్మాణాన్ని పూర్తి చేసుకు వచ్చిన రవిరాజ్ ఇంటర్నేషనల్ పతాకం వారు ఈ 'అనుగ్రహం' చిత్రానికి కావలసిన తుది మెరుగులను కూడా పూర్తిచేయటం జరిగింది ఈ మధ్య తెలుగులో తయారయిన చిత్రాన్ని తారకరామా వారు ఆంధ్రలోను, నవభారత్ వారు సీడెడ్‌లోను, శ్రీతారకరామా వారు నైజాంలోను అతిత్వరలో విడుదల చేయుటకు సిద్ధమవుతున్నారు.

కళాభినేత్రి వాణిశ్రీ అనసూయ పాత్రను హృదయరంజకంగా పోషించిన ఈ చిత్రంలో రావుగోపాలరావు, అనంతనాగ్, వేణుగోపాల్, డాక్టర్ ప్రభాకర్, అమ్రేష్ పురి, ప్రకాష్‌నాయుడు సిద్దేష్, స్మితాపాటిల్ నిర్మల, రూప్సి, సులభా దేశపాండే జయవాణి మున్నగు పాత-కొత్త నటీనటులందరూ నటించారు. ఈ చిత్రాన్ని పల్లెసీమలోని వాస్తవిక గృహాలలోను గుడిలోను ప్రకృతి శోభలు విరాజిల్లే పచ్చని పొలాల మీదనూ విఖ్యాత దర్శకుడు శ్రీ శ్యాం బెనెగల్ దర్శకత్వంలో చిత్రీకరించడం జరిగింది.

ఎదను పులకింపజేసే ఓ త్రాచుపాముకు సంబంధించిన అతి సాహసమైన ఓ సన్నివేశాన్ని చిత్రీకరించటంలోనూ, ప్రేక్షకుని మనోహరమైన పల్లెసీమల్లో తన్మయానందంలో విహరింపజేస్తూ, అప్పుడప్పుడూ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తుతూ - చల్లచల్లగా సాగిపోయే ఈ చిత్రకథ చివరి దశలో హఠాత్తుగా ప్రేక్షకుని మస్తిష్కానికి తీరని తీక్షణ సమస్యలా చిక్కు ప్రశ్నను సృష్టించి చిత్రాన్ని ముగింపు చేయుటలో శ్రీ శ్యాం బెనెగల్ దర్శక మేథాశక్తి కొనియాడదగింది. అపూర్వమైనది. శ్రీ ఆరుద్ర సంభాషణలు లిఖించిన ఈ సంచలన చిత్రానికి సహనిర్మాతలు : యం. వరదారెడ్డి, పి. మల్లిఖార్జునరెడ్డి ఛాయాగ్రహణం : శ్రీ గోవింద్ నిహలానీ, సంగీతం : వనరాజ్ భాటియా, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : యం. గుణాకరరావు, పబ్లిక్ రిలేషన్స్ : శ్రీకృష్ణ స్టిల్స్ : ఎం. గోవింద్.

"చాణక్య - చంద్రగుప్త"లో ఎన్. టి. రామారావు మంజుల



"అనుగ్రహం" లో అమ్రేష్‌పురి

'ఫిల్మ్ యాక్టింగ్'లో శిక్షణ

సినిమాలలో అన్ని రకాల పాత్రల పోషణకు సమర్థులుగా తయారు చేసేందుకు 6 మాసాల కోర్సు ప్రకటించబడింది శ్రీమతి టి. వరలక్ష్మి నిర్వహించే యీ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ శిక్షణకు మగ, ఆడ తేడాలేదు. కుల, మత, వయోపరిమితి లేదు. అయితే తెలుగుమాట్లాడే, చదువుకున్న వారై వుండాలి.

ఉత్సాహంవున్న వారెవరైనా ఒక పుల్ సైజ్, ఒక ప్రొఫైల్, ఒక బస్టు ఫోటో అను దరఖాస్తు ఫారంతోపాటు పంపవలెను దరఖాస్తుఫారం కోసం వెంటనే రు. 25 శ్రీమతి టి. వరలక్ష్మి, 36 ఎల్డామ్స్‌రోడ్, ఆల్వార్ పేట, మద్రాసు- 60018 కు మనియార్డరు చేయవలెను.



'గంగ-యమున-సరస్వతి'లో నాగభూషణం, సూర్యకాంతం

సంజీవరెడ్డి జీవితంపై డాక్యుమెంటరీచిత్రం

భారత నూతన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జీవితంపై విజయవాడ నోవా మూవీసువారు కలర్‌లో డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు

ఈ విషయాన్ని చిత్రాన్ని నిర్మించుతున్న శ్రీ బి. వి. సూర్యారావు, శ్రీ ఎ. ఎల్. రాముడు తెలియచేశారు ఈ చిత్రం షూటింగు తిరుపతిలో ఆగష్టు 17న ప్రారంభమవుతుంది సెప్టెంబరు ఆఖరుకి పూర్తవుతుంది

సంజీవరెడ్డి బాల్యందగ్గరనుండి రాష్ట్రపతి అయ్యేవరకు జరిగిన ఘటనలను చిత్రీకరిస్తారు చిత్రానికి "మాన్ బోరన్ టూ బి ది ప్రెసిడెంట్" అని పేరు పెట్టారు.

భగవాన్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం.1

భగవాన్స్ వారి, ప్రొడక్షన్ నెం 1. మొదటి షెడ్యూల్ పూర్తయింది - యీ షెడ్యూల్లో డైనమిక్ హీరో రంగనాథ్, బ్యూటీక్వీన్ - దీప, విలన్ త్యాగరాజు మొదలయిన వారు పాల్గొన్నారు,

రెండవ షెడ్యూల్ 26-7-77 న ప్రారంభమై వరుసగా నాలుగు రోజులు జరిగింది. ఇందులో పై నటీనటులతో పాటు జయమోహన మాస్టర్ మురళి, నిర్మల, విజయలక్ష్మి జయసుధ (గెస్టు) మొదలైన వారు పాల్గొన్నారు.

విశ్వప్రసాద్ కథ మాటలు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రానికి నిర్మాతలు కె కాశీ విశ్వేశ్వరరావు కె. యమ్ నాయుడు ఆనోప

భగవాన్ ప్రొడక్షన్స్ వారి చిత్రంలో దీప

మేకప్ డైరెక్టర్ యస్. పి. రంగారావు సంగీతం సత్యం కెమెరా-నాగేశ్వరరావు, ప్రొడక్షన్ మేనేజర్. మోహన్‌నాథ్.

చిత్ర విచిత్రమైన కథా సంవిధానం గల పై చిత్రాన్ని డిసెంబరులో విడుదల చేయ్యాలని నిర్మాతలు సంకల్పించుకున్నారు.

"భద్రకాళి"

ఊరికవతల పాడుబడిన ఓ బ్రహ్మాండమైన కాళికాదేవి గుడిలో కన్నూ మిన్నూగానని ఓ కామాంధకారుడు ఒక అమ్మాయిని చెరపబోగా అతడిచేతిలో ప్రాణం వదిలింది ఆ దృశ్యాన్ని తిలకించిన గాయత్రికి మతి చలించటంతో ఆమె తన భర్తకే విధివశాత్తున దూరం కావలసివచ్చింది పిచ్చిదానిలా మారిన గాయత్రి కళ్ళముందే అదే గుడిలో మరో అబల దుష్టుడి కబంధ హస్తాల్లో చిక్కి బలికాబోవడమే కాకుండా, ఒక పసిబిడ్డ గూడా అగ్నికి ఆహుతి కాబోవటం తిలకించి ఉగ్రురాలైంది. ఆమె రెండు నేత్రాలలోంచి అగ్నిజ్వాలలు ప్రజ్వరిలాయి తీక్షణంగా "ఒరేయ్! నీ పాలిట మృత్యు దేవతను! నీ చావు చూస్తాను హంతకుడా!' అంటూ ప్రళయకాల రుద్రదేవతలా ఆ కసాయివాడి పైకి ఉరుములా ఉరికింది 'రావే! గూటిలో చిక్కిన చిన్నదానా ... నిన్నూ అనుభవిస్తాను' అంటూ ఆ కామాంధకారుడు మూర్ఛపోయిన ఆ యువతిని వదలిపెట్టి గాయత్రిపైకి పరుగెత్తాడు. పాడుపడిన ఆ గుడిలో పతివ్రతా దేవతలా ఉగ్రావతారంలో నిలబడి చూస్తున్న కాళికాదేవి శిలావిగ్రహం యిక సహించలేక పోయింది ఆ దుష్టుడి దురహంకారాన్ని గాయత్రిని పట్టుకోవాలని కన్నూగానక మహిషాసురుడిలా గంతులేసిన ఆ దుర్మార్గుడి పొట్టలోకి ఆ దేవి త్రిశూలం మెరుపులా చీల్చుకుపోయింది మరుక్షణంలో.

హృదయానికి గగుర్పాటు కలిగించే ఈ రౌద్ర సన్నివేశం సిసి భరత్‌వారు బ్రహ్మాండంగా నిర్మించిన భద్రకాళి"చిత్రంలోనిది. గాయత్రిగా జయప్రద, ప్రతిభా వంతంగా నటించిన ఈచిత్రంలో గుమ్మడి. మురళిమోహన్, అల్లు రామలింగయ్య. కె విజయ, గిరిజారాణి, నిర్మల, పండరీబాయి మరియు నూతన నటుడు రాజశేఖరరెడ్డి మున్నగు నటీనటులందరూ నటించారు.

అన్ని అలంకరణలతో చిత్ర నిర్మాణం పూర్తయి విడుదలకు సిద్ధంగా వున్న ఈ చక్కని ఫ్యామిలీ సెంటిమెంటు కథాగమనం గల సాంఘిక చిత్రాన్ని అన్నపూర్ణావారు సెప్టెంబరులో రిలీజ్ చేయనున్నారు..

'చిన్ని చిన్ని కన్నయ్యా. కన్నులలో వెన్నయ్యా' అని శ్రీ దాశరథి రచించినపాట, 'అడిగావే అక్కడ యిక మాకో యిక్కడ' అని శ్రీ కొసరాజు వ్రాసినపాట. శ్రీ దేవులపల్లి, శ్రీ కొసరాజుగారలు వ్రాసిన మరో రెండు పాటలు ఈ చిత్రాన్ని తిలకించే ప్రేక్షకుల వీనులకు మధురమైన విందు నందించగలవు. సంగీతం ఇళయరాజా, కెమెరా: విశ్వనాధరాయ్, మాటలు : బొల్లిముంత శివరామకృష్ణయ్య కళ: తోట నృత్యం చోప్రా, కూర్పు. కందస్వామి ప్రెస్ రిలేషన్స్ శ్రీకృష్ణ స్టిల్స్: సారధి సమర్పణ స్క్రీన్‌ప్లే దర్శకత్వం ఎ. సి. త్రిలోక్‌చందర్, ఎం ఏ. తమిళదేశంలో రెండు వందల రోజులకు పైగా దిగ్విజయంగా ప్రదర్శించబడిన చిత్రం ఈ భద్రకాళి.

"రాసలీల" కమల్ హాసన్, జయసుధ

చిత్రసమీక్ష

రాసలీల

అందాల ఏకాంతం వెదకని ఓ జయసుధలాంటి అమ్మాయిలు వయసొచ్చిన అమ్మాయి కళ్ళలో ఆవేదన, ఏదో ఆశ- కోరికలు అలల్లా సుడులు తిరుగుతున్నాయి వయసు పొంగు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆ పిల్ల కోర్కెలు తీరేవయసు రాకుండానే వితంతువైన కన్నెపిల్ల చేవికొంపమో ఎదురు చూసే ఆ కళ్ళకు. ఎక్కడికో వెళ్ళాలని తపనపడే ఆకాళ్ళకు అన్న అలోచనలబంధాలు వేశాయి.

ఆ కళ్ళ ఎదుట వుంది ఓ అమాయకుడు వయసొచ్చినా మనస్సు కోర్కెలు తెలియని కమల్‌హాసన్ లాంటి అమాయకుడు. ఆమె కళ్ళు అతన్నే ఆశగా చూశాయి ఇంట్లో ఎవరూ లేనివేళ ఆమె కాళ్లు అతని గదికి తీసుకెళ్లాయ్ ఎన్నోసార్లు తపించిపోయిన ఆమె చేతులు అలా అలా సాగి అతన్ని అందించాయి. కంగారుపడే అతనిలో చలనం కలిగించాయి. ఆ చేతులూ కలిశాయి. మెలివేశాయి. ఇక తాను అతనికే అర్పితం అనుకుంది. కానీ అన్నయ్య ఆవేశం అతనిని పూరొదిలి పారిపోయేలా చేసింది. పట్నం చేరిన ఆ అమాయకుడు మధువు - మగువుల మధ్య ఎన్నో రాసలీలలు కళ్ళారా చూశాడు అతన్ని వెంటాడుతూ వచ్చిన ఆమె అన్నయ్యకూడ చూశాడు పైగా తాను కూడా ఆ మధువు, మగువ మత్తులో పడ్డాడు అది వయసు వాంఛ చేసే నేరంగా గ్రహించాడు చెల్లెలు కోర్కె తీర్చాలని యింటికి తెచ్చాడు అంతా ఆనందం —అందరిలో ఆనందం. కానీ అది అనన్యంగా జరిగింది, జరగరానిదే జరిగిపోయింది.

వయసుకు, మనసుకు వుండే అలోచనలు ఆశల యేలాంటి లీలలు చేయిస్తాయో చూపిన యీ 'రాసలీల' చిత్రాన్ని ఆర్ జె టి. ఫిలింస్ వారు నిర్మించారు.

పాత్రలు, పాత్ర పోషణలు, సన్నివేశాలు అతి సహజంగా వుండి ఆలోచన కలిగించేలా, వయసు పొంగులాగే ప్రేక్షకుల ఉద్రేకానికి ఉత్కంఠత కలిగించేలా చిత్రీకరించాడు దర్శకుడు శంకర్ నాయర్.

ఆ "దృశ్యం" ఎప్పుడా ఎప్పుడా అని వూహించే ప్రేక్షకుడిని కమల్‌హాసన్ అమాయక చూపులు మెల్లగా జయసుధ యవ్వనం పొంగుల తాపులు మెత్తగా కూర్చోబెడతాయి. డ్యూయెట్లు లేకపోయినా పాటలు సలీల్‌చౌదరి సారథ్యంలో సరసంగా సరదాగా సాగుతాయి

భాష మలయాళమే అయినా భావాన్ని అందరూ అందుకోగలిగే రీతిలో అందంగా అర్థవంతంగా తీయబడిన యీ చిత్రంలో మాటలు ఓ మనసున్న అరిందలా కవ్విస్తున్న, రాజశ్రీ యవ్వనోద్రేకాల తాలూకు మధురంగా అలరించే ఈ చిత్రాన్ని ఆంధ్రలో విజయచిత్ర ఫిలింసువారు విడుదల చేశారు

—వీరా

'కోయిలమ్మ కూసింది' చిత్రం దాదాపు పూర్తి

[illegible] చేనేత కార్మిక-సమస్యల నాధారంగా రూపొందించిన కుటుంబ కథ నాధారంగా హైదరాబాదులోని యువ కళాకారుల మొట్టమొదటి ప్రయోగాత్మకమైన చిత్రం "కోయిలమ్మ కూసింది" చిత్రీకరణ దాదాపుగా పూర్తయింది.

దాసాజీ అర్జుపిక్చర్సువారి ఈ తొలి చిత్రం మచిలీపట్నం సమీపంలోని పోతవరం గ్రామంలో పూర్తిగా అవుట్‌డోర్‌లో చిత్రీకరించినట్లు యువదర్శకుడు శ్రీ వై. ఆర్. బాబు యిక్కడ పత్రికలవారికి తెలిపారు ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ పత్రికా గోష్ఠిలో జరిగిన కార్మిక శాఖమంత్రి శ్రీ టి. అంజయ్య పాల్గొన్నారు

ఈ చిత్రంలో వెండి తెరకు పరిచయం కాబోతున్న నూతన నటీనటులు శ్రీయుతులు విజయకుమార్, రాజా, సుబ్రహ్మణ్యం ఆచారి వెంకటరత్నం డా॥ కొండవర్తి శ్రీమతి జయప్రియారెడ్డి కుమారి భావపీలతో పాటు కెమేరామెన్ శ్రీ ప్రభు అర్ట్ డైరెక్టర్ రమేష్ తదితరులుకూడ యీ పత్రికాగోష్ఠిలో పాల్గొన్నారు.

శ్రీశ్రీ, సుగంబాబు కథ, మాటలు పాటలు వ్రాయగా పెండ్యాల సంగీతం సమకూర్చారు ఈచిత్ర నిర్మాతలు యన్. వెంకటేశ్వరరావు, చిన్నయ్య చౌదరి,

'ఆణిముత్యాలు'లో మాదాల రంగారావు

విజయవాడలో కొత్త ఫిలిం పంపిణీ సంస్థలు

విజయవాడ, గాంధీనగరంలో యిటీవల రాజేంద్ర ఫిలింస్ అనే నూతన ఫిలిం పంపిణీ సంస్థ ఏర్పడ్డది ఈ సంస్థ కొన్ని తెలుగు చిత్రాలను రిలీజు చేస్తుంది,

* * *

విజయవాడ గాంధీనగరంలోనే ఈశ్వర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ అనే నూతన సంస్థ ఏర్పాటయింది ఈ సంస్థ కూడా తెలుగు చిత్రాలను విడుదల చేస్తుంది.

శోభన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్న లక్ష్మీఫిలిం కంబైన్స్‌వారి ద్వితీయ వర్ణచిత్రం

శ్రీమతి కృష్ణవేణి సమర్పణలో ద్వితీయ వర్ణచిత్రంలో శోభన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్న లక్ష్మీ ఫిలిం కంబైన్స్‌వారి ద్వితీయ భారీ వర్ణచిత్రం జులై 2వ తేదిన ప్రారంభమై ఇప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తయింది. కొన్నిముఖ్యమైన సన్నివేశాలతో పాటు రెండు పాటలచిత్రీకరణ కూడా జరిగింది.

ఈ రంగుల చిత్రంలో తండ్రి కొడుకులుగా శోభన్ బాబు, ప్రశంసనీయంగా నటించినట్లు రషెస్ చూసిన వారు అభిప్రాయపడుతున్నారు.

తండ్రి, కొడుకుల పాత్ర పోషణకు హీరో శోభన్‌బాబు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నట్లు, యింతవరకు తయారయిన చిత్రం ప్రస్ఫుటం చేస్తోంది.

శోభన్ బాబు సరసన జయచిత్ర కుమారి దీప నాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యనారాయణ గుమ్మడి రాజబాబు మాడ విజయకుమార్ జయమాలిని పండరీబాయి హలం. దేవి స్వప్న ఇదితర ముఖ్య పాత్రధారులు. టి వరలక్ష్మి మరొక ముఖ్య పాత్రను చేపట్టారు

యీ చిత్రాల దర్శకుడు శ్రీ యస్. డి. లాల్ దర్శకత్వంలో మెరుగులు దిద్దుకుంటున్న యీ చిత్రానికి గొల్లపూడి మాటలు సత్యం సంగీతం, బాలకృష్ణ ఛాయాగ్రహణం వాహిని కళ కోటగిరి గోపాలరావు కూర్పు సమకూరుస్తున్నారు అభిరుచి గల నిర్మాత్రి శ్రీమతి యస్ ఆర్ అనూరాధాదేవి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఫ్యాన్ పిక్చర్స్ పంపిణీదారులు ఈ చిత్రం నవంబరులో విడుదల.



కాంతారావు విజయలలిత విజయనిర్మల "పంచాయితీ"

250 మంది గిరిజనుల సామూహిక నిరశనం

డిమాండ్ల సాధనకై అడ్డతీగల తాలూకా ఆఫీసుముందు

(విశాలాంధ్ర విలేకరి)

అడ్డతీగల, ఆగస్టు 19

తూర్పుగోదావరిజిల్లా అడ్డతీగల తాలూకా ఆఫీసుముందు ఈ నెల 15 వ తేదీన 25 మంది గిరిజన గిరిజనేతరులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 24 గంటలపాటు సామూహిక నిరాహారదీక్ష జరిపారు.

సాయంత్రం శ్రీ కోటం అబ్బాయి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో ఏలేశ్వరం పర్మెంట్ శ్రీ ఆకుమండ పాండు రంగస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు అయినా ఏజన్సీ ప్రాంతంలోని గిరిజనుల పరిస్థితులు మెరుగు పడలేదని అన్నారు. గిరిజనులు తమ కోర్కెలు సాధించుకునేదాకా ఐక్యంగా పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీ హనుమంతు సత్యనారాయణ ప్రతిపాదించిన తీర్మానాలను సభ ఆమోదించింది.

అత్యవసరపరిస్థితిని అవకాశంగా తీసుకొని శ్రీ అనకల్లా కాలంలో చట్టవ్యతిరేకంగా పేద రైతులకు ఇచ్చిన పట్టాలపై హరిజనులు గిరిజనేతరుల మధ్య వైషమ్యాలు సృష్టించేసులను, భూస్వాములు వడ్డీవ్యాపా

కోట్ల రూపాయలు దిగమింగటానికి తీసిన కొండ సర్టిఫికెట్లు రద్దు చేయాలని కోరింది. శివరామన్ కమిటీ సిఫారసు ప్రకారం రు. 60 లక్షల మేరకు దుబారా జరిగిన క్వారేషన్ వ్యవహారంపై దర్యాప్తు జరిపించాలని, పోటీ మార్కెట్‌లో చింతపండు కొనేందుకు అనుమతించాలని, బియ్యం స్తాలను కార్డు పద్ధతిలో పంచిపెట్టాలని, శ్రీ శంకరన్ హరిజనులకు ఇచ్చిన పట్టా భూముల్లో ఇళ్లుకట్టించి, ఎద్దు, 2 ఎకరాల భూమి పునరావాసం కల్పించాలని కోరింది.

గిరిజన ప్రాంతంలోని నక్సలైట్ ఖైదీలను విడుదల చేయాలని, గిరిజన ప్రాంతాలలో షుగర్ మిల్లు, బీడీ ఆకు పరిశ్రమలు నెలకొల్పాలని, ఏజన్సీ ప్రాంతంలో అంపండి జీతస్తున్న రజకులను, బ్రాహ్మణులకు పనిముట్లు, ఇళ్ళ సదుపాయం కల్పించాలని, రిజర్వ్ ఫారెస్టులో కలిపివేసిన ఎకరాల భాగభూములను, సాగుకు యోగ్యమైన భూములను పంపకం చేసి అధిక ఉత్పత్తికి తోడ్పడాలని కోరింది.

వర్షం కురుస్తున్నప్పటికి లెక్కచేయక 48 గ్రామాల నుండి 600 మంది తరలుతూ వచ్చారు. వారందరికి శ్రీయుతులు పతివల్లి సత్యనారాయణరాజు, మూకరాజు, రాకి అప్పారావు, నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు

విజయవాడ, ఆగస్టు 20

అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసరు అందజేసిన 20-8-77 ధరలు (క్వింటాల్‌కు సంచి సొమ్ముల మినహా)

ధాన్యం	మసూరి	అక్కుళ్ళు
విజయవాడ	114 66	94 00
బియ్యం		
విజయవాడ	195.00	162.00
అపరాలు	కందులు.	మినుములు
విజయవాడ	280.00	300 00
రాజమండ్రి	[illegible]	285 00
గుంటూరు	270.00	308 00
	పెసలు	శనగలు
విజయవాడ	200.00	215.00
రాజమండ్రి	245 00	—
గుంటూరు	203 00	159 00
బెల్లం	1వ రకం	2 వ రకం
తాడేపల్లిగూడెం	—	—
ధనియాలు		
గుంటూరు		600 00
మిర్చి	1వ రకం	2వరకం
గుంటూరు	700 00	600.00
పసుపు	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	—	—
కడప	—	—
నంద్యాల	375 00	930.00
కొబ్బరికాయలు (1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	800 00	850 00
పాలకొల్లు	740 00	800 00
రాజమండ్రి	625.00	750.00
వేరుశెనగ	పప్పు	నూనె
విజయవాడ	—	1010 00
చింతపండు	1వ రకం	2 వ రకం
విజయవాడ	[illegible]	290 00
బంగారం 619 00		వెండి 1182
బంగారం- వెండి	కిలో వెండి	పవను బంగారం
విజయవాడ	1162.00	620.00

విశాఖ పట్టణంలో బస్సు ప్రమాదంలో ఇద్దరి మృతి

విశాఖపట్నం, ఆగస్టు 20

స్థానిక కె. జి. ఆసుపత్రి వద్ద మెయిన్ రోడ్డుపై నిన్న ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. మరొక వ్యక్తి కె. జి. ఆసుపత్రిలో ఉదయం 8-15 గం.లకు చనిపోయాడు. 13 వ నెంబరు సిటీ బస్సు ఎ. ఎ. ఏ. 4280 అక్కడ సర్కిల్‌లో తలక్రిందుగా పడిపోయి, ఎదురుగావున్న సరస్వతీ శానిటరీ షో రూమ్‌ను ఢీ కొంది. ఫలితంగా రు. 6వేలు నష్టం సంభవించింది. సరస్వతీ శానిటరీ షో రూం ప్రొప్రైటరు భార్య కొడుకు సామాను సర్దుకుండగా యీ ప్రమాదం సంభవించింది. వీరిద్దరు ప్రమాదం నుండి తప్పించుకో గలిగారు. ప్రమాద కారణం యింకా తెలియలేదు.

బస్సు అజాగ్రత్తగా విపరీతమైన వేగంతో తమ బస్సును ముందుపోనివ్వాలనే కోర్కెతో డ్రైవ్ చెయ్యడం ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

జి. వేణుగోపాలరావు అక్కడికక్కడే చనిపోయారు. గాయాలు తగిలిన వి. రవీశ్, మరో 15 మందిని ఆసుపత్రిలో చేర్చారు. 10 మందికి ప్రథమ చికిత్స చేసి అప్పుడే పంపివేశారు. ఐదుగుర్ని ఇన్‌పేషెంట్లుగా వుంచి, చికిత్సచేస్తున్నారు. గాయపడిన వారిలో శ్రీ పి. వి. సుబ్బారావు పరిస్థితి ప్రమాదకరంగా వుందని ఆసుపత్రి డాక్టర్లు తెలియచేశారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ భాస్కరరావు, కమాండెంటు శ్రీ జగన్నాథరావు, ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనరు శ్రీ సుందరరావు, యితర అధికారులు ప్రమాద స్థలాన్ని చూసి వెళ్ళారు.

ఇన్‌స్పెక్టర్ శ్రీ రామరాజు, డి. యస్. భాస్కరరాజు కమాండెంటు నాయకత్వం క్రింద కేసు దర్యాప్తుచేస్తున్నారు. [పి. వి]

బాగ్‌లింగంపల్లిలో గృహ నిర్మాణ పథకం

హైదరాబాద్, ఆగస్టు 20

జంట నగరాలలోని బాగ్ లింగంపల్లి ప్రాంతంలో 51½ ఎకరాలలో పేద, అల్ప ఆదాయ వర్గాల, మధ్యతరగతుల వారికి గృహాలు నిర్మించే ఒక పథకాన్ని రూపొందించామని దీనికి కేంద్రం అనుమతిని కోరుకున్నామని, గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ దర్మారెడ్డి నిన్న విలేకరులకు చెప్పారు.

జంట నగరాలలోని ఖాళీస్థలాలలో గృహనిర్మాణ పథకాలను రూపొందించాల్సిందిగా హౌసింగ్ బోర్డును కోరామన్నారు. [illegible] ఢిల్లీ వెళ్ళి గృహ పథకాలకు కేంద్రం అనుమతి కోరుతామన్నారు.

బాగ్‌లింగంపల్లిలో ఒక్కొక్క ఇంటికి రు 15 వేలు చొప్పున 20 ఎకరాలలో 1910 ఇండ్లు నిర్మించదలచామని, మిగతా స్థలంలో అల్ప ఆదాయ వర్గాలు, మధ్య ఆదాయ వర్గాలకు ఇండ్లు నిర్మిస్తామన్నారు.

జనగామలో 450 ఇండ్లను నిర్మించేపథకానికి మంజూరు చేశామన్నారు.

జంటనగరాల్లో స్థలం అద్దెను ప్రభుత్వమే భరించి ఇండ్లు నిర్మించే మార్గదర్శక పథకం రూపొందించామన్నారు.

యస్. యస్. సి సప్లిమెంటరీ పరీక్షలు సెప్టెంబరు 20 నుండి

హైదరాబాదు, ఆగస్టు 20

రాష్ట్రంలో సెప్టెంబరు 20 వ తేదీ నుండి యస్. యస్. సి. సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. యీ పరీక్షలకు 175 వేలమంది అభ్యర్థులుహాజరవుతారు. రోజుకు ఒక్కొక్క సబ్జెక్టులో పరీక్ష జరుగుతుంది.

విశాఖ షిప్‌యార్డ్ కార్మికులకు నెలకు రు. 45ల అదనపు చెల్లింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం - కార్మికుల మధ్య నిన్న యిక్కడ కుదిరిన ఒక నూతన ఒప్పందంవల్ల షిప్‌యార్డ్‌లోని 5 వేలమంది కార్మికులు నెలకు కనీసం రు. 45 కు తగ్గకుండా లాభం పొందుతారు.

వారంరోజులపాటు జరిగిన సంప్రదింపుల అనంతరం కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ చొరవతో ఈ ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం క్రింద షిప్‌యార్డ్ క్వార్టర్సు వెలపలనుండి వచ్చే కార్మికులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్సు క్రింద నెలకు రు. 20 అదనంగా యిస్తారు.

విశాఖపట్టణాన్ని 'బి' క్లాసు నగరంగా ప్రకటిస్తూ కార్మికులకిచ్చే ఇంటి అద్దె అలవెన్సును 10 శాతం నుండి 15 శాతానికి పెంచడానికి ఒప్పందంలో అంగీకరించారు. మూడవ వేతన కమిషన్ సిఫార్సు మేరకు కార్మికులకు సెలవు ప్రయాణం కన్సెషన్‌ను యిస్తారు.

నూతన ఒప్పందం క్రింద 1974 ఏప్రిల్ 17 నుండి వేతన స్కేళ్ళు వర్తిస్తాయి. 1977 జూలై నుండి కార్మికులకు చెల్లిస్తారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి వెంగళరావు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 20

ఈ నెల 24, 25 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశాలలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 23 వ తేదీ సాయంత్రం ఢిల్లీ వెళ్తున్నారు.

సచివాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ వర్కింగ్ కమిటీ సమావేశాలలో రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి కొత్త అధ్యక్షుని ఎంపిక చేసే కమిటీని పునర్వ్యవస్థీకరించదలుచున్నారా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ సమావేశాలకు సంబంధించిన ఎజెండా తన వద్ద లేదన్నారు.

దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం వాయిదా

ఈ నెల 24 న ఢిల్లీలో జరుగవలసిన మహారాష్ట్ర కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశంలో ఒక్కొక్క రాష్ట్రం నుండి 5 శతకోటి ఘనపుటడుగుల నీటిని మద్రాసుకు తరలించే అంశంపై చర్చ జరగాల్సి వుందని కాని ఆ సమావేశం వాయిదా పడినట్లు వర్తమానం అందిందని ముఖ్యమంత్రి తెలిపారు.

పరిశ్రమల గౌరవ సలహాదారు

పరిశ్రమలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ప్రొఫెసర్ వై. నాయుడమ్మను నియమించినట్లు శ్రీ వెంగళరావు తెలిపారు.

శ్రీ నాయుడమ్మ మంచి అనుభవజ్ఞుడని, ఎట్టి వేతనం లేకుండా గౌరవ సలహాదారుగా పనిచేయడానికి ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. 10రోజులక్రితం ఈ నియామకం జరిగిందని చెప్పారు.

భారతశాస్త్ర పరిశోధనా మండలిమాజీ డైరెక్టర్ జనరల్ అయిన శ్రీనాయుడమ్మ ప్రస్తుతం మద్రాసులో వుంటూ కేంద్ర చర్మ పరిశోధనాసంస్థ నిర్వహణ బాధ్యతలను చూస్తున్నారు.

పోలీసుల గస్తీ

రాజధానిలో యిటీవల జరిగిన గృహ దోపిడీల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆ ఘటనలపై పోలీసులు చర్య తీసుకుంటున్నారని, ముందు జాగ్రత్తకై రాత్రిళ్లు జంటనగరాలలో పోలీసు గస్తీలను ముమ్మరం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు.

హైదరాబాద్ హౌస్‌కు రాష్ట్రపతి మకాం మార్పు?

న్యూఢిల్లీ, ఆగస్టు 20

రాజధానిలో రాష్ట్రపతి నూతన నివాస గృహం హైదరాబాద్ హౌస్ కావచ్చు.

ఈ విషయంలో తుది నిర్ణయం శ్రీ సంజీవరెడ్డికే వదిలి వేశారు. రాష్ట్రపతి భవన్ నుండి నిరాడంబరమైన వాతావరణానికి మారిపోతానని ఆయన అంతకు ముందు తెలిపారు.

న్యూఢిల్లీలో న్యూ ఇండియా గేట్ వద్ద హైదరాబాద్ హౌస్ వుంది. నైజాం నవాబు ఒకప్పుడు తన అధికార నివాసానికి ఈ భవనం నిర్మించారు. ప్రస్తుతం దీన్ని ఎక్కువగా విదేశీ ప్రముఖులకు అతిథి గృహంగా వినియోగిస్తున్నారు.

తీన్ మూర్తి భవన్ ప్రధాన మంత్రి నివాస గృహంగా మార్చే తలంపు వదులుకున్నారు. బ్రిటిష్ కమాండర్ ఇన్ చీఫ్ మాజీ నివాసమైన ఈ భవంతికంటె నిరాడంబరంగా వుండే గృహం కావాలని శ్రీ మొరార్జీ తెలిపారని కేంద్రగృహనిర్మాణ మంత్రి శ్రీ సికిందర్ భక్త్ చెప్పారు.

ఏమైనప్పటికీ ప్రస్తుతం నెహ్రూ స్మారక మ్యూజియంగా ఉన్న తీన్ మూర్తి భవన్‌ను ప్రయోజనకరమైన పనికి వినియోగించాలని శ్రీ భక్త్ గట్టిగా చెప్పారు.

కాబినెట్ మంత్రులకు మరింత చిన్న గృహాలు నిర్మించాలని ప్రభుత్వం భావన. ఎందుకంటే రాజధానిలో భూముల కొరత నానాటికి పెరుగుతోంది. అలాంటప్పుడు విస్తారమైన ఆవరణంతో బ్రిటిష్ వారు నిర్మించిన పెద్ద బంగళాలలో మంత్రులు నివసించడానికి అర్థంలేదు. ఈ మార్పువల్ల వచ్చే భూములను మరింత మంచి పనికి వాడవచ్చునన్నారు.

సినీ ఎగ్జిబిటర్ల రిట్ పిటిషన్లు

అనుకూలంగా హైకోర్టుతీర్పు

హైదరాబాదు, ఆగస్టు 19

వినోదపుపన్నును అధికారులు తిరిగి అంచనా వేయడాన్ని సవాలు చేస్తూ అనేక మంది సినిమా ఎగ్జిబిటర్ల తరపున దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లకు అనుకూలంగా హైకోర్టు తీర్పిచ్చింది.

వినోదపు పన్నును 1976 జులై 1 న తిరిగి అంచనా వేశారు. అందువల్ల వినోదపు పన్ను నిబంధనలలోని 26 వ నిబంధన క్రింద నూతన పన్ను పైన పేర్కొన్న తేదీకి ముందు నుండి అమలు జరపరాదని ఎగ్జిబిటర్లు రిట్ పిటిషన్‌లలో సవాలు చేశారు.

ఈ వాదనను చీఫ్ జస్టిస్ బి. జె. దివాన్, జస్టిస్ కె. అమరేశ్వరిలు నాయకత్వాన గల డివిజన్ బెంచ్ ఆమోదిస్తూ 1976 జులై ఒకటి తర్వాత నుండిమాత్రమే తిరిగి అంచనా వేసిన వినోదపు పన్నును అమలు చేయాలని అధికారులను ఆదేశించింది.

శ్రీ ఫెర్నాండెజ్ బాధ్యతారహిత ప్రకటన

కాంగ్రెస్ శాసనసభ్యులఖండన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 20

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేసిన ప్రకటనను ముగ్గురు కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీయుతులు యం. వెంకటరెడ్డి, కాసాని నారాయణ, టి. పురుషోత్తమరావులు తీవ్రంగా విమర్శించారు.

ఇలాంటి ఎత్తుగడలు తన తప్పులను సవరించుకునేందుకు దోహదకారి కాబోవని శ్రీ ఫెర్నాండెజ్ గుర్తించాలని వారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై వెంగళరావు నాయకత్వానగల కాంగ్రెస్ ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ చర్యలు ప్రజల అభిమానాన్ని పొందాయి.

పరిస్థితి క్షీణిస్తోందని జయప్రకాశ్ నారాయణ్ కూడా గుర్తించారు. జనతాపార్టీ అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ శ్రీ ఫెర్నాండెజ్ ఆత్మపరిశీలన చేసుకోకుండా తమ స్వంత సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా అత్యంత బాధ్యతారహితమయిన, తప్పుడు ఆరోపణలతో పత్రికా ప్రకటనలు విడుదలచేస్తున్నారు.

విద్యుత్ వినిమయ రైతుల సంఘం కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 20

ఈ నెల 12 వ తేదీ హైదరాబాద్ సరోజినిదేవి హాలులో జరిగిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి వినిమయ రైతుల మహాసభకు హాజరయిన ప్రతినిధులు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మాజీ కేంద్రమంత్రి పార్లమెంటు సభ్యులు శ్రీ కె వి రఘునాథరెడ్డి అధ్యక్షులుగా, ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ వై వి కృష్ణారావు, రాష్ట్రచెరుకు ఉత్పత్తిదారులసంఘం అధ్యక్షులు శ్రీ యం నారాయణరెడ్డి శ్రీ బసికల్లు సదాశివన్‌లు ఉపాధ్యక్షులుగా, ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ యస్ రామచంద్రారెడ్డి (యం యల్ ఎ) కారుమూడి సత్యనారాయణరెడ్డి పూల సుబ్బయ్య కార్యదర్శులుగా మరో 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. [పి వి]

తెనాలిలో ఆర్. టి. సి. బస్సుల దిగ్బంధం

ఆందోళన చేస్తున్న చేనేత కార్మికులచే

తెనాలి, ఆగస్టు 20

తెనాలిలో నిన్న మూడుచోట్ల గంటసేపు ఆర్. టి. సి బస్సులను నిలిపి వేయడంతో చేనేత కార్మికుల ఆందోళన నూతన రూపాన్ని తీసుకుంది.

ఆందోళన చేస్తున్న వెయ్యిమంది చేనేత కార్మికులు సుల్తానాబాద్, వైకుంఠపురం, ఏ. ఎస్. ఆర్. కళాశాలవద్ద బస్సుల రాకపోకలను నిలిపివేశారు

పోలీసులు వచ్చారు కాని జోక్యం చేసుకోలేదు.

చీరాలలో ఆందోళన చేస్తున్న చేనేత కార్మికులలో ఒకరిని అరెస్టు చేశారు. కాని బాపట్ల సబ్‌జైలులో ఖాళీలేక పోవడంతో కొద్ది గంటల అనంతరం విడుదల చేశారు. నిన్న అరెస్టులలో మొత్తం 740మందిచేనేత కార్మికులకు జైలుశిక్షలు విధించారు. అందులో 64 మంది మహిళ లున్నారు.

అక్కల కోటయ్య హెచ్చరిక

చేనేత కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించ నట్లయితే ఆందోళన హైదరాబాదుకు విస్తరిస్తుందని ప్రకాశం జిల్లా చేనేత కార్మికుల సత్యాగ్రహ కమిటీ అధ్యక్షుడు శ్రీ అక్కల కోటయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చీరాలలో ఒక ప్రకటన చేస్తూ తెనాలిలో 600 మంది సత్యాగ్రహులను అరెస్టు చేశారనీ యిందులో ఒక వ్యక్తి కస్టడీలో మరణించాడని ఆయన చెప్పారు.

చీరాలలో ఆగస్టు 16 న అరెస్టు చేసిన 147 మందిని బాపట్ల సబ్‌జైలులో ఖాళీలేక నిన్న విడుదల చేశారని ఆయన చెప్పారు.

హిందూ మహాసముద్రంలో నిన్న సంభవించిన పెద్ద భూకంపంలో ఇండోనేషియా దీవి సుంబావాలో కొండచరియ విరిగిపడి 32 మంది మరణించారని నేడిక్కడ కందిన వార్తలవల్ల తెలుస్తోంది.

హైదరాబాద్‌లోని సిటిజన్ స్టేషన్‌లో డైరీ పార్లోర్‌కు విద్యుత్, పశు సంవర్ధకశాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ ప్రారంభోత్సవం చేసిన దృశ్యం.

ఉమ్మడి జాబితాలో విద్య

ఉపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 20

కేంద్ర ప్రభుత్వం 42 వ రాజ్యాంగ సవరణ చట్టం రద్దు చేయబూనిన సందర్భంలో, అందులో విద్యనుఉమ్మడిజాబితాలో చేర్చివున్న అభివృద్ధికర సూత్రాన్ని రద్దు చేయక, దాన్ని కొనసాగించే అవకాశాన్ని కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ కౌన్సిల్ కోరింది.

కౌన్సిల్ యిటీవల యిక్కడ సమావేశమయింది. ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యం. బాలకృష్ణమ్మ సమావేశానికి అధ్యక్షత వహించారు. పాఠశాలల నన్నింటినీ చట్టబద్ధమయిన విద్యాబోర్డుల ఏకైక పాలనలోనికి తేవాలని కోరింది. ఉపాధ్యాయుల సమస్యలపై సమావేశం పలు తీర్మానాలు చేసింది. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య నివేదిక సమర్పించారు.

నూతన అధ్యక్షునిగా శ్రీ మద్దు దాసకృష్ణమ్మ, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. వి. కృష్ణారెడ్డి, పిల్లా సుబ్బారావు, కత్తుల వెంకటేశ్వర్లు, జి వెంకటరెడ్డి, శ్రీమతి మాణిక్యాంబ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు జి. లక్ష్మణమూర్తి ఎల్. ఎల్లారెడ్డి, డి శామ్యూల్, ఆర్ సీతా రామారావు, ఆర్. వెంకట్రాయుడులు ఎన్నిక అయ్యారు.

హరిజనుల రాజ్యాంగ రక్షణలు పొడిగింపు

బెంగుళూరు, ఆగస్టు 19

హరిజనుల అభ్యున్నతికి హామీ ఇచ్చేందుకుగాను వారికి రాజ్యాంగ పరమయిన రక్షణలు కొనసాగించాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ కె. యస్. హెగ్డే నేడు తెలిపారు.

ఇక్కడ కర్నాటక హైకోర్టు బార్ అసోసియేషన్ వద్ద డా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ గతంలో హరిజనులకు రాజ్యాంగంలో పొందుపరచిన పది సంవత్సరాల రక్షణ అంశం గతంలో పొడిగించడం జరిగింది.

ప్రపంచ రాజకీయాలలో అలీన ఉద్యమ ప్రముఖ పాత్ర : సోవియట్ - యుగోస్లావియా సంయుక్త ప్రకటన ఉద్ఘాటన

మాస్కో, ఆగస్టు 20

ప్రపంచంలో శాంతి, భద్రతకొరకు జరిగే పోరాటంలో అన్నిరకాల ఆధిపత్యం, దోపిడీలకు వ్యతిరేకంగా పీడిత రాజ్యాలు జరిపే పోరాటంలో అలీన ఉద్యమం గొప్ప శక్తి అని యుగోస్లావియా, సోవియట్ యూనియన్‌లు ప్రకటించాయి.

యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో సోవియట్ అధ్యక్షులు బ్రెజ్నేవ్‌తో రెండు రోజుల చర్చల అనంతరం నిన్న విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో, ప్రపంచ రాజకీయాలలో అలీన ఉద్యమం అత్యంత ముఖ్యమైన భాగమని వారు పేర్కొన్నారు. శాంతి, భద్రత ఉద్రిక్తతల సడలింపుకొరకు జరుగుతున్న పోరాటానికి, సమాన ప్రాతిపదికపై వివిధ దేశాలమధ్య సహకారానికి అలీన ఉద్యమం క్రియాశీలంగా దోహదం చేస్తున్నదని తెలిపారు.

సామ్రాజ్యవాదం, వలసవాదం, నయావలసవాద దేశాలకు వ్యతిరేకంగా న్యాయమైన రాజకీయ, ఆర్థిక వ్యవస్థ కొరకు అలీన దేశాలు జరుపుతున్న పోరాటాన్ని వారు ఆ ప్రకటనలో ప్రస్తావించారు.

ప్రపంచంలో ఉద్రిక్తతలు తగ్గించి, శాంతియుత వాతావరణం స్థాపన క్రమంలో సాధించిన కొన్ని సానుకూల ఫలితాలను వారు పరిగణనలోకి తీసుకున్నారు. అయితే అంతర్జాతీయ పరిస్థితి సంక్లిష్టంగా వుందని వారు అభిప్రాయపడ్డారు.

సోషలిస్టు అభివృద్ధికి భిన్న దేశాలు భిన్న మార్గాలు ఎంచుకునేందుకు గల స్వేచ్ఛను వారు పునరుద్ఘాటించారు.

బ్రెజ్నేవ్ [illegible] ఐదురోజులు విశ్రాంతికై టిటో నిన్న మాస్కోనుండి వెళ్ళారు

సోవియట్, యుగోస్లావియా ప్రభుత్వాలు కమ్యూనిస్టు పార్టీల సంబంధాలపట్ల ఉభయ దేశాల నాయకులూ సంతృప్తివ్యక్తంచేశారు.

ఇంధనం, లోహ రసాయన పరిశ్రమలు, నౌకల నిర్మాణం, ఆటోమొబైల్ పరిశ్రమ రంగాలలో ఆర్థిక, శాస్త్రీయ సహకారానికి సంబంధించి దీర్ఘకాలిక ఒప్పందాలనిమిత్తం ఇరు దేశాల మంత్రిత్వ శాఖలు, ఇతర ప్రభుత్వ శాఖలు సంప్రదింపులు ప్రారంభిస్తాయి.

యుగోస్లావియా పరిశ్రమల పునర్నిర్మాణానికి సోవియట్ సంసిద్ధతను తెలిపింది. ఇందుకొరకు 1972 లో ఇచ్చిన 52 కోట్ల డాలర్ల రుణాన్ని మరో 50 శాతం పెంచాలని యుగోస్లావియా సోవియట్‌ను కోరింది.

సోమాలి ఇథియోపియా వివాద పరిష్కారానికి శాంతి చర్చలు జరపాలని ఇరుదేశాలు విజ్ఞప్తి చేశాయి.

విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల విజయం

అనంతపురం, ఆగస్టు 20

అనంతపురం జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్‌కు యీ నెల 17 న జరిగిన ఎన్నికలలో 19 సీట్లలో 17 సీట్లను విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థులు గెలుపొందారు.

స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శిగా శ్రీ రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ లీలాధర్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 18 న జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీయుతులు రంగప్ప, రంగారెడ్డి దామోదర ప్రసాద్ ఎన్నికైన ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

ఎన్నికలలో ఓడిపోయిన అభ్యర్థులు కొందరు కిరాయి గూండాలను తీసుకువచ్చి విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీయుతులు దామోదర ప్రసాద్, లీలాధర్ ప్రసాద్, శ్రీరామిరెడ్డి జీలన్ బాషా, సూర్యనారాయణలపై దాడిచేసి, కొట్టారు. జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నాయకులు దాడిని ఖండించి, వెంటనే దాడికిదిగిన వారిపై పోలీసు చర్య తీసుకోవలసిందిగా డిమాండ్ చేశారు,

భారత్, బర్మా సహకారం

శ్రీ వాజ్‌పాయ్ వివరణ

న్యూఢిల్లీ: ఆగస్టు 20

ఆర్థిక సాంకేతిక సాంస్కృతిక రంగాలలో సహకారానికి భారత్.బర్మాలు అంగీకరించాయని విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్ తెలిపారు.

బర్మాలో నాలుగు రోజుల అధికార పర్యటన ముగిసిన సందర్భంగా రంగూన్ విమానాశ్రయంలో ఆయన ఒక ప్రకటన చేశారు.

అధ్యక్షుడు నెవిన్‌తో భేటీ సందర్భంగా ఇటీవల భారత్‌లోని పరిణామాలను ఆయన వివరించారు. అలీన వర్ధమాన దేశాలతో కలిసి నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సాధనకు కృషిచేయగలమన్నారు.

బర్మా ప్రధాని యూమాంగ్ మాంగ్‌ఖా, విదేశాంగమంత్రి యూలాఫోన్‌లతో ఆయన చర్చించారు. బర్మా ఆర్థిక శాస్త్ర సాంకేతిక ప్రతినిధి వర్గాన్ని భారత్‌కు పంపితే తాము ఒక ప్రతినిధి వర్గాన్నిపంపగలమనితెలిపారు.

ఉపాధి కల్పనకు ప్రణాళికా మార్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ఉపాధి కల్పనకు అనుగుణంగా మొత్తం ప్రణాళికా వ్యూహాన్ని మార్చకపోతే గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కరించలేనంతటి తీవ్ర స్థాయికి చేరుకుంటుందని "ప్రాయోగిక సమగ్ర గ్రామీణ ఉపాధి పథకం సమీక్ష సంఘం తెలిపింది.

ఆర్థిక సాంకేతిక అవకాశాలు గల పథకాలన్నీ జిల్లా ప్రణాళికల్లో అంగభాగాలు కావాలనీ కేవలం తాత్కాలిక అనుబంధ పథకాలుగా ఉంచరాదని పేర్కొంది.

కనీస బోనస్ పునరుద్ధరణ పట్ల కమ్యూనిస్టుపార్టీ హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కనీస బోనస్ 8 1/3 శాతాన్ని పునరుద్ధరించటం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యవర్గంనేడు హర్షం ప్రకటించింది.

అత్యవసర పరిస్థితి విధింపుకు ముందు గల బోనసు చట్టాన్ని పునరుద్ధరించటం, కార్మికవర్గానికి కాంగ్రెసు ప్రభుత్వం చేసిన హానిని తొలగించే దిశలో మొదటి చర్య అని కార్యవర్గం తెలిపింది.

బోనస్ ప్రకటనతో పాటుగా యితర చర్యలు కూడా తీసుకోవటం అవసరం. బోనసు సమస్యపై తీసుకునే తుది నిర్ణయం బోనసును వాయిదాపడ్డ వేతనంగా నిర్వచించి, కార్మికులు అందరికీ కనీస చట్టబద్ధ బోనసును యిచ్చేదిగా వుండాలి. వివిధ యూనియన్లతో చర్చలు జరిపి ప్రత్యేక బోనస్ సూత్రం లేక బోనసు మొత్తాలపై ఒప్పందం కుదుర్చుకునే హక్కు పునరుద్ధరణ, పరిమితిని రద్దు చేయటం, ప్రభుత్వంలోని ఉద్యోగులందరికి రైల్వేలవంటిశాఖలవారికిగా నిర్వహించబడుతున్నసంస్థల ఉద్యోగులకు బోనస్ సౌకర్యాన్ని విస్తరింపచేయాలి అని కార్యవర్గం ఒక తీర్మానంలో కోరింది.

కార్మికులకు బోనస్ హక్కును పునరుద్ధరించాలనే "గట్టి వైఖరి"ని అవలంబించిన పశ్చిమ బెంగాల్, కేరళ ప్రభుత్వాలను కార్యవర్గం అభినందించింది.

శ్రీరఘునాథరెడ్డి అభినందనలు

8 1/3 శాతం కనీస బోనస్‌ను పునరుద్ధరించిన జనతా ప్రభుత్వాన్ని మాజీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె.వి. రఘునాథ రెడ్డి అభినందించారు.

గత ప్రభుత్వం తీసుకున్న ప్రమాదకరమైన నిర్ణయాన్ని నివారించేందుకు మేము శాయశక్తులా ప్రయత్నించాము అయితే పరిస్థితులు మాకనుకూలంగా లేకుండా పోయాయి అని ఆయన తెలిపారు.

రైల్వే ఉద్యోగులకు, డిపార్టుమెంటల్ ఉద్యోగులకు, తంతి - తపాలా శాఖకు ఇంకా అటువంటి యితర సంస్థలకు, స్థానిక సంస్థలకు కూడా ఈ బోనసు సూత్రాన్ని విస్తరింప చేయాలని ఆయన కోరారు.

ఐ. యన్. టి. యు. సి. హర్షం

కనీస బోనస్ పునరుద్ధరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనపట్ల ఐ. యన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం హర్షం తెలిపారు

బ్యాంకు ఎంప్లాయీసుకు బోనస్ వర్తింపజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇన్సూరెన్సు ఎంప్లాయీసుకు కూడా వర్తింపజెయ్యగలరన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రైల్వేలు, తంతి - తపాలా ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు తదితర సంస్థలకు బోనసుపై త్వరలో నిర్ణయం చెయ్యాలని ఆయన కోరారు.

బోనస్‌పై ఐ. యన్. టి. యు. సి. అత్యవసర పరిస్థితి కాలంలో నిశ్శబ్దంగా వున్నదని శ్రీ ఫెర్నాండెజ్ చేసిన వ్యాఖ్యను ప్రస్తావిస్తూ బోనస్ పునరుద్ధరణకు ఆందోళన జరిపిన మొదటి సంస్థ అని అన్నారు.

టెలిగ్రాఫ్ యూనియన్ విజ్ఞప్తి

కేంద్ర ప్రభుత్వం బోనస్‌పై తీసుకొన్న నిర్ణయాన్ని తంతి.తపాలా, రైల్వే యితర కేంద్ర ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ మూడవ క్లాసు డి. యు. పి. బ్రాంచి కార్యదర్శి శ్రీ యస్. యస్. శర్మ ఒకప్రకటనలో విజ్ఞప్తిచేశారు. బోనస్ ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయంపట్ల హర్షం ప్రకటించారు.

బి. హెచ్. ఇ. ఎల్. కార్మికులకు 20 శాతం బోనస్

భోపాల్‌లోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో పనిచేస్తున్న 18 500 మంది ఉద్యోగులకు 20 శాతం బోనస్ వస్తుంది.

ఈ మేరకు ఢిల్లీలో మొన్న మేనేజ్‌మెంటుకు, కార్మికులకుమధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం మేరకు చెల్లించే మొత్తంబోనస్ రు. 245 లక్షలు వుంటుంది.

వర్జీనియాపుగాకు రైతులకు కొనుగోలుతో సగం సొమ్ము

ఒంగోలు సమావేశంలో రైతులసూచన : సత్వరఎగుమతికి బ్యాంకురుణాల్లో మార్పులకై వ్యాపారుల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 19

వర్జీనియా పొగాకు పండించు రైతులకు కొనుగోలు చేసిన రోజున అందు మొత్తం నుండి 50 శాతం ధనం చెల్లించాలనీ మిగతా 50 శాతం 3 మాసాలలో వాయిదా వారీగా చెల్లించాలని నిన్న ప్రకాశం భవనంలో వర్జీనియా పొగాకు బోర్డు వారు ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు కోరారు.

ఈ సమావేశమునకు కేంద్ర పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ కె రామయ్య, ఉపాధ్యక్షులు శ్రీ బి వి. శివయ్య సభ్యులు శ్రీయుతులు జి దాసయ్య, బి. వి. నర్సయ్య, శ్రీ జి. సీతారామయ్య, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా మద్రాసుశాఖ ఆర్థిక విభాగపు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. డి. యస్. రావు, హైదరాబాద్ రిజర్వుబ్యాంకు చీఫ్ ఆఫీసర్ శ్రీ యస్ జోగారావు, ఆంధ్ర బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ శ్రీనివాసరావు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు తరపున శ్రీ సోని, వర్జీనియా పొగాకు వ్యాపారులు, రైతులు తదితరులు హాజరైనారు.

సమావేశంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా మద్రాసుశాఖ ఆర్థిక విభాగపు డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి డి యస్. రావు మాట్లాడుతూ వ్యాపారస్తులు రైతులవద్ద కొన్న వర్జీనియా పుగాకుకు ధనం చెల్లింపుల ఆలస్యానికి జరుగుతున్న కారణాలను, చెల్లింపు పద్ధతులను, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించు నిమిత్తం యీ సమావేశం ఏర్పాటు చేయబడిందని తెలిపారు.

తమకు కొనుగోలుదారుల నుండి రావలసిన ధనాన్ని బ్యాంకు చెక్కుల ద్వారాగాని ఓవర్లు బ్యాంకు అకౌంట్లకుచెల్లింపుద్వారా గాని, కాఫీబోర్డు పద్ధతిన మూడు మాసాలలో వాయిదాల పద్ధతిన బ్యాంకుల ద్వారా చెల్లించాలని తెలుపుతూ మధ్యకాలానికి వడ్డీ కూడా చెల్లించాలని రైతు ప్రతినిధులు కోరారు.

కో-ఆపరేటివ్ సంస్థలు రిజర్వు బ్యాంకు వద్ద 40 పైసలు వడ్డీకి తీసుకొని ఆ సంస్థలు రైతులకు రు. 1.20 లకు వడ్డీకి యిస్తున్నాయని అలాగాక రైతులకుగూడ వడ్డీ తగ్గించాలని కోరారు.

రైతులకు యిచ్చిన స్వల్పకాలరుణాలను అతివృష్టి అనావృష్టి కారణాలవల్ల మధ్యతరహా రుణాలుగా మార్చినందువల్ల రైతులకు స్థానిక బ్యాంకులు రుణాలు మంజూరుచేయుట లేదని అట్టివారికి రుణ సౌకర్యాలు కల్పించాలన్నారు. వ్యవసాయ ఖర్చులకు ప్రస్తుతం బ్యాంకులు కేవలం ఎకరాకు 600 రూపాయలు యిస్తున్నవని, ఖర్చులు పెరిగినదృష్ట్యా కనీసం ఎకరాకు 1400 రూపాయలదాకా రుణం యిప్పించాలని రైతులు కోరారు. రుణాల వసూళ్ళ కాలాన్ని పొడిగించాలని గూడ వారు కోరారు. పొగాకు నాణ్యత,పంటవిస్తీర్ణాన్ని పెంచడానికి మరియు విత్తనాలను పొగాకు బోర్డు సేకరించి మెరుగైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని కోరారు.

ఎక్స్‌పోర్టర్ శ్రీ పమిడి అమరయ్య మాట్లాడుతూ రైతులవద్ద నుండి జనవరి, ఫిబ్రవరి మాసాలలో కొన్న పొగాకును గ్రేడింగు చేసి ఎగుమతికి అనుకూలంగా తయారు చేయుటకు సుమారు రెండు మాసాలు పడుతున్నదని ఎగుమతి ఆర్డర్లు పొందిన తదుపరి గూడ "ఓడలు" సరుకు ఎక్కించుటలో మూడు, నాలుగు మాసాలు ఆలస్యమవుతుందనీ, ఒక్కొక్క సమయం ఎగుమతి కావలసిన పొగాకు ఆగిపోవడం జరిగే ప్రమాదం వున్నదని తెలియజేశారు. పొగాకు ఎగుమతి త్వరగా అయ్యేవిధంగా చూడాలని పొగాకు బోర్డు వారిని కోరారు.

బ్యాంకులు యిచ్చు లెటర్ ఆఫ్ క్రెడిట్ వ్యాపారస్తుల స్టోరుకుపైగాక, ఎగుమతి చేయుటకు పొందిన ఆర్డరుపై 50శాతంగా యివ్వాలని బ్యాంకుల వారిని కోరారు.

స్థానికంగా అమ్మకం జరిగే లోగ్రేడ్ పుగాకుకు కనీస వెల నిర్ణయించి బ్యాంకులు రుణం యివ్వాలన్నారు.

శ్రీ ఆర్. వెంచురామయ్య మాట్లాడుతూ పై సూచనను సమర్థిస్తూ నిర్మాణములకు అందజేయు రుణాలతో నిమిత్తం లేకుండా వ్యాపారస్తులు పొగాకు కొనుగోలు నిమిత్తం మధ్య తరహా రుణాలను గూడా అందజేయాలని, ప్రస్తుతం టర్నోవర్‌పై 35 శాతం మాత్రమే బ్యాంకులు ద్వారా రుణ సౌకర్యం కలిగించ బడుతున్నదనీ, దానిని 50 శాతం వరకూ పెంచాలని కోరారు.

శ్రీ బి వెంకట నరసయ్య మాటాడుతూ పుగాకు వ్యాపారస్తులు పెట్టుబడి లేకుండా, వ్యాపారం చేస్తున్నారని చెప్పడం సరి కాదని, రైతులవద్ద పుగాకు అప్పుగా కొన్నా, ఇతర ఖర్చులకు పెట్టుబడి పెడుతున్నారని తెలిపారు.

బ్యాంకులు వ్యాపారస్తులకు యిచ్చు రుణాలకు వడ్డీ రేటు 16½ శాతం నుండి 10½ శాతం నకు తగ్గించాలని, అలాగే వడ్డీ లెక్కింపు ఇప్పటి మాదిరిగా నెలకు ఒకపర్యాయం గాక మూడు నెలల కొకసారి చూడాలని ఆయన కోరారు.

కేంద్ర పుగాకు బోర్డు సభ్యులు శ్రీ గరికపాటి శీతారామయ్య మాట్లాడుతూ వ్యాపారంలో స్పెక్యులేషన్‌కు తావు లేకుండా చూడాలనీ ఆర్థికంగా స్థిరత్వం గల కంపెనీలు వ్యాపారంలో వుండాల్సిన అవసరం ఎంతయినా కలదన్నారు.

యస్. టి. పి. టుబాకో ప్యాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అబ్బూరి సింగయ్య మాట్లాడుతూ చిన్న చిన్న వ్యాపారస్తుల పరిస్థితి అలాగే రైతాంగ పరిస్థితి కూలంకషంగా పర్యవేక్షించి, పరిష్కరించాలని కోరారు.

[illegible]లో విద్యార్థుల సమ్మె

మానుకోట, ఆగస్టు 17

వరంగల్ జిల్లా మానుకోట తాలూకా [illegible] జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు ఈ నెల రెండవ [illegible] విద్యార్థి సమాఖ్య పిలుపుపై సమ్మె చేశారు.

సమ్మె చేసిన విద్యార్థులు గ్రామంలో ఊరేగింపు జరిపారు.

యువజన సమాఖ్య తాలూకా కార్యదర్శి శ్రీ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో విద్యార్థుల సమస్యలపై యువజన నాయకులు శ్రీ [illegible], శ్రీ వెంకటరెడ్డిలు ప్రసంగించారు.

కావేరి నదీ జలాల సమస్య పరిష్కారానికై అన్ని పార్టీలతో కమిటీ

తమిళనాడు నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 19

కావేరీ నదీజలాల సమస్యకు ఆమోద యోగ్యమయిన, సత్వర పరిష్కారం సాధించేందుకు భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించడానికి అన్ని పార్టీలతో కమిటీని ఏర్పాటు చెయ్యాలని తమిళనాడు ప్రభుత్వం తలపెట్టినట్లు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ యస్. రామచంద్రన్ నేడు అసెంబ్లీలో తెలిపారు.

తన మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చలకు సమాధాన మిస్తూ, కావేరీ జలాల పంపకం సమస్య కర్నాటక, తమిళనాడుల మధ్య గత పది సంవత్సరాలుగా వుందని అన్నారు. మెట్టూరు డామ్ విడుదల చేసిన నీరు "తాత్కాలిక చర్య" అన్నారు. అయితే దీనికి శాశ్వత పరిష్కారం చెయ్యాలని అన్నా డి.యం.కె ప్రభుత్వం తలపెట్టిందని చెప్పారు.

దీన్ని అంతర్రాష్ట్ర సమస్యగా గాకుండా దేశ సమగ్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రజా సమస్యగా తీసుకుంటా మన్నారు. కర్నాటక ప్రభుత్వంతోను, కేంద్రంతోను సంప్రదిస్తామని ఈ రెండు చర్యలు విఫలమయితే ట్రిబ్యునల్‌కు వెళ్ళడం మినహా మరో మార్గం లేదని శ్రీ రామచంద్రన్ అన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై నిఘా వుంచేందుకు ప్రజా కమిటీలు ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని ఆయన అన్నారు.

జపాన్‌చే భారత్‌కు రు.7.5 కోట్ల డాలర్ల రుణం

టోక్యో, ఆగస్టు 19

బొంబాయి సమీపంలోని సముద్రగర్భంలో నూనె అన్వేషణకు యంత్రాలు, యితర పరికరాల కొనుగోలుకుగాను భారత దేశానికి జపాన్ 7.5 కోట్ల డాలర్ల రుణాన్ని ఇచ్చినట్లు విదేశాంగ శాఖ మంత్రి నేడు చెప్పారు.

ఈ రుణాన్ని వ్యవసాయ యంత్రాలు, జపాన్ నుండి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలనుండి ఎరువుల కొనుగోలుకు ఉపయోగించుకోవచ్చు.

జపాన్ యిచ్చే ఈ రుణం 30 సంవత్సరాలలో తీర్చాలి.

వినుకొండ తాలూకాలో అనావృష్టివల్ల మాడిపోతున్న పునాస పంటలు

— రక్షణ సహాయ చర్యలకై విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేకరి]

వినుకొండ, ఆగస్టు 20

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా అయినవోలు ఫిర్కా, వెల్లటూరు ఫిర్కా, వినుకొండ ఫిర్కా, [illegible] ఫిర్కాలలో గత 3 4 నెలల నుండి వానలు లేనందున సజ్జ, జొన్న, అపరాలు, మొదలైన పునాస పైరులు యావత్తు మాడిపోయినవి. ముఖ్యంగా నూజెండ్ల ప్రాంతంలో, నాగార్ ప్రాంతం మినహాయిస్తే పై ప్రాంతాలన్నీ పశుగ్రాసం లేక పశువులు మాడిపోవుచున్నవి.

రైతులు అప్పులు దొరకక, తిండిగింజలు లేక యమయాతనలు పడుచున్నారు. వానలు లేనందున తాలూకాలో సుమారు 40 వేలకు పైగా నీరులేక నాట్లు పడలేదు. వ్యవసాయ కార్మికులు మాగాణి ప్రాంతాలకు వలస పోవుట ప్రారంభించినారు. ఇప్పటికే చాల మంది వలస పోయారు.

పోయిన నెల 17 వ తేదీన 14 వ బ్లాకుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుచే కుడికాలువ నుండి కొప్పుకొండ డీప్ కట్ వద్ద నీరు వదలినప్పటికీ, ప్రధాన కాలువలు త్రవ్వనందున శివాపురం, చీకటీగలపాలెం, వెల్లటూరు, నడిగడ్డ ప్రాంతములలో సుమారు 2000 ఎకరములకు నీరు అందినందున, మెట్ట పైర్లు మాడిపోయి పంట మొత్తము దెబ్బతిన్నది.

"గోరుచుట్టుపై రోకటి పోటన్నట్లు" రివెన్యూ అధికారులు శిస్తు వసూళ్ళకు జప్తులు చేయటం జరుగుచున్నది. ఒక ప్రక్క అధికధరలతో ప్రజలు సతమత మౌతున్నారు. వినుకొండలో బియ్యం కిలో 2-15 పైసలు, పల్లెలలో, కిలో 2-40 అమ్ముచున్నారు. శనగనూనె కిలో రు 12 60 కందిపప్పు కిలో రు 4 00 అపరాలు కిలో రు. 4 00 అమ్ముచున్నారు. వేసవికాలంలో వలె పగలు ఎండలు గాడ్పులుగా నున్నవి. వినుకొండ కొత్తపేట బావులలో యింతవరకు నీరులేక స్త్రీలు అవస్థలు పడుచున్నారు.

కనుక ప్రభుత్వాధికారులు వెంటనే కదిలి పై ప్రాంతాలను కరువు ప్రాంతములుగా ప్రకటించి కరువుపనులు ప్రారంభించాలని, రైతులకు తక్కావీ రుణాలు మంజూరు చేయాలని, శిస్తు రెమిషన్ ప్రకటించాలని చౌకడిపోలను ప్రారంభించాలని చౌకడిపోలను ప్రభుత్వమే నడపాలని, రైతులకు ఎరువుల రేట్లు పెరిగినందున. ఎరువుల రేట్లు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణం పెరిగినందున చాలీచాలని జీతాలతో పనిచేసే ఉద్యోగులకు దీర్ఘకాలపు ఋణాలు మంజూరు చేయాలి.

ముఖ్యంగా పై ఫిర్కాలలో రైతులు భయాందోళనలు చెందుతున్నారు. కరువు తాండవ మాడుతున్నా యింతవరకు ప్రభుత్వ అధికారులు కరువుపరిస్థితులపై కనీస రిపోర్టు పంపలేదని యాధిగా తెలుస్తోంది.

కోకాకోలా స్థానే స్వదేశీ పానీయం సిద్ధం

మైసూరు, ఆగస్టు 20

బహుళ ప్రచారం పొందిన అమెరికా పానీయం కోకాకోలా స్థానే ఒక స్వదేశీ పానీయాన్ని మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ రూపొందించింది.

ఈ పానీయంపై విస్తృతమైన పరీక్షలు జరిపామని ఆ సంస్థ అధికారి చెప్పారు.

ఈ పానీయంలో మిశ్రమాలన్ని దాదాపు స్వదేశీ ఉత్పత్తులే. ఈ పానీయం అన్ని రకాలా భారతీయ మార్కెట్‌కు సరిపోతుందని, దీని రుచికి స్థిరత్వం ఉందని ఆయన చెప్పారు. అయితే ప్రారంభంలో దీనిలో సువాసన కలిగించే కొన్ని రుచులకు సంబంధించిన పదార్థాలు దిగుమతి చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

విజ్ఞానికసంస్థ రూపొందించిన పానీయం గత ఏడాది జనవరి నాటికే అమ్మకానికి సిద్ధంగావుంది. గత ఏడాది ఫిబ్రవరిలో సంస్థ రజతోత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రులు, ఇతర అతిథులకు ఈ పానీయాల నిచ్చారు

ఈ స్వదేశీ ఉత్పత్తి అమ్మకం బాధ్యతను స్వీకరించాల్సిందిగా "మోడరన్ బేకరీస్"ను కేంద్ర పరిశ్రమలశాఖ కోరింది. పానీయానికి తగిన నాణ్యత, దానిపై తనిఖీ ఉండేందుకు మోడరన్ బేకరీస్‌ను కోరటం జరిగింది.

కోకాకోలా స్థానే స్వదేశీపానీయం రూపొందించాలని 1973 లో కేంద్ర పరిశ్రమలశాఖ ఈ సంస్థను కోరింది 1975 లో ఇక్కడ పరిశోధన ప్రారంభమయింది.

రేడియో

సోమవారం - ఆగస్టు 22
శక 1899 శ్రా. శ్రావణ 31

హైదరాబాదు—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం: 6.55 కాంతి కిరణాలు: 7.15 సంగీత సుధ బి. వి రామన్, బి వి. లక్ష్మణన్ గానం. 8 30 ఎస్. లలితకుమారి వీణ: 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.40 చిత్రసీమ: 1.10 హిందీ పాఠం: 1-30 రాజలక్ష్మి నరసింహన్ గానం: 2.10 కర్ణాటక సంగీతం: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 కార్మికుల కార్యక్రమం: 8 30 మీరు కోరిన పాటలు: 8.45 లలితసంగీతం సిహెచ్. లక్ష్మణాచార్య: 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం: 6.55 కాంతి కిరణాలు: 7.15 నాటిక/రూపకం/కార్టూన్ 7.45 చిత్రతరంగిణి: 8 30 ఎ. సునందా శాస్త్రి గానం: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు: 11 45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ఎ. [illegible] గానం: 12 40 [illegible], 1-10 [illegible]: 1 30 [illegible]: 2 10 [illegible] పాఠశాలలకు: 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5-30 కార్మికుల కార్యక్రమం: 8 00 [illegible] 9 30 ఎస్. సిహెచ్ కృష్ణమాచార్యులు [illegible]: 10.30 ప్రసార సమాప్తి.

HIRE

Available un[illegible] ten ton capacity [illegible] engine chain type cla[illegible] bucket double rope opera[illegible]g in good working condition for earth work or for well sinking purpose on hire basis only. please contact: the pioneer construction co.. Buckinghampet Post, Vijayawada- 520002. Phone No. 76066.



శ్రీ లలితా మూవీస్
దాసరి నారాయణరావు
ఇదెక్కడి న్యాయం
జి. జగదీశ్ చంద్ర ప్రసాద్
"ఎండయినా, వానయినా, గాలి అయినా, తుఫాను అయినా నిబ్బరంగా నిలుస్తుంది చెట్టు
"కష్టమైన, సుఖమైనా, అవమానమైన. అపనిందైనా భరిస్తుంది ఆడది
JAGAPATHI

ఆనాడు 'మాలపిల్ల' దేశంలో పెద్ద సంచలనం!
మళ్లీ ఈనాడు జీవితమే ఒక నాటకం మరో సంచలనం!!


ఎన్నిసార్లు చూసినా మళ్లీ చూడాలనిపించే రంగుల చిత్రం ఎదురీత!
ఎన్ని చిత్రాలు వచ్చినా చెక్కుచెదరని ప్రజాదరణతో నడుస్తున్న చిత్రం ఎదురీత!
ఎదురీత
MOULI

తల్లికన్న, గురువుకన్న, దైవంకన్న తన దేశమేమిన్న! అని ఉడుకురక్తం జ్వలింపజేసే చైతన్యాత్మక చిత్రం!!!
రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి వర్ణచిత్రం,
ఆగష్టు 25 విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం!
ఆగష్టు 12 నుండి అన్ని కేంద్రములలో ప్రతిరోజు ఉదయం అడ్వాన్సు బుకింగ్ ఇవ్వబడుచున్నది
చాణక్య చంద్రగుప్త
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్. టి. రామారావు బి.ఎ.
VIJAYA

24-8-77 రాత్రి 9-30 గంటలకు పైచిత్రంపై నటరత్న యన్ టి. రామారావుగారి ప్రత్యేక వ్యాఖ్యానంతో వివిధభారతి హైదరాబాద్, విజయవాడ కేంద్రములలో ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున [illegible] వెంకటేశ్వరరావు, ఎడిటరు : సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004, R. No. 3118/57.